ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఒంగోలు, fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

30-12-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 332 పేజీలు: 12 వెల: 6.50

యమునలో మన్మోహన్ అస్థికల నిమజ్జనం
మహాకుంభ్ ఒక ఐక్యతా మేళా: పిఎం
9లో

# రాష్ట్రం 100% కరవు రహితం

**● భారీ ప్రణాళికలు అమలు ● వరదల సమయంలో 280 టిఎంసిల నీరు కృష్ణా డెల్టా, సీమకు తరలింపు ● 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాలకు సాగునీరు ● రూ. 80వేల కోట్లతో 'జలహారం': సిఎం చంద్రబాబు**


ఆదివారం ఉండవల్లిలో సిఎం చంద్రబాబు ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన దృశ్యం

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చి...రాష్ట్రాన్ని 100 శాతం కరువు రహిత రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ ప్రణాళికలను అమలు చేయబోతున్నారు. ఒకవైపు పోలవరం పూర్తి చేయడం ద్వారా 8 ఉమ్మడి జిల్లాలకు మేలు జరుగుతుంది. పోలవరంతో ఉత్తారంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు పోలవరంతో లబ్ధి చేకూరుతుంది. అయితే గోదావరి నదిలో వరదల సమయంలో సరాసరి ఏటా 2 నుంచి 3 వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తోంది. ఈ నీటి నుంచి 280 టిఎంసిలను వరదల సమయంలో తీసుకోవడం ద్వారా... కృష్ణా డెల్టాకు, రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలు సహా ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు లబ్ధి చేకూర్చేందుకు సీఎం చంద్రబాబు కార్యచరణ అమలు చేయబోతున్నారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు గోదావరి నీటిని బనకచర్లకు తరలించడమే మార్గం అని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. అందులో భాగంగానే గోదావరి వరద జలాలను తరలించడం ద్వారా రాష్ట్రానికి జలహారం కింద అన్ని ప్రాంతాల నీటి అవసరాలు తీర్చనున్నారు. అటు పోలవరం, ఇటు ఈ కొత్త ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ప్రతి ఎకరానికి నీళ్లిచ్చే అవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వం ఏర్పడ్డాక 6 నెలలుగా దీనిపై విస్తృత కసరత్తు చేస్తున్న ప్రభుత్వం...ప్రాజెక్టును కార్య రూపం ఇచ్చే విషయంలో కీలక అడుగులు వేస్తోంది. ఉండవల్లిలోని తన నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టుపై ఆదివారం ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు వివరాలుఈ భారీ ప్రాజెక్టు ద్వారా విస్తృత స్థాయిలో రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు, పరిశ్రమలకు మేలు జరగబోతోంది. ఈ ప్రాజెక్టు పూర్తిఅయితే 80లక్షలమందికి తాగునీరు, >>2



## వరల్డ్ ఛాంపియన్‌గా హంపి

**తెలుగు గ్రాండ్ మాస్టర్ అరుదైన ఘనత**

**ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన హంపి** 'ఆట'లో

# ఇక ప్రతినెలా జిల్లాలకు..



**జనవరి నెలాఖరునుంచి పర్యటనలకు ప్రణాళిక**

**ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోనున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్**

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాపాలన అందిస్తామనే హామీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా రంగంలోకి దిగనున్నారు. కొత్త ఏడాది నుంచి జనం మధ్యకు వెళ్లి వారి ఇబ్బందులు తెలుసుకొనేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ప్రతి నెల ఒక జిల్లాను ఎంచుకొని పర్యటిస్తారు. ఆ జిల్లాలో వెనుకబడిన, గ్రామీణ ప్రాంతాల్లో క్యాంపు చేసేలా ఏర్పాట్లు ఉండాలని తన కార్యాలయ అధికారులకి దిశానిర్దేశం చేశారు.

జిల్లాలోని సమస్యలు, ప్రజల స్థితిగతులు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును ప్రత్యక్షంగా పరిశీలిస్తారు. రోజంతా ప్రజలతో మమేకమవుతారు. డిప్యూటీ సిఎం పవన్ అటు ప్రభుత్వం.. ఇటు పార్టీ పైన ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమూల మార్పులు తీసుకొస్తామని చెప్పుకొచ్చారు. అయితే, అధికారంలోకి వచ్చిన తరువాత పవన్ ఎలా స్పందిస్తున్నారనేది ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. గతంలో చెప్పిన విధంగా పవన్ స్పందన లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అదే విధంగా గత ఎన్నికల్లో బలం లేదనే కారణంతో జనసేన 21 ఎమ్మెల్యే, 2 ఎంపీ సీట్లకే పరిమితం అయింది.

ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తి కావస్తోంది. అటు జగన్ జనవరి నుంచి జిల్లా పర్యటనలకు సిద్ధమయ్యారు. ఇటు ఢిల్లీ నేతల తోనూ పవన్ సన్నిహితంగా కొనసాగుతున్నారు. ఈ సమయంలో కూటమిలో ఉంటూనే పార్టీ బలోపేతం కోసం కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా జనవరి చివరివారంనుంచి ప్రతీ జిల్లాలోనూ వరుసగా పర్యటనలు చేసేలా పవన్ తాజా నిర్ణయం తీసుకున్నారు. డిప్యూటీ సిఎంగా పవన్ ప్రభుత్వ పాలన .. ప్రజాభి ప్రాయం.. లోటుపాట్లు దిద్దుబాటు దిశగా ఈ పర్యటనలు ఉండనున్నాయి. ప్రజలతో మమేకం అయ్యేలా పవన్ తన జిల్లా పర్యటనల పైన కసరత్తు చేస్తున్నారు.

పార్టీ బలోపేతానికి అధికారంలో ఉన్న సమయం లోనే సరైన నిర్ణయాలు తీసుకోవాలని పవన్ భావిస్తున్నారు. ఇందు కోసం ప్రతీ నియోజకవర్గం లోనూ పార్టీ బలం పెరిగేలా తన జిల్లాల పర్యటన వేళ వరుస సమావేశాలకు సిద్ధం అవుతున్నారు. పర్యటనల సమయంలో జిల్లాల్లో వెనుకబడిన, గ్రామీణప్రాంతాల్లో క్యాంపు చేసేలాఏర్పాట్లు ఉండాలని తన కార్యాలయ అధికారులకి డిప్యూటీ సిఎం దిశానిర్దేశం చేశారు.అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును ప్రత్యక్షంగా ఆయన పరిశీలించనున్నారు. పర్యటనలో రోజంతా ప్రజలతో మమేకం కానున్నారు. అదే విధంగా పార్టీ శ్రేణులకు సమయం ఇవ్వనున్నారు. దీంతో, పవన్ తాజా నిర్ణయంతో ఏపీలో రాజకీయాలు కొత్త మలుపు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# పేలిపోయిన విమానం

**ద. కొరియాలో లాండ్ అయ్యేముందు దుర్ఘటన**

**179 మంది మరణించినట్లు సమాచారం**



**సియోల్, డిసెంబరు 29:** దక్షిణ కొరియాలో ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘోర ప్రమాదానికి కారణం ల్యాండింగ్ గేర్ వైఫల్యమే అని ప్రాథమికంగా తెలుస్తోంది. థాయ్ రాజధాని బ్యాంకాక్ నుండి బయల్దేరిన ది జేజు ఎయిర్ ఫ్లైట్‌కు చెందిన బోయింగ్ విమానం ల్యాండ్ అవుతూ అదుపుతప్పింది. రక్షణ గోడను ఢీకొని మంటల్లో చిక్కుకుని పేలిపోయింది. విమానం ల్యాండ్ కావడానికి ప్రయత్నించిన సమయంలో ల్యాండింగ్ గేర్ సమస్యతోనే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఇద్దరు సిబ్బంది తప్ప మిగిలిన 179 మంది మరణించినట్లు తెలుస్తోంది. ఈ విమానం అప్పటికే ల్యాండింగ్‌కు యత్నించి విఫలమైందని అధికారులు పేర్కొన్నారు. ఇది నేలపైకి దిగిన తర్వాత రన్‌వే చివరికి వస్తున్న సమయంలో కూడా వేగాన్ని నియంత్రించుకోవడంలో విఫలమైనట్లు చెప్పారు. >>2



## కొత్త సిఎస్‌గా విజయానంద్

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ నియామితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డిసెంబర్ 31వ తేదీన మధ్యాహ్నం నుంచి ఆయన సిఎస్‌గా బాధ్యతలు చేపడతారని ఉత్తర్వులో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. సిఎస్ విజయానంద్ పదవీ కాలం వచ్చే సంవత్సరం నవంబరు వరకు ఉంది. ఈ నెల 31 తేదీ మధ్యాహ్నం ప్రస్తుత సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో దీంతో కొత్త సీఎస్ ఎవరనేది అధికార వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఆరుగురి పేర్లు కీలకంగా విన్పించినా ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్‌లో ఒకరికి అవకాశం దక్కవచ్చని ఈ ఉదయం వరకు భావించారు. సాయిప్రసాద్ పేరు ఎక్కువగా ప్రచారంలో ఉన్నప్పటికీ ఆయనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అవుతారని కచ్చితంగా చెప్పలేమని అధికారవర్గాలు స్పష్టీకరించిన నేపథ్యంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్‌నే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సిఎం చంద్రబాబు నాయుడు ఎంపిక చేసారు.ఆయన ఎంపికకు సంబంధించి జిఒ ఆదివారంరాత్రి విడుదలయ్యింది.

# మాతృభాషతోనే మన మనుగడ

**అధికారుల కోసం కూడా తెలుగు భాషపై సదస్సులు నిర్వహించాలి: మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ఘనంగా ప్రపంచ తెలుగు మహాసభలు**


ప్రపంచ తెలుగు మహాసభల వేదికపై నుంచి మాట్లాడుతున్న సత్యకుమార్

**విజయవాడ డిసెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** అనుకరించడం ద్వారా పిల్లలు భాషను నేర్చుకుంటారని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. మాతృభాషతో మమేకమైతే తెలివితేటలు పెరుగుతాయన్నారు. విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో ఆయన మాట్లాడారు. మాతృభాష నేర్చుకున్న పిల్లల్లో సృజనాత్మకత ఎక్కువగా ఉంటుందన్నారు. విజయవాడలో జరుగుతున్న 6వ ప్రపంచ తెలుగు మహాసభల్లో మంత్రి సత్యకుమార్ పాల్గొన్నారు.తెలుగు భాషాభివృద్ధి, తెలుగు భాషా పరిరక్షణ,రాజకీయ నాయకుల పాత్ర అనే సదస్సులో మంత్రి సత్యకుమార్ ముఖ్యఅతిధిగా మాట్లాడుతూ.. నా మాతృభాష మరాఠీ అయినా తెలుగులోనే చదువుకున్నాను. నా పిల్లలకు పెద్ద బాలశిక్ష ఇచ్చి చదవమంటున్నా. సంస్కృతి వారసత్వం, పండుగలు అన్నీ భాషతోనే ముడిపడి ఉంటాయి.

తల్లిదండ్రుల చొరవతోనే మాతృభాష మనుగడ సాధ్యపడుతుంది. మన తెలుగుభాష ఎప్పటికీ నిలిచి ఉంటుంది. మైసూరులో తెలుగు భాష అధ్యయన కేంద్రం ఉండేది. 2020లో ఏపీకి తీసుకొని వచ్చారు. కానీ భవనం కేటాయించడానికి వైఎస్సార్సీ ప్రభుత్వం కృషి చేయలేదు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు ఆయన ట్రస్టుకు చెందిన ఓ భవనాన్ని ఇచ్చారు. ప్రాచీన తెలుగు భాష అధ్యయన కేంద్రానికి కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. తర్వలోనే సొంతభవనం అందుబాటులోకి వస్తుంది. భాషాభివృద్ధి ప్రభుత్వం చేతిలో ఉంటుంది. గత ఐదేళ్లలో తెలుగులో విద్యాబోధనపై నిర్లక్ష్యం ప్రదర్శించారు. తెలుగులో చదివితే ఉద్యోగం రాదు అన్న భావన పెరిగింది. ఆంగ్ల భాషపై మక్కువ పెంచే ప్రయత్నం చేశారు. అని సత్యకుమార్ యాదవ్ అన్నారు. అధికారుల కోసం కూడా తెలుగు భాషపై సదస్సు నిర్వహించాలని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో ఆదేశాలు తెలుగులో వచ్చేలా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. >>2

UDGAM · Unclaimed Deposits Gateway To Access inforMation

మీ బ్యాంక్‌లో 10 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం నుండి క్లెయిమ్ చేయకుండా పడి ఉన్న మీ డబ్బుని మళ్ళీ ఉపయోగపరచుకోండి.



UDGAM లో దాన్ని కనుగొని బ్యాంక్ నుండి దాన్ని ఎలా పొందాలో తెలుసుకోండి.

- UDGAM పోర్టల్‌పై నమోదు చేసుకోండి.
- ఖాతాదారుని పేరు, బ్యాంక్(ల) పేరు మరియు జన్మదినం, ప్యాన్ కార్డ్ మొదలైనటువంటి వివరాలను ఉపయోగించి వెతకండి.

https://udgam.rbi.org.in పై మీ డబ్బుని క్లెయిమ్ చేసుకోండి




UDGAM అనేది ఒక అన్వేషణ సౌకర్యం మాత్రమే. క్లెయిమ్ చేయబడని డిపాజిట్లను ఆయా బ్యాంక్(ల) నుండే క్లెయిమ్ చేసుకోవలసి ఉంటుంది.

UDGAM పోర్టల్‌పై బ్యాంక్‌ల జాబితా లభిస్తుంది.

మరిన్ని వివరాల కొరకు https://rbikehtahai.rbi.org.in/ud సందర్శించండి
ఈ సందేశంపై అభిప్రాయం కోసం, rbikehtahai@rbi.org.inకి వ్రాయండి

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in



ప్రయాగ్‌రాజ్‌లో 2025 మహాకుంభమేళా జరుగనున్న గంగా, యమునా, సరస్వతి నదుల సంగమం వద్ద ఆదివారం ఒంటెలపై షికారు చేస్తున్న పర్యాటకులు

# భర్త మరణిస్తే భార్యకు వెంటనే పెన్షన్

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక పెన్షన్ తీసుకుంటున్న భర్త చనిపోతే ఆ మరుసటి నెలలోనే భార్యకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. సామాజిక పెన్షన్ల అంశంపై నిర్వహించిన కీలక సమీక్షా సమావేశంలో కచ్చితంగా ఫ్యామిలీ పెన్షన్ తరహాలో విధానం ఉంటుంది.అయితే మరణించిన భర్తకు ఎంతయితే పెన్షన్ వస్తుందో ఆ తరువాతి నెల నుంచి అదే మొత్తంలో ఫించను ఇవ్వాల్సి ఉంటుంది, సిఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా అధికారులు వారికి పెన్షన్లు మంజూరు చేశారు. నవంబర్ 1వ తేదీ నుంచి ఈ నెల 15 మధ్య వితంతువులుగా మారిన 5,402 మందికి స్పౌజ్ కేటగిరీలో పెన్షన్ మంజూరు చేశారు. ఈ నెల 31న వీరికి రూ.4 వేల చొప్పున ప్రభుత్వం పింఛన్ అందించనుంది. వీరితో పాటు గత 3 నెలలుగా పింఛన్ తీసుకోలేని 50 వేల మందికి కూడా సర్కారు పెన్షన్ అందించనుంది. కాగా, నవంబరులో శ్రీకాకుళం జిల్లాలో పర్యటన సందర్భంగా సిఎం చంద్రబాబు వితంతు పెన్షన్లపై కీలక ఆదేశాలిచ్చారు. అయితే, గతంలో పింఛన్ తీసుకునే భర్త చనిపోతే భార్యకు పెన్షన్ అందించేవారు. అప్లై చేసుకున్న ఆరేడు నెలలకు పెన్షన్ మంజూరయ్యేది. అలా కాకుండా ఆ తర్వాతి నెలలోనే వారికి పెన్షన్ అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**ఒకరోజు ముందుగానే..**

కాగా, ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్లు పంపిణీ చేస్తుండగా.. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారులకు పింఛన్ అందిస్తారు. ఈసారి ఒకటో తేదీన సెలవు రోజు కావడంతో ఒకరోజు ముందుగానే అంటే డిసెంబర్ 31వ తేదీనే పెన్షన్ అందించనున్నారు. ఏదైనా సాంకేతిక కారణాలతో పెన్షన్ అందుకోలేకపోయిన వారికి ఆ మరుసటి రోజు పింఛన్ అందిస్తారు.

# 'న్యూఇయర్' రోజున గ్రీటింగ్ కార్డులపై జాగ్రత్తలు

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్త ప్రతినిధి:** న్యూఇయర్ పేరిట శుభాకాంక్షలంటూ సైబర్ నేరస్థులు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికే ప్రజలను అనేక రకాలుగా బురిడీ కొట్టించారని, న్యూ ఇయర్ సందర్భంగా కొత్త తరహా మోసా లకు పాల్పడే అవకాశం ఉందని సైబర్ పోలీ సులు యంత్రాంగం వివరిస్తూ ప్రకటనలు జారీ చేసింది.. గ్రీటింగ్ కార్డుల పేరుతో నేరాలు జరిగే ప్రమాదం ఉన్నందున ప్రజలు దీనిపై అవగాహన పెంచుకోవాలని సూచిస్తున్నారు. డిసెంబర్ 31 నుంచి జనవరి మెదటి వారం వరకూ గ్రీటింగ్ కార్డులపేరుతో వాట్సాప్ మెసే జ్‌లు, మెయిల్స్‌ను సైబర్ కేటుగాళ్లు పంపే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు. స్నేహితులు, కుటుంబ సభ్యులకు మీ పేరుతో న్యూ ఇయర్ గ్రీటింగ్ కార్డులు పంపాలను కుంటే ఈలింక్‌ను క్లిక్ చేయాలంటూ మెసేజ్‌లు పంపే ప్రమాదం ఉందనిహెచ్చరిస్తున్నారు. సైబర్ కేటుగాళ్లు పంపే అలాంటి లింకులపై ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయెద్దని సూచిస్తు న్నారు. ఆలింకులపై నొక్కితే ఏపీకే ఫైల్ రకం మాల్వేర్‌తో మీ ఫోన్ లేదా ల్యాప్ ట్యాప్‌లు హ్యాక్ చేస్తారని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ మీ ఫోన్ హ్యాక్ అయితే దాని యాక్సెస్ సైబర్ కేటుగాళ్ల చేతుల్లోకి వెళ్తుందని చెబుతున్నారు. దీంతో మొబైల్ డేటా, ఫొటో, వీడియో గ్యాలరీలు, కాంటాక్ట్ నంబర్లు వంటివి దొంగిలిస్తారని హెచ్చరిస్తున్నారు. మీ బ్యాంక్ ఖాతా వివరాలు సైతం వారి గుప్పిట్లోకి వెళ్తాయని, దీంతో మీరు ఆర్థిక మోసానికి గురయ్యే ప్రమాదం ఉందని చెబుతున్నారు.

# కరవు రహితం

>> 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు కొత్తగా సాగునీరు అందుతుంది. దీనితో పాటు 22.5 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవచ్చు. పరిశ్రమలకు దాదాపు 20 టిఎంసిల నీటిని వినియోగించవచ్చు. ఎగువున ఉన్న ప్రాజెక్టుల కారణంగా కృష్ణా నదికి తగిన విధంగా నీటి ప్రవాహాలు రావడం లేదు. మరో వైపు గోదావరి నదిలో ప్రతి ఏడాది వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తోంది. ఈ నీటిలో కనీసం 280 టిఎంసిల నీటిని వరద సమయంలో వినియోగించుకోవాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యం. దీని కోసం రెండు మూడు రకాల ప్రతిపాదనలు సిద్దం చేశారు. గోదావరి నీటిని కృష్ణా నదికి తరలిస్తారు. కృష్ణా నది నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలిస్తారు. 200 టిఎంసిల సమర్థంతో బొల్లాపల్లి రిజర్వాయర్ నిర్మిస్తారు.

అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు నీటికి తరలిస్తారు. బొల్లాపల్లి నుంచి బనకచర్లకు 31 కి.మీ టన్నెల్ ద్వారా నీటిని తరలిస్తారు. బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ, నిప్పుల వాగుకు నీళ్ల వెళుతుంటాయి. నిప్పుల వాగు ద్వారా సోమశిల, కండలేరుకు నీటిని తరలిస్తారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని వివిధ లిఫ్టులు, కాలువల ద్వారా అన్ని ప్రాజెక్టులకు తరలిస్తారు.ఇటు కృష్ణా డెల్టాకు..అటు సీమకు...ఈ ప్రాజెక్టు పూర్తైతే ఎంత దుర్భర పరిస్థితులున్నా సీమ జిల్లాలకు, పెన్నా ద్వారా నెల్లూరుకు నీరు ఇవ్వొచ్చు. ఈ ప్రాజెక్టు ద్వారా నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా సాగయ్యే పంటలకు కూడా సమృద్ధిగా నీటిని అందజేయవచ్చు. అలాగే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కరువు ప్రాంతంగా ఉన్న వెలుగొండ ప్రాజెక్టు నీటి అసవరాలను కూడా తీర్చుతుంది. గోదావరిలో వరద సమయంలో 280 టిఎంసిల నీటిని సీమకు తరలిస్తారు. పోలవరం ప్రాజెక్టు ఎగువ నుంచి రోజుకు మూడు టిఎంసి నీటిని తరలిస్తారు. ఒక టిఎంసి నీళ్ల కృష్ణా డెల్టాకు ఇస్తారు. అంటే 280లో కనీసం 80 టిఎంసిల నీరు కృష్ణా డెల్టాకు కేటాయిస్తారు. ఈ స్థాయిలో నీటిని గోదావరి నుంచి తరలించాలంటే పోలవరం కుడికాలువ సామర్థ్యాన్ని పెంచాల్సి ఉంటుంది.

పోలవరం కుడికాలువను 17 వేల క్యూసెక్కుల సామర్థం నుంచి 28 వేల నుంచి 30 వేల క్యూసెక్కులకు పెంచుతారు. అదే విధంగా తాడిపూడి లిఫ్ట్ స్కీమ్ కాలువ సామర్థ్యాన్ని కూడా 1500 క్యూసెక్కుల నుంచి 10 వేల క్యూసెక్కులకు పెంచి నీటిని తరలిస్తారు. కేవలం గోదావరికి వరదల సమయంలోనే నీటిని తీసుకోవడం ద్వారా....సముద్రంలో వృధాగా పోయే నీటిని మాత్రమే తీసుకోవడం ద్వారా గోదావరి డెల్టాకు ఈ కొత్త ప్రాజెక్టు వల్ల నీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.కేంద్ర ఆర్థిక సాయానికి ప్రయత్నాలుప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ ప్రాజెక్టు చేపట్టడం అంత సులభం కాదు. అయితే ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఇదే పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుందని సిఎం చంద్రబాబు భావిస్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.70 వేల నుంచి రూ.80 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలుస్తోంది.

54 వేల ఎకరాల భూ సేకరణ జరపాల్సి ఉంటుంది. 4 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. పెద్ద మొత్తంలో ఫారెస్టు భూములు కూడా సేకరించాల్సి ఉంటుంది. ఇవన్నీ జరగాలంటే భారీ వ్యయం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇంత వ్యయం చేసే అవకాశం లేదు. దీంతో ఈ ప్రాజెక్టు అవసరాన్ని, ప్రయోజనాలను కేంద్రానికి వివరించిన ముఖ్యమంత్రి కేంద్ర సాయం కూడా తీసుకుని దీన్ని పూర్తి చెయ్యాలని భావిస్తున్నారు. ఈ వారంలో జరిగిన ఢిల్లీ పర్యటనలో కేంద్ర పెద్దలతో ఈ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు చర్చించారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రాజెక్టు అవసరాన్ని వివరించి ఆర్థిక సాయంపై విన్నవించారు. సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టుకు అనుమతులు పొంది, టెండర్ల ప్రక్రియ పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు.

రాష్ట్ర ప్రజల అవసరాల దృష్ట్యా అత్యంత వేగంగా, ప్రాధాన్యంతో ఈ ప్రాజెక్టు పూర్తి చెయ్యాలని భావిస్తున్నామని...అందులో భాగంగా ఈ ప్రాజెక్టుకు సంబంధించి అన్ని పనులు వేగంగా జరగాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తో పాటు ఇతర ఇరిగేషన్ శాఖ అధికారులు, సిఎంవో అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణా ప్రజాప్రతినిదుల లేఖలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు : టిటిడి

**తిరుమల, డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నో వివాదాలు...తెలంగాణా ప్రజాప్రతినిధుల విమర్శలు ఉన్నా టిటిడి వారి సిపార్సు లేఖలకు దర్శనాలపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంపై టిటిడి ఇఒ శ్యామలరావు మీడియాకు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తెలంగాణా ప్రజాప్రతినిదుల లేఖలకు రెండు రోజులు దర్శనాలు కల్పిస్తారనే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన తెలిపారు. దీనిపై చర్చలు జరుగుతున్నాయని, అయితే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు.



ఆదివారం విజయవాడలో ప్రపంచ తెలుగురచయితల మహాసభల ముగింపు సభలో మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్

# మాతృభాషలోనే విద్యాబోధన జరగాలి

## తెలుగు రచయితల మహాసభల ముగింపు కార్యక్రమంలో మంత్రి దుర్గేష్

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృభాషలోనే ప్రాథమిక విద్యాబోధన జరగాలని రాష్ట్ర సాంస్కృతిక శాఖా మంత్రి కందుల రమేష్ అన్నారు.మాతృభాషకు తల్లిపాలకు,పోత పాలకు ఉన్నంత తేడా ఉందన్నారు.విజయవాడలో గత రెండు రోజులుగా జరుగుతున్న 6వ ప్రపంచ మహా సభల ముగింపు కార్యక్రమానికి దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మహాసభల నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు.ఈ మహా సభలో చేసిన మొత్తం 18 తీర్మానాల ప్రతిని మంత్రికి అందజేసారు.ఈ సందర విజయవాడ కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో రెండోరోజూ సాహితీ ప్రేమికులు సందడి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామోజీ పేరిట ప్రధాన వేదిక ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.గత అయిదేళ్లగా తెలుగు భాషకు తూట్లు పొడిచేలా గత ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయన్నారు.ఆంగ్ల భాషలోనే భోదన జరగాలని గత ప్రభుత్వం నిర్ణయించి ద్రోహం చేసిందన్నారు. సిఎం చంద్రబాబుకు తెలుగు భాష, తెలుగు కళల పట్ల సంపూర్ణ అవగాహన ఉంది. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్వయంగా కళాకారుడు. భాషా పరిరక్షణలో ప్రభుత్వంతో పాటు పౌర సమాజం పాత్ర కూడా కీలకమే అన్నారు. యువత పుస్తకాలు చదివేలా ప్రేరేపించే చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు భాష పరిరక్షణ ప్రోత్సాహనిక కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. భాషాభివృద్ధిక ిడాక్టరేట్లు కొనుగోలు చేసే పరిస్థితి ఓ కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు.ఇంటా బయట మాతృభాషలోనే మాట్లాడాలన్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రచయితలు తెలుగు భాషకు పూర్వవైభవం రావాలంటూ తమ అభిప్రాయాలను స్పష్టం చేశారు. మాతృభాషలోనే ఈ మహాసభల్లో తీర్మానించడం అభినందనీయమన్నారు.

**డాక్టరేట్లును కొనుగోలు చేసే పరిస్దితి మారాలి**

మహాసభల్లో భాగంగా తొలుత పరిశోధనరంగ ప్రతినిధులు, తర్వాత భాషోద్యమ ప్రతినిధులు హాజరై తమ మనోభిష్టాన్ని వెల్లడించారు. ప్రస్తుతం భాషా పరిశోధన స్థాయి దిగజారిందని, డబ్బులతో డాక్టరేట్లు కొనే స్థాయి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. వాడని భాష వాడిపోతుందని, వాడిన భాష వికసిస్తుందని భాషోద్యమ ప్రతినిధులు పేర్కొన్నారు. వివిధ రచనా వ్యాసాంగాలతో సభలను రక్తి కట్టించారు. కొందరు కవితలు వినిపిస్తే, మరికొందరు సాహితీ ఉపన్యాసాలు చేశారు. పరిశోధనరంగ ప్రతినిధుల సదస్సుకు విశ్రాంత చరిత్ర ఉపన్యాసకులు సవరం వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రధానంగా పరిశోధనరంగంపై జరిగిన సదస్సు వాడివేడిగా సాగింది. పదో తరగతి తప్పినవాడు సైతం డాక్టరేట్ చేశానని చెబుతున్నాడని, వీటిపై ప్రభుత్వం నిషేధం విధించాలని దుగ్గిరాలకు చెందిన మన్నవ సత్యనారాయణ వంటివారు డిమాండ్ చేశారు. భాషా పరిశోధన ఎందుకు చేయాలి, ఎలా చేయాలనే అంశాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఈ నేపథ్యంలో తెలుగు సాహిత్యం బతకాలని, మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరాన్ని రచయితలు నొక్కిచెప్పారు. ఢిల్లీకి చెందిన ప్రబల జానకీదేవి మాట్లాడుతూ, ఓ పుస్తకాన్ని చదవగానే సంతృప్తి రావాలని, విలువలు లేని అక్షరాలను రాయవద్దని యువ రచయితలకు ఆమె పిలుపునిచ్చారు. రచనల్లో, కథల్లో ఆత్మహత్యలు వంటి నెగెటివ్ టచ్ ఉన్న అంశాలను ప్రస్తావించరాదని చెప్పారు. భాషోద్యమ సదస్సుకు తెలుగు భాషోద్యమ సమాఖ్య అధ్యక్షుడు ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించగా, గౌరవ అతిథులుగా ఐఎఎస్ అధికారి ముక్తేశ్వరరావు, మునిరత్నం నాయుడు, అమ్మనుడి సంపాదకులు సామల రమేశ్ బాబు, తులసీనాథం నాయుడు, సకిలి సుధారాణి తదితరులు హాజరయ్యారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 315574
2nd Prize Rs.7000/- 34634
3rd Prize Rs.3500/-
14873 18017 28965 30679 32469
42130 43256 47039 55725 59850
4th Prize Rs.200/-
0155 1578 1903 2538 2985
5353 6060 8790 9690 9940
5th Prize Rs.100/-
0391 1419 1654 2708 4811
5506 5578 8413 8657 9360
6th Prize Rs.50/-
0035 1479 2941 4118 5875 7420
0089 1561 2970 4320 5943 7445
0159 1664 2991 4353 6027 7487
0191 1722 3197 4380 6054 7592
0296 1733 3229 4730 6184 7662
0360 1881 3349 4737 6222 7810
0374 2026 3398 4931 6320 7878
0386 2034 3413 5004 6386 8194
0677 2146 3606 5280 6439 8296
0703 2162 3618 5308 6554 8340
0809 2258 3673 5318 6617 8365
0854 2276 3690 5334 6784 8915
0976 2385 3734 5411 6790 9333
1000 2444 3825 5671 6871 9498
1099 2477 4054 5710 7062 9990
1200 2518 4105 5815 7186
1314 2735 4107 5867 7419

SINGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 623493
2nd Prize Rs.7000/- 24817
3rd Prize Rs.3500/-
12981 65704 77914 81549 85047
87313 90289 91162 95608 96496
4th Prize Rs.200/-
1104 1738 1966 2617 5164
5634 5645 8172 8546 9040
5th Prize Rs.100/-
2489 3678 4284 4341 4749
5526 5821 6413 7240 9930
6th Prize Rs.50/-
0049 1708 2679 4619 7110 8657
0095 1755 2786 4650 7123 8708
0139 1759 2799 4928 7159 8743
0301 1978 2917 5048 7225 8803
0382 1999 2960 5265 7259 8869
0439 2018 3059 5406 7299 9036
0513 2168 3161 5409 7434 9064
0576 2180 3268 5469 7473 9238
0784 2185 3366 6124 7564 9352
0858 2204 3640 6194 7712 9575
0898 2248 3840 6251 7723 9616
1002 2399 3923 6536 7770 9618
1015 2519 3976 6770 7777 9632
1165 2528 4003 6803 7795 9640
1365 2553 4221 6819 7855 9647
1499 2567 4304 6951 8336
1542 2657 4446 6982 8414

KUIL SERIES Dr No:26
1st Prize Rs.100000/- 707168
2nd Prize Rs.7000/- 28811
3rd Prize Rs.3500/-
01912 09707 29048 30024 50176
62203 68320 75041 93166 97640
4th Prize Rs.200/-
0649 0764 1048 1307 2079
3374 7332 7566 9324 9882
5th Prize Rs.100/-
1428 1972 2380 3189 4375
6597 7008 7896 8674 9710
6th Prize Rs.50/-
0037 1667 3164 4889 6035 8520
0073 1905 3307 4966 6547 8541
0455 2059 3478 4985 6567 8624
0493 2188 3619 5002 6943 8644
0500 2294 3863 5136 7085 8678
0539 2358 3975 5297 7174 8817
0552 2424 4094 5300 7499 9083
0635 2582 4142 5337 7528 9165
0742 2608 4345 5462 7541 9174
0845 2709 4387 5472 7613 9200
0994 2747 4556 5550 7729 9297
0998 2847 4583 5654 7744 9421
1314 3011 4791 5754 7752 9550
1499 3036 4814 5798 7963 9598
1506 3040 4850 5940 8099 9980
1575 3065 4855 5970 8231
1578 3161 4874 6008 8332

ROSA SERIES Dr No:26
1st Prize Rs.100000/- 276701
2nd Prize Rs.7000/- 39046
3rd Prize Rs.3500/-
25377 42693 45626 50667 54997
61602 62070 65574 75149 90849
4th Prize Rs.200/-
0627 0847 2154 2868 3745
5401 5426 5477 5588 8876
5th Prize Rs.100/-
3068 4330 5288 7020 7056
7422 7837 8478 8775 8875
6th Prize Rs.50/-
0146 2298 4052 5342 7247 8764
0763 2306 4059 5419 7284 8915
0791 2459 4214 5444 7453 9049
0848 2708 4263 5514 7502 9192
0927 2820 4266 5884 7660 9209
0981 2906 4276 5904 7696 9302
1352 3145 4374 5965 7698 9619
1518 3217 4385 6255 7817 9686
1682 3280 4484 6274 7820 9721
1819 3399 4499 6381 7852 9744
1852 3482 4672 6533 8047 9861
1896 3552 4721 6616 8089 9894
1911 3626 4798 6706 8186 9930
1963 3651 4853 6774 8247 9931
1967 3759 5064 7013 8430 9967
1972 3827 5127 7018 8570
2141 3909 5184 7154 8624

KUMARAN SERIES Dr No:26
1st Prize Rs.100000/- 437839
2nd Prize Rs.7000/- 26314
3rd Prize Rs.3500/-
04331 07187 20965 31551 46419
61742 62819 66056 71207 87855
4th Prize Rs.200/-
0991 1574 4386 5451 5957
7217 7690 8703 8896 8923
5th Prize Rs.100/-
0325 0769 0784 1083 3184
3992 6280 6442 7206 8350
6th Prize Rs.50/-
0161 2031 4104 5485 7080 8905
0262 2142 4129 5698 7252 8909
0329 2149 4230 5715 7464 8946
0569 2265 4255 5732 7526 8988
0585 2513 4522 5832 7657 9066
0674 2580 4563 5882 7862 9071
0677 2635 4687 5943 7867 9165
0871 2763 4724 6021 7886 9185
0881 2988 4731 6096 8032 9212
1347 3015 4782 6107 8080 9237
1452 3239 4827 6119 8383 9465
1607 3499 4929 6372 8411 9546
1746 3531 4940 6451 8482 9618
1812 3809 5002 6881 8558 9665
1826 3886 5307 6901 8715 9753
1869 3890 5463 6940 8736
2028 4032 5466 6948 8753

VISHNU SERIES Dr No:26
1st Prize Rs.100000/- 336554
2nd Prize Rs.7000/- 53764
3rd Prize Rs.3500/-
12753 14936 20055 49559 67361
71566 80256 86860 90060 95476
4th Prize Rs.200/-
0771 1140 3733 4898 5451
5517 7579 9221 9468 9922
5th Prize Rs.100/-
0753 3212 3951 3990 5493
5814 6168 7834 8435 8752
6th Prize Rs.50/-
0074 1114 2945 4600 6908 8052
0093 1304 3637 4716 6910 8094
0119 1436 3710 4901 6967 8139
0324 1485 3804 5070 7013 8262
0332 1573 3827 5458 7015 8349
0353 1749 3858 5585 7093 8545
0490 1868 3926 5648 7154 8619
0570 1900 4120 5903 7200 8768
0582 1910 4201 6058 7260 8949
0605 1945 4242 6067 7424 9177
0619 2145 4271 6108 7455 9334
0624 2158 4363 6124 7509 9469
0732 2489 4410 6302 7578 9687
0880 2507 4467 6332 7644 9765
0882 2595 4470 6424 7666 9772
0951 2653 4471 6581 7717
0995 2782 4489 6774 8050

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/12/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:26
1st Prize Rs.100000/- 985634
2nd Prize Rs.7000/- 40212
3rd Prize Rs.3500/-
47540 54732 67982 70330 76355
81902 91159 92332 94599 94639
4th Prize Rs.200/-
0017 1559 5511 6861 8501
8572 8645 9235 9878 9914
5th Prize Rs.100/-
0524 1747 2271 2449 4086
5131 7120 8223 8265 9931
6th Prize Rs.50/-
0037 2326 3376 5081 6563 8136
0105 2355 3389 5135 6605 8261
0241 2411 3422 5152 6628 8318
0363 2425 3532 5221 7018 8385
0427 2476 3556 5386 7028 8486
0430 2619 3742 5435 7030 8512
0553 2641 3899 5472 7040 8543
0657 2722 4176 5492 7081 8590
0718 2775 4203 5759 7184 8748
1046 2793 4232 5789 7407 8841
1198 2867 4239 5922 7508 8861
1498 2904 4572 5959 7587 8878
1802 3102 4762 5965 7787 9243
1842 3122 4792 6162 7857 9303
2074 3174 4812 6441 7949 9692
2175 3270 4895 6487 7975
2307 3347 4925 6518 8073

THANGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 537222
2nd Prize Rs.7000/- 43403
3rd Prize Rs.3500/-
10301 15342 28517 31924 35219
49910 66649 71289 86353 95490
4th Prize Rs.200/-
0004 1380 1995 3628 4455
4646 5523 5644 6987 8804
5th Prize Rs.100/-
0852 1674 2221 3204 4506
4808 5474 7252 8500 9758
6th Prize Rs.50/-
0437 2085 3582 5076 6744 8831
0495 2234 3670 5202 6822 8847
0662 2323 3866 5207 6950 8886
0663 2368 3941 5217 7156 8929
0667 2509 4005 5234 7209 9077
0690 2579 4205 5269 7346 9379
0759 2591 4263 5276 7347 9386
0800 2789 4358 5387 7353 9407
1236 2927 4446 5443 7411 9550
1323 2977 4487 5841 7520 9594
1680 2993 4541 5845 7598 9749
1710 3067 4559 6080 8026 9752
1719 3074 4584 6171 8160 9833
1768 3088 4618 6351 8193 9895
1880 3131 4829 6402 8330 9958
1939 3436 4847 6422 8455
1997 3523 5015 6430 8675

ABBLE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 663443
2nd Prize Rs.7000/- 52027
3rd Prize Rs.3500/-
03051 05105 10391 44421 45183
55042 69375 96565 98291 99596
4th Prize Rs.200/-
1069 1427 3366 3632 3790
3899 5178 5381 8436 9977
5th Prize Rs.100/-
1693 2799 3277 4065 4585
7097 8843 9280 9745 9818
6th Prize Rs.50/-
0014 1812 3866 5722 7276 8992
0082 2072 4047 5926 7321 9094
0179 2134 4070 5938 7416 9212
0199 2200 4081 6055 7519 9355
0201 2264 4152 6068 7583 9445
0230 2488 4411 6203 7816 9503
0407 2655 4745 6332 7844 9643
0437 2846 4808 6481 7917 9662
0837 2883 4820 6692 8114 9679
0857 3001 4824 6705 8222 9698
0887 3240 4834 6721 8287 9726
1054 3437 4869 6774 8352 9763
1138 3601 4874 6960 8387 9778
1184 3645 5190 7027 8521 9844
1273 3729 5369 7211 8524 9969
1598 3794 5613 7216 8724
1727 3815 5657 7231 8819

NALLANERAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 156931
2nd Prize Rs.7000/- 50035
3rd Prize Rs.3500/-
01909 13819 36905 38596 39381
45262 66432 77108 80264 98668
4th Prize Rs.200/-
0842 2439 3467 3581 4471
4635 4932 5254 6709 7721
5th Prize Rs.100/-
0509 1300 3736 3766 6223
7106 7740 7901 8163 8995
6th Prize Rs.50/-
0157 1394 3024 4924 6396 8741
0309 1410 3066 5053 6442 8764
0327 1564 3223 5180 6768 8767
0429 1733 3508 5249 6849 8938
0491 1801 3513 5300 6856 9031
0517 2134 3614 5349 7076 9036
0613 2182 3723 5535 7335 9086
0646 2225 3767 5539 7369 9235
0676 2341 3861 5573 7416 9389
0704 2387 3893 5658 7631 9508
0755 2534 4116 5696 7794 9544
0784 2618 4120 5739 7814 9590
0965 2626 4196 5871 7840 9619
1096 2632 4243 5873 7856 9835
1138 2716 4248 5998 7863 9946
1282 2802 4434 6218 8088
1310 2900 4581 6316 8534

SWARNALAXMI SERIES Dr No:26
1st Prize Rs.100000/- 241841
2nd Prize Rs.7000/- 74930
3rd Prize Rs.3500/-
17994 28433 39346 41734 52376
52834 63515 74444 85825 96532
4th Prize Rs.200/-
1042 2186 2569 3287 3970
6173 7607 8510 8588 9882
5th Prize Rs.100/-
2870 3028 3476 3769 5374
6378 6683 9199 9809 9912
6th Prize Rs.50/-
0000 1268 3516 5063 7067 8721
0031 1337 3600 5121 7103 8739
0041 1379 3689 5127 7378 8887
0162 1386 3845 5574 7443 9055
0198 1479 3900 5773 7500 9071
0351 1495 4077 5894 7682 9342
0488 1525 4225 5947 7785 9397
0577 1621 4295 6152 7792 9401
0616 1694 4319 6170 7854 9443
0656 2111 4375 6297 7864 9709
0790 2271 4420 6502 7956 9804
0819 2425 4642 6511 8008 9838
1057 2512 4657 6746 8010 9883
1119 2597 4761 6750 8285 9925
1126 2652 4891 6787 8519 9955
1180 3150 4897 6872 8544
1185 3330 5059 6994 8651

LION SERIES Dr No:26
1st Prize Rs.100000/- 795357
2nd Prize Rs.7000/- 62499
3rd Prize Rs.3500/-
16352 16794 27411 38996 49759
51317 62571 73335 84696 95543
4th Prize Rs.200/-
1040 1503 4053 4257 6825
7233 7309 8058 8161 9378
5th Prize Rs.100/-
0045 1268 2219 2480 2899
4030 6720 6745 6958 7096
6th Prize Rs.50/-
0086 1413 3121 4422 6463 9061
0088 1757 3152 4506 6765 9245
0126 1876 3244 4726 7002 9305
0186 1901 3298 4772 7127 9366
0232 1965 3362 4990 7134 9400
0268 2125 3713 5008 7476 9594
0341 2158 3728 5215 7512 9656
0356 2268 3748 5235 7578 9668
0446 2356 3860 5248 7755 9686
0468 2479 4097 5402 7791 9693
0647 2546 4111 5412 7868 9704
0709 2608 4159 5453 8041 9729
0808 2673 4229 5559 8208 9816
0974 2734 4272 5575 8307 9870
1047 2745 4289 5910 8412 9923
1213 2800 4296 5917 8660
1385 2962 4329 6043 8684

# మాతృభాషతోనే మన మనుగడ

>> తెలుగు భాష ఔన్నత్యం గురించి అందరూ తెలుసుకోవాలని మంత్రి సత్యకుమార్ తెలిపారు. గొప్ప వారి ముందు కూర్చున్నప్పుడు తనలో ఆత్మనూన్యతాభావన వస్తుందని.. వారి ద్వారా తాను ఎన్నో విషయాలు తెలుసుకుని.. ఆచరిస్తానని చెప్పారు. ఆంగ్లం మాట్లాడితే తాము చాలా గొప్ప అనే భావన చాలా మందిలో ఉందని.. కానీ దేశ భాషలందు తెలుగు లెస్స అన్న రాజులెందరో ఉన్నారని గుర్తుచేశారు. రాజకీయంగా నేతల మధ్య సైద్ధాంతిక విభేదాలు ఉన్నా.. భాష కోసం అందరూ కలిసి నడవాలని సూచించారు. తెలుగు భాష కోసం చేపట్టిన యజ్ఞంలో తాను కూడా భాగస్వామిగా నడుస్తానని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. ఇతర భాషల నుంచి తెలుగులోకి అనువదించే వాళ్ల లేకుండా పోయారు భవిష్యత్తులో తెలుగులో జిఒ లు తీసుకురావడానికి కృషి చేస్తాం ఇంగ్లీష్ నుంచి తెలుగులో అనువాదం చెయ్యలేక గూగుల్ ట్రాన్స్‌లేట్ చేస్తున్నారు అందులో తప్పులు దొర్లుతున్నాయి తెలుగులో చదువుకునే అనేకమంది ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తులుగా తయారయ్యారు ప్రాంతీయ భాషలకు ప్రధాని మోడీ ప్రాధాన్యత ఇస్తున్నారు భవిష్యత్తులో ప్రాంతీయ భాషలకు మంచి రోజులు వస్తాయి. పిల్లలకు మాతృభాషలో కాకుండా ఇతర భాషల్లో భోదన చేయడం దుర్మార్గం అని విశ్రాంత పోలీసు అధికారి జేడీ లక్ష్మీ నారాయణ అన్నారు. సహజ సిద్ధంగా వచ్చేం మాతృభాష అమ్మ అనే మాటలో ఉన్న మాధుర్యం మమ్మీ అనే మాటలో ఉండదని పేర్కొన్నారు. భాష అభివృద్దిలో రాజకీయ నాయకుల పాత్ర చాలా ముఖ్యమైంది. భాషపై సమాజం ఎంత ఆధారపడింది. అన్నదాన్ని బట్టి భాష ప్రాధాన్యత గొప్పదనం తెలుస్తుంది. కృత్రిమ భాషతో పిల్లలకు విద్యాబోధనలు చేయడం వారి వ్యక్తిత్వాన్ని హరించడమే అవుతుంది. ఐదో తరగతి వరకు మాతృభాషలో బోధించాలని జాతీయ విద్యా విధానంలో స్పష్టంగా చెప్పారు. పదోతరగతి వరకు తెలుగు తప్పనిసరిగా ఉంచేలా ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలి పాఠ్యాంశాల్లో ఏయే అంశాలు ఉండాలో ప్రభుత్వం చర్చించి తగిన చర్యలు తీసుకోవాలి అన్నారు. ఇంగ్లీష్ మీడియం వద్దంటే.. ఇంగ్లీష్ భాషను వ్యతిరేకించినట్లు కాదన్నారు. ఐదోతరగతి లేదా ఎనిమిదో తరగతి వరకు మాతృభాషలో విద్యాబోధన జరగాలని చెప్పారు. భాష పట్ల సహజత్వం ఉండాలే తప్ప.. కృత్రిమ భాష కరెక్టు కాదని అన్నారు. రాజకీయ వ్యవస్థ తలచుకుంటేనే తెలుగు భాష అభివృద్ధి చెందుతుందని టిడిపి ఎమ్మెల్సీ పి. అశోక్ బాబు అన్నారు. తెలుగుభాష పరిరక్షణకు వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఎపిసిసి నాయకులు డాక్టర్ ఎన్,తులసిరెడ్డి,ఎంఎల్‌సీ కెఎస్ లక్ష్మణరావు,ఎంఎల్ఎ కామినేని శ్రీనివాసరావు, సీపీఐ రామకృష్ణ, అధికార భాషా సంఘం పూర్వ సంచాలకులు కత్తివెంకటేశ్వరరావు తదితరులు ఆహ్వానితులుగా ఉన్నారు.

# పేలిపోయిన విమానం

>> ఇది ఎయిర్‌పోర్టు గోడను ఢీకొనడంతో విమానంలో ఇంధనం ఒక్కసారిగా మండిపోయి మంటలు వ్యాపించినట్లు తెలిపారు. విమానం నేలపైకి దిగే సమయంలో ల్యాండింగ్ గేర్, టైర్లు పనిచేయడంలేదని కొందరు ప్రత్యక్ష సాక్షులు చెప్పినట్లు అధికారులు చెబుతున్నారు. ఏదైనా పక్షిని ఢీకొనడం వల్లే అవి పనిచేయకపోయి ఉండవచ్చని అనుమానాలున్నాయి. దీనిని బలపరిచేలా విమానం ల్యాండింగ్ యత్నించే సమయంలో ఓ ఇంజిన్ నుంచి ఒక్కసారిగా నిప్పులు బయటకు వచ్చిన దృశ్యాలను స్థానిక టెలివిజన్ ఛానల్ ప్రసారం చేసింది. దక్షిణ కొరియా ఫైర్ చీఫ్ లీ జియోంగ్ హైయూన్ మాట్లాడుతూ విమానం ఇంజిన్‌ను పక్షి ఢీకొనడం, వాతావరణ పరిస్థితుల కారణంగా ల్యాండింగ్ గేర్‌లో సమస్య కారణమై ఉండవచ్చని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వీడియో దృశ్యాల్లో కూడా విమానం రన్‌వేపై అదుపుతప్పి దూసుకెళుతూ గోడను ఢీకొనే సమయానికి ల్యాండింగ్ గేర్ వెనక్కే ఉన్నట్లు భావిస్తున్నారు. ఈ ఘటనలో విమానం మొత్తం పూర్తిగా కాలిపోయిందని అధికారులు ధృవీకరించారు. ఈ విమాన ప్రమాదంపై తాత్కాలిక అధ్యక్షుడు చోయ్‌సాంగ్‌మోక్ స్పందించారు. తక్షణమే అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు ఇంటీరియర్, ల్యాండ్ మినిస్టర్లకు, పోలీసులు, అగ్నిమాపక శాఖకు మార్గదర్శకాలు జారీ చేశారు. ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అన్ని విమానల రాకపోకలను రద్దు చేశారు.

**మరో రెండు విమానాలకు ప్రమాదాలు**

హాలిఫాక్స్ ఎయిర్‌పోర్టులో ఎయిర్ కెనడాకు చెందిన విమానం అత్యవసరంగా ల్యాండ్ అయింది. ఆ సమయంలో దాని ల్యాండింగ్ గేర్ విఫలం కావడంతో రన్‌వేపై ఓ పక్కకు జారిపోయి మంటలు వచ్చాయి.ఈ విమానం కెనడాలోని సెయింట్ జోన్స్ నుంచి హాలిఫాక్స్‌కు ప్రయాణిస్తోంది.ఈ ప్రమాదంలో దాని రెక్కలు పూర్తిగా రన్‌వేకు రాసుకుపోయాయి. ఆ సమయంలో మంటలు వచ్చినట్లు ప్రయాణికులు తెలిపారు. దీంతో ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేశారు. దక్షిణ కొరియాలో విమాన ప్రమాదం జరిగిన కొన్ని గంటల్లోనే ఇది చోటు చేసుకుంది. రాయల్‌డచ్‌కు చెందిన విమానం ఒకటి నార్వేలోని టోర్ప్ ఎయిర్‌పోర్టులో రన్‌వైపై అదుపు తప్పింది. బోయింగ్‌విమానం ఓస్లో ఎయిర్‌పోర్టులో టేకాఫ్ తీసుకొన్న వెంటనే హైడ్రాలిక్ ఫెయిల్యూర్ చోటుచేసుకుంది. దీంతో 110 కిలోమీటర్ల దూరంలోని టోర్ప్ ఎయిర్‌పోర్టుకు దీనిని మళ్లించారు. ఇది సురక్షితంగా నేలపైకి దిగినా రన్‌వేపై మాత్రం అదుపుతప్పింది. అయితే ఇది సురక్షితంగా సమీపంలోని గడ్డి మైదానంలోకి వెళ్లి ఆగిపోయింది. ఈ ఘటన జరిగిన సమయంలో విమానంలో మొత్తం 182 మంది ఉన్నారు. ప్రయాణికులను అత్యవసరంగా విమానం నుంచి దించేశారు. విమానాశ్రయాన్ని తాత్కిలికంగా మూసివేసి సహాయక చర్యలు చేపట్టారు.

## వారం - వర్జ్యం

తేది : 30-12-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య రా.3.57
మూల రా.11.56
వర్జ్యం ఉ.7.33-9.11,
2) రా.10.19-11.57
దు.ము.12.40-1.24,
2) మ.2.53-3.37
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, ఉద్యోగాలపరంగా మీ వ్యక్తిగత రహస్య సమాచారం ఇతరులకు చేరుతుంది.

**వృషభం :** మీ వైరి వర్గానికి కొమ్ము కాస్తున్న వారు బలహీనులవడం మీకు ఆయాచితవరంగా మారుతుంది.

**మిథునం:** ఆర్థిక పురోభివృద్ధి, పొదుపు మొదలగు అంశాలు నామమాత్రంగా ఉంటాయి.

**కర్కాటకం :** మహోన్నతమైన పనులు సాధించుకొనడానికి మహోన్నత వ్యక్తుల సహకారం అవసరం.

**సింహం:** జీవిత భాగస్వామితో సఖ్యత చాలా విషయాలను ప్రభావితం చేస్తుంది.

**కన్య :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వృత్తి, వ్యాపారా లలో స్వల్పమార్పులు ఉంటాయి.

**తుల :** ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు సూచన. కళా, రాజకీయ రంగాల వారికి విదేశీ పర్యటనలు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలు చేపడతారు. వస్తులాభం.

**ధనుస్సు:** సోదరులను కలుసుకొని సంతోషంగా గడుపుతారు. క్రయవిక్రయాలలో స్వల్పమార్పులు.

**మకరం:** ఉద్యోగాలలో స్థానమార్పులు పొందుతారు. శ్రమానంతరం ఫలితం దక్కు తుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన.

**మీనం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

30-12Pg3exHMNWJQE.qxd:30-12Pg3exHMNWJQE.qxd 01/01/01 8:57 AM Page 1



# మాతృభాషలో అధ్యయనంతో పరిపూర్ణ మనో వికాసం

## తెలుగు రచయితల మహాసభల్లో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి

### తెలుగులో న్యాయపాలన అంశంపై సదస్సులో న్యాయమూర్తులు జస్టిస్‌కె, మన్మధరావు, జస్టిస్ భీమపాక నగేష్, జస్టిస్ కె.లక్ష్మణ్,జస్టిస్ బి. కృష్ణమోహన్

**విజయవాడ,డిసెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృభాషలో అధ్యయనం పరిపూర్ణ మనో వికాసాన్ని,జీవ జ్ఞానాన్ని పెంచుతాయని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి అన్నారు తెలుగులో చదువుకుంటే ఉద్యోగాలు రావని భయపడాల్సిన అవసరం లేదన్నారు.విజయవాడ నగరంలోని కేబిఎన్ కళాశాలలో ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభలు రెండో రోజు కార్యక్రమాలు ఆదివారం ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగులో న్యాయపాలన అంశంపై సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో జస్టిస్ ఆకుల వెంకటసాయి అధ్యక్షోపన్యాసం చేస్తూ తెలుగులో చదువుకుని ఎందరో ఉన్నత స్థానాలకు వెళ్ళారన్నారు.తాము కూడా మాతృభాషలోనే చదువుకున్నామన్నారు. వృతిరీత్యా ఆంగ్ల నేర్చుకున్నామన్నారు.తామంతా తెలుగులోనే చదువుకున్నామన్నారు.వృతిరీత్యా ఆంగ్లం నేర్చుకున్నామన్నారు.కొందరు న్యాయ మూర్తులు తెలుగులో తీర్పులు ఇవ్వడం సంతోష కరమన్నారు.న్యాయధికారి కొరిశపాటి బాల కృష్ణారెడ్డి మాటలను గుర్తుచేసుకుందమన్నారు." తేట



ఆదివారం తెలుగులో న్యాయపాలన అంశంపై జరిగిన సదస్సులో జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి

తెలుగులో న్యాయస్థానాన్ని నింపేద్దామన్నారు. మన కక్షిదారులు, ముద్దాయిలు, న్యాయమూర్తులు, న్యాయవాదులు అందరికి తెలుగు వచ్చునన్నారు. కోర్టులో వాద,ప్రతివాదనలు వచ్చీరాని ఇంగ్లీషులోనే కొనసాగుతాయన్నారు. మన చట్టాలు కుడా ఆంగ్లంలో ఉన్నాయన్నారు. కోర్టు వ్యవహారాలు అందరికి అర్ధం కావాలన్నారు. కేసులు విచారణ గురించి కోర్టుకు వచ్చిన వారికి తెలియాలన్నారు.

**తీర్పులు తెలుగులోనే ఉండాలి:** తెలుగు భాష అమల్లో లోపాలను సరిదిద్దుకుని ముందు కెళ్దామని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె,మన్మదరావు అన్నారు. అమ్మభాషను మాట్లాడదామన్నారు. ఆత్మాబిమానం చాటుకుందామని పిలుపునిచ్చారు. తెలుగులో తీర్పు రాశాను అనే విషయం ఆనందంగా ఉందన్నారు.న్యాయమూర్తి అయ్యాక ఎక్కడికి వెళ్ళిన మాతృభాషలోనే మాట్లాడానన్నారు.తెలుగులో తీర్పులు ఇస్తేనే ప్రజలకు సులువుగా అర్ధమడుతుందన్నారు. తెలుగులో తీర్పు ఇచ్చినప్పుడుకొన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.ఆంగ్లంలో ఉన్న తీర్పును తెలుగులోకి మార్చి తీర్పు ఇచ్చానన్నారు. తీర్పు తెలుగులో ఉంటే మరింత పారదర్శకత ఉంటుందన్నారు,.తెలుగులో తీర్పులకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, జస్టిస్ ఎన్వీ రమణ స్ఫూర్తితో తెలుగులో తీర్పులు ఇచ్చామన్నారు,మాతృభాషలో డాక్యుమెంట్ ఉన్నా కొందరు ఆత్మనూన్యతతో ఆంగ్లంలో చదువుతున్నారని జస్టిస్ భీమపాక నగేష్, అన్నారు. తెలుగుభాష మాధుర్యాన్ని అనుభవించాలని జస్టిస్ బి,కృష్ణమోహన్ అన్నారు. మాతృభాషను వాడుక భాషగానే పరిగణించడం సరైందన్నారు. తెలుగు అభివృద్ధి కోసం తన వంతు కృషి చేసినట్లు జస్టిస్ కె.లక్ష్మణ్ తెలిపారు,మాతృభాషలో భావ వ్యక్తీకరణ చాలా స్పష్టంగా ఉంటుందన్నారు. కింద కోర్టు వ్యవహారాలు మాతృభాషలో జరుపుకోవచ్చని ఆదేశాలున్నాయి. మాతృభాష ఉండాలని కొన్ని రాష్ట్రాలు సుప్రీం కోర్టును కోరాయి.తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రం ఒక్క ప్రతిపాదన వెళ్ళలేదనానఓనరు.హైకోర్టు వ్యవహారాలు తెలుగులో ఉండాలనే అంశంపై చర్చ జరగాలన్నారు.

# తిరుమల సమాచారం



## జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### విఐపి బ్రేక్‌దర్శనాలు రద్దు

**తిరుమల,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ నెల 23వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు వచ్చే మంగళవారం 19వతేదీ ఆలయంలో ఉదయం మహాయజ్ఞంలా ఆలయ శుద్ధి చేపడతారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు ఆనందనిలయంలోని మూల విరాట్టు సన్నిధి నుండి మహాద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధి చేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. ఈ సందర్భంగా 19వతేదీ మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. 18వతేదీ సోమవారం విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు.

# టిక్కెట్,టోకెన్లు ఉంటేనే ఆ పదిరోజులు దర్శనాలు!

### ఆ రోజుల్లో సిఫార్సులు స్వీకరించరు

### సామాన్యుడికే వైకుంఠద్వార దర్శనం ప్రాధాన్యత దిశగా టిటిడి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి(జనవరి 10),ద్వాదశి(జనవరి 11)పర్వదినాలతోబాటు మరో ఎనిమిదిరోజులు జనవరి 19వరకు టిక్కెట్,టోకెన్లు పొందిన భక్తులకు మాత్రమే వైకుంఠద్వార దర్శనం కల్పించేలా టిటిడి అధికారులు సిద్ధమవుతున్నారు. తిరుమల ఆలయంలో మోక్షమార్గం వైకుంఠద్వారం జనవరి 10వతేదీ శుక్రవారం వేకువజామున 1.30గంటలకు తెరచుకోనున్నాయి. ఆ తరువాత ఆలయంలో శుద్ధి,నిత్యకైంకర్యాలు జరిపించి దేవదేవుని మూలవిరాట్టుకు అభిషేకం నిర్వహిస్తారు. కైంకర్యాలు ముగిసిన తరువాత ఏడుకొండల



వేంకటేశ్వరస్వామికి ఆలయ అర్చకులు విశేష ఆభరణాల అలంకృతుల్ని చేస్తారు. ఉదయం 5గంటలలోపే తొలుత ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు,ఆ తరువాత ప్రజాప్రతినిధులకు వారి కుటుంబసభ్యుల వైకుంఠద్వార దర్శనం కల్పించి సామాన్యభక్తులను ఉదయం 7గంటలలోపే దర్శనాలకు అనుమతించాలని ప్రణాళికలు రూపొందించారు. ఆ పదిరోజులు సిఫార్సు లేఖలు కూడా స్వీకరించరు. అన్ని ఆర్జితసేవలు ,ప్రత్యేక దర్శనాలు రద్దుచేసిన విషయం విదితమే. ఇప్పటికే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 1.40లక్షలు భక్తులు పొందారు. ఇంకా శ్రీవాణి బ్రేక్ దర్శనాలు కూడా వైకుంఠ ఏకాదశిరోజు 1,500 టిక్కెట్లు, మిగిలిన తొమ్మిదిరోజులు 18వేల టిక్కెట్లు భక్తులు పొందారు.

తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జనవరి 9వతేదీ నుండి 10,11,12 తేదీలకు సంబంధించి మూడురోజులకు 1.20లక్షల దర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తారు. ముక్తిమార్గంలో ప్రవేశించి ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే తమ పాపాలు తొలగిపోతాయని, స్వామివారి ఆశీస్సులందుకుంటామని భక్తుల ప్రగాఢ విశ్వాసం. రానున్న జనవరిలో కూడా పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేసింది. ధనుర్మాసంలో ఏకాదశిఘడియలు వైకుంఠ ఏకాదశిగా వైష్ణవాలయాలలో అత్యంత పవిత్రంగా భావిస్తారు. జనవరి 10వతేదీ శుక్రవారం వైకుంఠ ఏకాదశి, 11న శనివారం వైకుంఠ ద్వాదశి ఘడియలతో బాటు అదనంగా మరో ఎనిమిదిరోజులు పవిత్రమైన "వైకుంఠద్వారం"తెరచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఆ పదిరోజులు భక్తులు నిరీక్షణ లేకుండా సమయానికి వైకుంఠం క్యూలైన్లకు చేరుకుంటే వీలైనంత త్వరగా దర్శనం చేయించాలని నిర్ణయించారు.ఆలయంలో ఏర్పాట్లు, పుష్పాలంకరణలుపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. జనవరి 10న మాజీ టిటిడి ఛైర్మన్లకు, మాజీ మంత్రులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ బ్యూరోక్రాట్‌లకు కూడా ఎటువంటి దర్శనాలు కల్పించరు.

**10న స్వర్ణరథం, 11న చక్రస్నానం:** పవిత్రమైన దనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుమలలో జనవరి 10వతేదఈ ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం ఊరేగుతుంది. శ్రీదేవిభూదేవిస మేతంగా మలయప్పస్వామివారు విశేష అలంకరణలో స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో ఊరేగనున్నారు. 11వతేదీ ద్వాదశిరోజు పవిత్ర పుష్క రిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.

## అందరికీ శుభాలు కలగాలి: డిజిపి ద్వారకా తిరుమలరావు

**తిరుమల,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమలరావు తెలిపారు. రానున్న నూతన ఆంగ్ల సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన డిజిపి దయం విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. డిజిపి



వెంట తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ శ్రీధర్, టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఉన్నారు.

## శ్రీవారి భక్తులకు అంకిత భావసేవలు

### ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి



**తిరుపతి,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యున్నత బ్యాంకింగ్ వ్యవస్థ భారతీయ స్టేట్ బ్యాంకు శ్రీవారి భక్తులకు కూడా అంకితభావ సేవలందిస్తోందని ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి తెలిపారు. ఇక్కడ టిటిడి డిపాజిట్లు కూడా ఎస్‌బిఐలో ఉండటం సంతోషకరమన్నారు. భక్తుల సేవలోనూ ఎస్‌బిఐ తరిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి కుటుంబం ఆదివారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులుస్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులు అందుకున్న విఐపిలు

**తిరుమల,డిసెంబరు 29 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నానని, స్వామివారి దర్శనం బాగా జరిగిందని మానవహక్కుల కమిషన్ ఛైర్‌పర్సన్ విజయభారతి సహాని, డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం ఆలయంలోనికి చేరుకుని విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా వీళ్ళు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారు



లు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# స్థానికులకు 'అంగప్రదక్షిణ'దర్శనాలు గోవిందా!

### సిఎం చంద్రబాబు సొంతజిల్లా భక్తుల ఆవేదన

### ఆ ఒక్కరోజు అవకాశం ఇవ్వాలని వినతి

**తిరుమల,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** తరతరాలుగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి పలు రకాలుగా సేవచేసుకుంటూ ఎంతో ప్రాధాన్యత ఉన్న శనివారం రోజు అంగప్రదక్షణచేసి ఆ స్వామిని దర్శించుకుంటే తమ కష్టాలు తొలగిపోతాయని విశ్వాసం చూపుతున్న స్థానికులకు అంగప్రదక్షణ దర్శన కష్టాలు తప్పడంలేదు. ప్రతి శనివారంవేకువజామున ఎంతో భక్తితో, దేవుని నమ్ముకుని తిరుపతి,తిరుమల,చంద్రగిరి, రేణిగుంట, తిరుపతి రూరల్ ప్రాంతాల్లోని భక్తులు సుమారుగా 300మంది వరకు అంగప్రదక్షణకు వస్తారు. వీరికి 2020వ సంవత్సరం వరకు తిరుమలలోని పిఎసి 1వద్ద కౌంటర్‌లో ఆఫ్‌లైన్‌లో అంగప్రదక్షణ దర్శన టోకెన్లు 750టోకెన్లు జారీచేసేవారు. శుక్రవారం ఈ టోకెన్లను అందుకున్న స్థానిక భక్తులు శనివారం వేకువజామున 1.30గంటలకు పుష్కరిణిలో స్నానం చేసి తడిబట్టలతోనే ఆలయంలోనికి ప్రవేశిస్తారు. వీళ్ళంతా సుప్రభాతసేవ సమయంలో ఆనందనిలయం చుట్టూ ప్రదక్షణ చేసి ఆ తరువాత మూలవిరాట్టును దర్శించుకుని భక్తితత్త్వం పొందుతారు. అలాంటిది గత కరోనా వైరస్ వ్యాప్తి నుండి కొన్ని నెలలు దర్శనాలు రద్దుచేశారు. ఆ తరువాత అంగప్రదక్షణ టోకెన్లను ఆన్‌లైన్‌లో టిటిడి విడుదల చేస్తోంది. అయితే ఒక్క శుక్రవారం రోజుమాత్రం ఈ సేవ ఉండదు. శనివారం రోజు స్థానికుల కోసం తిరుమలలోని అదనపు ఇఒ క్యాంపు కార్యాలయంలో టోకెన్లు జారీ చేసేవారు. అప్పటి వైసిపి ప్రభుత్వంలోని వైసిపి టిటిడి బోర్డు కూడా సానుకూలంగానే స్థానికులకు అంగప్రదక్షణకు సహకరించారు. ఈ ఏడాది మేనెలలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ఆ విధానాన్ని రద్దుచేశారు.

**శనివారం అంగప్రదక్షణ స్థానికులకు అవకాశం**



**ఇవ్వాలి:** ఈ ఏడాది జూన్‌లో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో కొత్తగా టిటిడి అధికారులు బాధ్యతలు చేపట్టారు. అప్పటి వరకు ఆఫ్‌లైన్‌లో శనివారంరోజుకు జారీచేస్తున్న 250 అంగప్రదక్షణ టోకెన్ల విధానాన్ని నిలుపుదలచేశారు. వాటిని కూడా ఆన్‌లైన్‌లో విడుదల చేసేశారు. కొన్ని వారాలు స్థానికులు ఇబ్బందులు పడ్డారు. అయితే సిఎం చంద్రబాబునాయుడు సొంతజిల్లా తిరుపతి వాసులు ప్రతిశనివారం వేకువజామున అంగప్రదక్షణలో దర్శనం చేసుకునేందుకు జారీచేసే టోకెన్ల విధానం గందరగోళంగా మారింది. టిటిడి అధికారుల అనాలోచిత నిర్ణయాలతో స్థానికులనుండి విమర్శలు, నిరసన వ్యక్తమవుతోంది. శనివారం రోజుకు 250 టోకెన్లు కూడా ఆన్‌లైన్‌లోఉంచడంతో స్థానిక భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో టోకెన్లు పొందిన భక్తులు కూడా చాలావరకు రావడం లేదని టిటిడి వర్గాల సమాచారం. గత కొద్దిరోజులు లక్కీడిప్‌లో అంగప్రదక్షణ టోకెన్లు జారీచేశారు. ప్రతి గురువారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటలవరకు తమ ఆధార్‌కార్డుతో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకో వాల్సి ఉండేది. ఈ విధానం కూడా స్థానికులకు ఇబ్బందిగానే మారింది. అయితే రానున్న నూతన సంవత్సరం నుండైనా శనివారం ఒక్కరోజు మాత్రం పూర్తిగా లేకున్నా 300వరకు టోకెన్లు స్థానికులకే ఆఫ్‌లైన్‌లో జారీచేసేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సానుకూలంగా ఆలోచన చేయాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

## తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు: టిటిడి

**తిరుమల,డిసెంబరు29ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నో వివాదాలు, తెలంగాణ ప్రజాప్రతినిధుల విమర్శలు ఉన్నా టిటిడి వారి సిపార్సులేఖలకు దర్శనాలపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంపై టిటిడి ఇఒ శ్యామలరావు మీడియాకు తెలిపారు.సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలకు రెండు రోజులు దర్శనాలు కల్పిస్తారనే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, దీనిపై చర్చలు జరుగుతున్నాయని, అయితే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు.



## తిరుపతి రాయలచెరువులో రాష్ట్రస్థాయి డ్రాగన్ బోటింగ్ శిక్షణ

**తిరుపతి,డిసెంబరు 29 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిజిల్లాలో చంద్రగిరి నియోజకవర్గంలోని రాయలచెరువు ఇప్పుడు పుష్కలంగా నీటితో కళకళలాడుతుండటంతో బోటింగ్ శిక్షణకు అనువుగా మారింది. ఇక్కడ శిక్షణకు వచ్చిన డ్రాగన్ బోటింగ్ ట్రైనర్లకు బోటింగ్‌పై చెరువులో విహరిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆదివారం ఉదయం ఈ శిక్షణను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు.

అంతకుముందు రాయల చెరువుకు జలహారతి ఇచ్చి,సారెను సమర్పిం చారు. ఈ శిక్షణకు వచ్చిన వారికి అవసరమైన కిట్లను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వంలో రాయలచెరువుకు మహర్దశ వచ్చిందని, ఇక్కడ డ్రాగన్ బోటింగ్ శిక్షణ ఇవ్వడం శుభపరిణా మమన్నారు. దీనివల్ల పర్యాటకప్రాంతంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

## 'కల్తీనెయ్యి' కేసు ఏం తేల్చారో!?: సిబిఐ సిట్ అధికారుల మౌనవ్రతం

**తిరుమల,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని లడ్డూప్రసాదాల తయారీలో కల్తీనెయ్యి కేసు దర్యాప్తు ఏం తేల్చారనేది ఇప్పుడు అంతా హాట్‌టాఫిక్‌గా మారింది. ఈ కేసును తొలుత దర్యాప్తు చేపట్టిన రాష్ట్ర పోలీసు సిట్ బృందంపై గత వైసిపి పెద్దలు అనుమానాలు వ్యక్తం చేయడం, సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో సిట్‌ను రద్దుచేసి ఆ స్థానంలో సిబిఐ చీఫ్ నేతృత్వంలోని సిబిఐ అధికారులు, రాష్ట్ర పోలీసు అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఎఐ అధికారితో టీమ్ రెండు నెలల క్రిందట ఏర్పాటైంది. గత నెలరోజులుగా ఈ సిబిఐ సిట్ టీమ్ అధికారులు తిరుమల,తిరుపతికి చేరుకుని దాదాపు మూడు వారాలు పాటు అన్ని కోణాల్లో దర్యాప్తు చేశారు. పలు రకాల రికార్డులు, ఆధారాలు సేకరించారు. ఈ వివరాలను మీడియాకు కూడా వెల్లడించకుండా సిట్ అధికారులు మౌనం దాల్చారు. మరీ సిట్ అధికారులు కల్తీనెయ్యి కేసును ఎంతవరకు క్లూ లాగారు, ఎవరి ప్రమేయం ఉంది, ఇలా కల్తీ ఎందుకు చేయాల్సి వచ్చిందనే విషయాలు గోప్యంగా ఉంచుతున్నారు. సిబిఐ



సిట్ అధికారులు నాలుగు టీమ్‌లుగా తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఏఆర్ డైరీని, పాలు సేకరణ,చిల్లింగ్ ప్లాంట్‌లు, నెయ్యితయారీ, టిటిడికి ఎవరి ద్వారా నెయ్యిసరఫరా టెండర్లు దక్కించుకున్నారు, ఈ డైరీకి అర్హతలు ఉన్నాయా అనే కోణంలో ఆరా తీశారనేది నెలరోజుల క్రిందట సమాచారం. ఆయా చోట్ల నుండి అవసరమైన రికార్డులు కూడా స్వాధీనం చేసుకున్నారు. నాయుడుపేటసమీపంలోని వైష్ణవి డైరీలో కూడా ఇదే తరహాలో విచారణ సాగించి కొన్ని కీలకమైన ఫైళ్ళను, పాలు, నెయ్యితయారీ నమూనాలను సేకరించారు. తిరుమలలోని గోడౌన్‌లను, నెయ్యి నమూనాల పరిశీలనకు సంబంధించి ఆధారాలు ,వివరాలు రాబట్టుకున్నారు.వీటన్నిటినీ దగ్గర ఉంచుకుని ఏం తేల్చారనేది మాత్రం గోప్యంగానే ఉంది. లడ్డూల తయారీకి జంతువుల కొవ్వు,చేపనూనె, పలు రకాల శాఖాహారపదార్థాల నూనెలతో కలసిన 'కల్తీనెయ్యి' ఉపయోగించారనే వివాదంలో అసలు నిజాలు ఎప్పుడు వెల్లడిస్తారనేది కూడా టీమ్‌కే ఎరుక. కల్తీనెయ్యి వివాదం వెలుగులోకి రావడంతో గత వైసిపి ప్రభుత్వంలోని టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు తీవ్రంగా ప్రతిస్పందించారు. పవిత్రంగా తయారుచేశామని, తామెలాంటి తప్పులు చేయలేదని ప్రమాణం కూడా చేయడం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ దర్యాప్తులో దేవుని లడ్డూలు తయారుచేసేందుకు వినియోగించిన ఆవు నెయ్యిలో కల్తీ జరిగిందనే అంశం ఇప్పుడు సిట్ తేల్చాల్సిన ప్రధాన విషయం.

## కోనేరు హంపీని అభినందించిన మంత్రులు రాంప్రసాద్‌రెడ్డి, అచ్చెన్నాయుడు, శాప్ ఛైర్మన్ రవినాయుడు

**విజయవాడ.డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** 2024 మహిళల ప్రపంచ ఫిడే ఛాంపియన్‌గా కోనేరు హంపీ కిరీటాన్ని కైవసం పట్ల క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. 11 రౌండ్‌లో ఇండోనేషియాకు చెందిన ఇరిన్ ఖరిష్మా సుకందర్‌ను ఓడించి విజేతగా నిలిచిన హంపి ప్రదర్శనను మంత్రి కొనియాడారు. అసాధారణమైన పట్టుదల, సంకల్పం నైపుణ్యానికి మంత్రి ప్రశంసించారు. యువత కు స్ఫూర్తినిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి రాంప్రసాద్ కోరారు.

ఫిడే చెస్ ఛాంపియన్ ద్వారా కోనేరు హంపీ కీర్తి కిరీటంలో మరో రత్నం చేరిందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్న నాయుడు అన్నారు.ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించాలన్నారు.న్యూయార్క్‌లోని వాల్ స్ట్రీట్‌లో జరిగిన ఫిడే వరల్డ్ ఫిడే ఛాంపియన్‌షిప్ 2024, బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్ మహిళల విభాగంలో భారత ప్లేయర్ కోనేరు హంపీ విజేతగా నిలిచింది.న్యూయార్కులో జరిగిన 2024 ఫిడే మహిళల ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌గా కోనేరు హంపీ నిలవడం హర్షించదగ్గ విషయం శాప్ ఛైర్మన్ రవినాయుడు వ్యాఖ్యా నించారు. ఇండోనేషియా ప్లేయర్ ఇరిన్ ఖరిష్మా సుకందర్‌పై 11వ రౌండ్‌లో హంపీ ప్రదర్శన అత్యద్భుతంగా ఉందన్నారు. ఆమె విజయం తెలుగుజాతికి గర్వకారణమన్నారు.మరిన్ని విజయాలు సాధించి యువతకు స్ఫూర్తిగా నిలవాలని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు.

## న్యాయవాదులపై పోలీసు అధికారుల ప్రవర్తనను ఖండించిన రాష్ట్ర బార్ కౌన్సిల్

### బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని హోంమంత్రి, డిజిపిలకు వినతి

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్త:** గాలివీడు, అనంతపురంలలో న్యాయవాదులపై పోలీసు అధికారుల ప్రవర్తనను ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఛైర్మన్ నల్లారి ద్వారకానాథ్‌రెడ్డి,వైస్ ఛైర్మన్ కృష్ణమోహన్‌లు బార్ కౌన్సిల్ తరపున తీవ్రంగా ఖండించారు. మాజీ ప్రాసిక్యూషన్ డైరెక్టర్ జిల్లా సుదర్శనరెడ్డిపై జరిగిన దాడిని, లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన సిఐ కొం డారెడ్డి, జిల్లా సుదర్శనరెడ్డిని బలవంతంగా చొక్కా కాలర్ పట్టుకొని లాక్కెళ్ళి పోలీసు జీపులో బలవంతంగా కూర్చోబెట్టడం, చట్టపరమైన మార్గదర్శకాలను పాటించకుండా అరెస్ట్ చేయడం తీవ్ర ఆందోళన కల్గిస్తోందని వారు పేర్కొన్నారు. ఈ చర్యలు రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులను ఉల్లంఘించడమే కాకుండా సుప్రీంకోర్టు, హైకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను అంగీకరించకపోవడం కూడ తీవ్ర ఆందోళన కల్గిస్తోందన్నారు. అనంతపురంలోని 3టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన అధికారులు, సివిల్ కేసని స్పష్టత ఇచ్చినప్పటికీ,పోలీసులకు సంబంధంలేని విషయమని వివరణఇచ్చిన న్యాయవాది వివి శేషాద్రిపై అప్రజాస్వామికంగా ప్రవర్తించారని, ఈ వేధింపుల వలన ఆయన గుండెపోటుతో మృతి చెందడం తీవ్రంగా విచారించదగ్గ విషయమని, బార్ కౌన్సిల్ ఇటువంటి హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తోందని వారు తెలిపారు. ఈ ఘటనలకు భాధ్యులైన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని,హోం మంత్రి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్,ఇతర సీనియర్ పోలీసు అధికారులను ఈ సందర్భంగా వారు కోరారు.

అంతేకాక బార్ కౌన్సిల్ న్యాయవాదుల వృత్తి,కర్తవ్యాల అమలులో వారి హక్కులను రక్షించేందుకు,చట్ట పరిపాలనను పాటించేందుకు ప్రాధాన్యతను ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌గా కోనేరు హంపి

### అభినందించిన మాజీ సిఎం వైఎస్ జగన్

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఫిడే మహిళల వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌గా నిలిచిన భారత గ్రాండ్ మాస్టర్,తెలుగు తేజం హంపికి వైసీపీ అధినేత,మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మకమైన 2024 ఫిడే మహిళల ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాపంయిన్షిప్‌లో అద్భుత విజయం సాధించడం అందరికీ గర్వకారణమన్నారు. ఈ అపూర్వ విజయంతో ఆమె స్వస్థలంంతో పాటగు రాష్ట్ర,దేశమంతటికీ గర్వకారణంగా నిలిచిందని ఆయన ప్రశంసించారు. ఆమె విజయం యువ ప్రతిభావంతులకు,ముఖ్యంగా బాలికలకు మరింత స్ఫూర్తిదాయకమన్నారు. కోనేరు హంపి నిరంతర కృషి,నిబద్ధతతో ప్రపంచ అత్యుత్తమ చెస్ క్రీడాకారిణిగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ఆమె భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నానంటూ వైఎస్ జగన్ అభినందనలు చెప్పుకొచ్చారు.

వార్త

మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.

-పాస్కల్

# చైనా జలప్రళయ అస్త్రం!

అవకాశం వచ్చినపుడల్లా భారత్‌ను ఏదోరకంగా ఇరుకున పెట్టాలని ప్రయత్నించే చైనాతాజాగా భారత్‌కు తీవ్ర ముప్పును తెచ్చిపెట్టే భారీ ఆనకట్టను నిర్మించేందుకు తలపెట్టింది. ఇదే జరిగితే ఈశాన్య రాష్ట్రాలకు జలముప్పు తప్పదు. బ్రహ్మపుత్రా నది భారత్‌లోకి ప్రవేశించే కీలకమైన మలుపు వద్ద ఈ ఆనకట్టను నిర్మించేందుకు ప్రతిపాదనలు తెచ్చింది. ఇప్పటికే చైనాలో అతిపెద్ద డ్యామ్‌గా 'త్రీగోర్జెస్' డ్యామ్‌ను పేర్కొంటారు. కానీ ఇప్పుడు తలపెట్టే డ్యామ్ ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్‌గా గుర్తించబడుతుంది. ఈడ్యామ్ నిర్మాణంచైనా జలప్రయోజనాలు నెరవేర్చుకోవడమేకాకుండా పొరుగుననే ఉన్న భారత్‌కు చిక్కులు తెచ్చి పెట్టడమే లక్ష్యంగా కనిపిస్తోంది. ఈ ప్రాజెక్టుపై 137 బిలియన్ డాలర్ల భారీమొత్తం వ్యయంచేస్తోంది. ఈ ప్రాజెక్టుతో చైనా తనపరిధిలో ప్రవహించే బ్రహ్మపుత్రా నదీజలాలను మొత్తం నియంత్రించుకోగలుగుతుంది. అంతేకాకుండా వరదల సమయంలో అవసరమైతే పెద్ద మొత్తంలో నీటిని వదిలి భారత్‌లో జలవిధ్వంసం సృష్టించేఅవకాశాలుకూడా ఎక్కువే. ఈ కొత్తడ్యామ్ నిర్మాణంపై భారత్ సత్వరమే మేలుకోవాల్సిన అవసరంఎంతో ఉంది. అయితే నదీజలాల ఒప్పందాలమేరకు భారత్‌తో చైనా ఈజలాలను పంచుకోవాల్సి ఉంది. ఈ ఒప్పందం 2023తో ముగియడంతో ఇదే అదనుగా భావించిన చైనా ఆఘమేఘాల మీద కొత్త డ్యామ్ నిర్మాణానికి శ్రీకారంచుట్టింది. 2008లో ఒకసారి 2013లో మరోసారి చివరిగా 2018లో అప్పటి పరిస్థితులకు అనుగుణంగా మార్పులుచేస్తూ ఒప్పందాలు జరిగాయి. ఈ చివరి ఒప్పందం కాలపరిమితి కూడా 2023తో ముగిసింది. ఆ తర్వాత రెండుదేశాల మధ్య సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కూడా పెరిగాయి. సరిహద్దు ప్రాంతాల్లోరోడ్లు, రైల్వే లైన్లు, వైమానిక స్థావరాల నిర్మాణాలు చేపడుతున్న చైనా ఇప్పుడు నదీజలాల పైనా ఫోకస్ పెట్టింది. చైనా యుద్ధప్రాతిపదికన ఈ ప్రాజెక్టు నిర్మాణాన్నిపూర్తిచేస్తే భారత్‌కు కోలుకోలేని విధం గా నష్టం కలుగుతుంది. ఎండాకాలంలో తనకు అనుకూలంగా నీటిని మళ్లించుకునే అవకాశం ఉంది. దీనివల్లప్రతి పాదిత ఒప్పందం మేరకు నదీజలాలు భారత్‌లోకి రాకపోవచ్చు. అందువల్ల ఈశాన్య ప్రాంతంలోనిఅరుణాచల్‌ప్రదేశ్, అస్సాం రాష్ట్రాలు ఎక్కువ ఈ ప్రభావానికి లోనవుతాయి. వర్షాకాలంలో బ్రహ్మపుత్ర నదికి వరదలు కనుక వస్తే ఆ వరదనీటిని మిగులునీటిని ఒక్కసారిగా దిగువకు వదిలిపెడితే ముందు నష్టపోయేది భారత్‌ప్రాంతాలే. ఎందుకంటే చైనా నిర్మించే ఈప్రాజెక్టు అంతర్జాతీయ సరిహద్దుకు కేవలం 30కిలోమీటర్ల దూరంలోనే ఉంది. అందువల్ల రక్షణ పరంగా కూడా ఈశాన్య ప్రాంత ప్రజానీకానికి తీవ్రనష్టం కలుగుతుంది. యుద్ధ వాతావరణం ఉండే రీత్యా ఈ డ్యామ్ నుంచిభారీమొత్తంలో నీటిని వదిలి చైనా భారత్‌లోని ఈశాన్యప్రజలపై జల యుద్ధం ప్రకటించే ప్రమాదంఉంది. అందుకే భారత్‌లోని ఈశాన్యప్రజలు ఈ డ్యామ్‌నిర్మాణ అంశాన్ని వాటర్‌బాంబ్ అని పేర్కొంటున్నారు. ఈభారీ ప్రాజెక్టు వల్ల బంగ్లాదేశ్‌కు కూడా నష్టమే. టిబెట్‌లోని యార్లంగ్ జంగ్బోనదిగాప్రసిద్ధి చెందిన బ్రహ్మపుత్ర నదిపై జలవిద్యుత్ ప్రాజెక్టుకుఅత్యవసరంగా ప్రతిపాదనలు సిద్ధంచేయడం వెనుక చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కేవలం భారత్‌ను దృష్టిలో ఉంచుకున్నారనే చెప్పాలి. ఇటీవలే బంగ్లాదేశ్ కూడా పాకిస్థాన్‌కు చేరువ అవుతోంది. ఇరుదేశాల అధిపతులు ఈజిప్టులోని కైరోలో భేటీ సంగతి తెలిసిందే. అలాగే మరోపక్క సరిహద్దుల్లో తరచూ చొరబాట్లకు పాల్పడటం, అరుణాచల్‌ప్రదేశ్ మాదేనని చెప్పుకుంటూ వాటితో చైనా కొంతకాలంగా కవ్వింపు చర్యలకు దిగుతున్నది. ఇప్పటివరకూ 20పర్యాయాలు సరిహద్దు ఉద్రిక్తతలపై ఇరుసైన్యాల కమాండర్లు చర్చలు సంప్రదింపులు జరిపినా తాత్కాలిక సర్దుబాటు మాత్రమే. వీటన్నింటికంటే ఇప్పుడు జలవిద్యుత్ ప్రాజెక్టు, డ్యామ్ నిర్మాణం చేపడితే భారత్‌కే ఎక్కువ నష్టం. అంతర్జాతీయ వేదికలపై భారత్ తక్షణమే స్పందించి చైనా దూకుడుకు అడ్డుకట్టవేయకపోతే జలప్రళయం తప్పేట్టులేదు. వాస్తవానికి బ్రహ్మపుత్రనది అరుణాచల్‌ప్రదేశ్ మీదుగా బంగ్లాదేశ్‌కు వెళుతుంది. సరిగ్గా యూ ఆకారంలో ఉండే ఈ మలుపు వద్దనేచైనా ఈభారీ ప్రాజెక్టును నిర్మించతలపెట్టింది. 2015లోనే టిబెట్ నదీజలాల్లో చైనా 1.5బిలియన్ డాలర్ల వ్యయంతో జామ్ హైడ్రోపవర్ స్టేషన్‌ను నిర్మించింది. జాతీయ ఆర్థిక సామాజిక అభివృద్ధి, దీర్ఘకాలిక లక్ష్యాల సాధనకోసం ఈప్రాజెక్టు అవసరమని ఈ డ్యామ్ నిర్మా ణాన్ని 14వ పంచవర్షప్రణాళిక సమయంలోనే 2035 నాటికే అమలుకు తెచ్చుకోవాలని 2020 నాటి అధికారక కమ్యూనిస్టు పార్టీ ప్లీనరీలో నిర్ణ యించారు. అందుకు అనుగుణంగానే ఇప్పుడు పావులు కదుపుతూ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. యుద్ధ తంత్రం పనిచేయకపోవడంతో చైనా భారత్‌పై సామదాన భేద దండోపాయాలకు దిగుతున్నదని ఈ ప్రాజెక్టునిర్మా ణం స్పష్టం చేస్తోంది. అన్నింటికంటే ముఖ్యంగా భారత్ పరంగా ఈప్రాజెక్టు నిర్మాణంపై ఇప్పటివరకూ అభ్యంతరాలు వ్యక్తం చేయకపోవడం భారత్ వైఖరిపైనా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. భారత సార్వభౌమత్వానికి ముప్పుతెచ్చే ఎలాంటి చర్యలనైనా ఉపేక్షించేదిలేదని అటు ప్రధాని మోడీ నుంచి రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోం మంత్రి అమిత్‌షాలు పదేపదే చేస్తున్న ప్రకటనలుఇలాంటి ప్రాజెక్టుల నిర్మాణంపై దృష్టిపెట్టాల్సిన అవసరాన్ని హెచ్చరిస్తున్నాయి. మీనమేషాలు లెక్కించకుండా భారత్ వెంటనే స్పందించకపోతే ఈశాన్య రాష్ట్రాలకు జలప్రళయం తప్పదన్నది మన పాలకులు గుర్తుంచుకోవాలి.



తెలిసినవాడు సత్యం కోసం వాడిగా వేడిగా వాదిస్తాడు. తెలియనివాడు తన అభిప్రాయం కోసం వాదిస్తాడు.

టాల్‌స్టాయ్



మధ్యవర్తి మాట, అడవిలోని బాట ఎంతవరకు తీసుకెళ్తాయో ఎవరికీ తెలీదు.

సెయింట్ అగస్టిన్

## ప్రజావాక్కు



### రూపాయి పతనం

చరిత్రలో ఇది వరకూ ఎప్పుడూ లేని విధంగా ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువరికార్డు పతనాన్ని చవి చూస్తోంది. గత మంగళవారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 9పైసలు క్షీణించి 85.20 కనిష్ట స్థాయికి దిగజారింది. రూపీ క్షీణించడంతో పేద, సామాన్య, ధనిక భారతీయులందరి పై ప్రత్యక్షంగా, పరోక్షంగా తీవ్ర ప్రభావం చూపనుంది. భవిష్యత్తు రోజుల్లో ఇది మరింత క్షీణించొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. డాలర్‌తో రూపాయి మారకంవిలువ బలహీనంగాఉండటంతో ఇప్పటికే వాణిజ్య లోటు అమాంతం పెరిగి విదేశాల్లో ఉన్నత విద్య చదువుకొనే భారతీయ విద్యార్థుల విద్య, వీసాలు, వసతి కోసం భారీగా చెల్లించాల్సి వస్తుంది అని కూడా నిపుణులుఅభిప్రాయపడుతున్నారు. రానున్న రోజుల్లోనైనా రూపాయి విలువను మరింత పటిష్టం చేయాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### మార్పుకు ప్రయత్నం మంచిదే

అల్లుఅర్జున్ కారణంగా మృతి చెందిన రేవతి ఉదంతం అవసరం లేనంతగా ముదిరి ఎంతదూరం వెడుతోందంటే ఆంధ్రప్రాంతానికి చెందిన టాలీవుడ్ తెరకు ముందు వెనుకనున్నవారందరిని హైదరాబాద్‌నువదలిపోవాలనే సంకేతాలు వస్తున్నాయి. వీరంతాగత ప్రభుత్వాలపిలుపుమేరకు మద్రాసులోనున్న ఇళ్లువాకిళ్లు అమ్ముకుని హైదరాబాద్ తరలివచ్చి స్టూడియోలు నిర్మించి,ఆస్తులుపెంచుకొని భాగ్యనగరా నికి పేరు ప్రఖ్యాతులను తెచ్చిపెట్టారు. ఒక్క తొక్కిసలాటవిషాద సంఘటన ఇన్నిదారుణ పరిమాణాలకుదారితీస్తుందని ఎవరూ ఊహించిఉండరు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి గారుదీన్ని అంత సీరియస్‌గా తీసుకునే విషయం కాదు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### విజయవాడ ట్రాఫిక్ ఇబ్బందులు!

రాజధాని అమరావతి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావడంతో విజయవాడలో ట్రాఫిక్ ఇబ్బందులు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. రానున్న కాలంలో ఇది మరింత జటిలం అవుతుంది! దీనికి పరిష్కారం విజయవాడ వెస్ట్ బైపాస్ రహదారికి నగరం నుంచి లింక్ రోడ్లు నిర్మించాలి. అలాగే ఇప్పటికే ఉన్న రోడ్లు అభివృద్ధి పరిస్తే నగరంలో ట్రాఫిక్ చాలావరకు తగ్గుతుంది!

-జి. ఆర్. కృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

### పోటీ ఇలా ఉండాలి

నేడు సమాజంలో అన్ని రంగాలలో పోటీ పెరిగిపోయింది. ఫలితంగాఒత్తిడిపెరుగుతుంది. పోటీఆశావాదంగా ఉత్సాహంగా ఉండాలి. నిర్మాణాత్మకంగా నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉండేది అసలైన పోటీ. చాలా మటుకు నేడు అసహజకరమైన అనైతిక పోటీ రాజ్యమేలుతుంది. ఈ రకమైన పోటీలో అనర్థాలు ఆవేశాలు అహంకారాలు ఎక్కువ. కానీ అభివృద్ధి నీ కలిగించే రకమైన పోటీలో ఆలోచన ఆశావాదం ఆత్మ విశ్వాసం నిండుగా ఉంటాయి. నేటి విద్యా వ్యవస్థలో పూర్తిగా విలువలు లేని పోటీ రాజ్యమేలుతుంది. అలాగే రాజకీయాలలోకూడా. కృతిమ పోటీ ప్రపంచంలో మనిషిఅనేక విధాలుగా దిగజారుతున్నాడు. నష్టపోతున్నాడు.ఎంతో మానసిక ఒత్తిడికి గురైతున్నారు. కావునా ఏ విధమైనపోటీ అయినా సహజంగా సున్నితంగా ఉండాలి.అసలు పోటీ మనతో మనకుమాత్రమే ఉండాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### సంక్షోభంలో వ్యవసాయరంగం

మన దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోవడానికి ఒక కనీస మద్దతు ధర రైతులకు లభించకపోవడం అని స్వామినాధన్ కమిటీ ఏనాడో తేల్చి చెప్పింది. పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించటం ఇంకా ఎండమావిగానేఉంది. కేంద్ర ప్రభుత్వం తక్షణం కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి వంటి తదితర 11డిమాండ్లతో ఢిల్లీసరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతునాయకుడు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీననిరాహార దీక్షచేపట్టి నెలరోజులు గడిచిపోయినాఈ అంశం ఇప్పటికీపార్లమెంటులో చర్చకు నోచుకోకపోవడం బాధాకరం.

- సి.హెచ్. ప్రతాప్, కోటివీధి, శ్రీకాకుళం

### కేంద్రం తీరు సందేహాస్పదం!

రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం శరవేగంగా ముందుకు దూసుకుపోతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారం విషయంలో అప్రమత్తంగా ఉండాలి! ముఖ్యంగా ఇంతవరకు అమరావతి రాష్ట్ర రాజధానిగా కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయలేదు. ప్రపంచ బ్యాంకు ఇస్తున్న రుణం కూడా ఏపిసిఆర్‌డిఏకే విడుదల చేయడం, రుణం చెల్లింపులకు బాధ్యత వహించాల్సి ఉంటుంది? అంటే రుణ భారం రాష్ట్రం మీద పడుతుంది! రాష్ట్ర పాలకులు ఈ విషయంలో ప్రజ లకు స్పష్టత నివ్వాలి?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఎన్నికల సంబంధిత రూల్ సవరణ అవసరమా?

**ఎన్నికలు ముగియగానే ఇచ్చే ఓట్ల సంఖ్యకు ఫైనల్‌గా ఇచ్చే సంఖ్యకు తేడా విషయంలో సంతృప్తికర వివరణ మరిన్ని వివరాలతో ఇవ్వాలని ఓటర్లు ప్రజలు విపక్ష నాయకులు ఆశిస్తున్నారు. మనదేశంలో ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టిందంటే ఎన్నికల కమిషన్ల సామర్థ్యం వల్లనే! ఇంతపెద్ద దేశంలో ఎన్నికల ప్రక్రియ ఇన్నేళ్లూ సజావుగా నడవడానికి కారణం అధికారులా, ఎన్నికల కమిషన్లూ, పోలీసులూ ప్రభుత్వా లే! చిన్నచిన్న అనుమానాలు, లోపాలూ లొసుగులు ఇంత పెద్ద వ్యవస్థ పనితీరులో వ్యక్తపర్చినంత మాత్రాన పూర్తిగా వ్యవస్థ విఫలమైనట్లు కానేకాదు. హైకోర్టు ఇచ్చిన తీర్పువల్ల ఈ సవరణ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ సూచన మేరకు తేవటం వల్లనే ఈ ఆరోపణలు వెలుగు చూశాయి.**



రావులపాటి సీతారాంరావు

మనదేశంలోని రాష్ట్రాల ఎన్నికల కమిషన్లు కేంద్రంలోని ప్రధాన ఎన్నికల కమిషన్ సమర్థవంతంగా పనిచేస్తున్న మాట నిజం. బాలెటు ఓటింగ్ నుంచి ఇ.వి.యం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)కు పరివర్తన చెంది దాదాపు చాలా తక్కువ విమర్శలతో దేశం అంతటా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం అంత తేలికైన పనికానేకాదు. అయితే ఒకఅంశం వివాదాస్పదంగా మారే సూచనలు ఎలక్షన్ కమిషన్ నిర్వహించే విధానానికి సవరణ తేవడంతో ప్రస్ఫుటంగా కనపడుతున్నాయి. ఎలక్షన్ నిర్వహణలో నిజాయితీని ఎవరూ శంకించడం లేదుకానీ, కొన్ని విషయాలలో సున్నితమైన పరిష్కారాలకు బదులు అనుమానస్పద పరిష్కారాలవైపు మొగ్గు చూపుతుండటంతో అటు ప్రజలు,ఇటు రాజకీయ పార్టీలు అలాంటి పరిష్కారాలను శంకిస్తున్నాయి. ఈ సంవత్సరం డిసెంబర్ 20నాడు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా సూచనల మేరకు కేంద్రం ఎలక్షన్ కండక్ట్ రూల్స్‌లో సవరణను తీసుకొని వచ్చింది. పోల్‌కు సంబంధించిన డాక్యుమెంట్లను, సిసిటీవి ఫుటేజీలను ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాన్ని ఈ సవరణ వల్ల తొలగించడం జరిగింది. సెక్యూరిటీ కారణాల వల్ల, ప్రైవసీని కాపాడటం కోసం ఈ చర్య తీసుకోవాల్సి వచ్చిందని చెప్పింది. ఈ సత్వర నిర్ణయానికి కారణం పంజాబ్, హర్యానా హైకోర్టు హర్యానా ఎన్నికలకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను ప్రైవేట్ సిటిజన్ పిటిషన్ వేయడం వల్ల అతనికి అందచేయాల్సిందిగా డైరక్షన్ ఇవ్వటం వల్లనే ఈ సవరణఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రతిపాదించింది అని అనుకోవటంలో ఎవర్నీ తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ఎలక్షన్ విధానపరమైన 93(2)రూల్ ప్రకారం అన్ని డాక్యుమెంట్లను (ప్రత్యేకంగా మినహాయించినవి తప్ప) పబ్లిక్‌తో షేర్ చేసుకోవచ్చని హైకోర్టు అభిప్రాయపడింది. అయితే సవరించబడిన రూల్ ప్రకారం ప్రత్యేకంగా నిర్దేశించిన డాక్యుమెంట్లు మాత్రమే పబ్లిక్ పరిధిలో ఉంటాయి. ఎలక్షన్ కమిషన్ చాలా కష్టమైన బాధ్యతను విజయవంతంగా, సంతృప్తికరంగా నిర్వహిస్తున్న మాట నిజం. కానీ పోలింగ్‌కు సంబంధించిన డాక్యుమెంట్లు, సిసిటీవిఫుటేజీలను చూడటం పబ్లిక్ పరిధిలోంచి (కొన్ని మినహాయించి) రూల్ సవరణ ద్వారా తీసి వేయడం వల్ల అనవసరపు సందేహాలకూ, ఎలక్షన్ కమిషన్ నిర్వహణ విషయంలో అనుమానాలకూ తావిచ్చినట్లయింది. రాజ్యాంగ ప్రతిపత్తి కలిగిన ఎలక్షన్ కమిషన్ లాంటి సంస్థల కార్యనిర్వహణ విషయంలో వీసమెత్తు అనుమానాలకూ, శంకలకూ తావివ్వకూడదు. ఇలాంటి ఎమెండ్‌మెంట్స్ వల్ల ఎలక్షన్ కమిషన్ స్వతంత్ర నిర్వహణ విషయంలో కొందరు ముఖ్యంగా ప్రతిపక్ష రాజకీయ నాయకులు పనిగట్టుకొని రాద్ధాంతం చేసే అవకాశం ఉంది. ఓటింగ్ మిషన్లు టాంపరింగ్ చేస్తున్నారన్న ఆరోపణలో అర్థం లేదు. నిజానికి అలాంటి ఆరోపణలు ఓడిపోయిన వారు కావాలనే చేస్తున్నట్లు కనపడుతున్నది. ఒక రాష్ట్రంలో గెలిచిన వారు మరో రాష్ట్రంలో ఓడిపోతే ఎన్నికల ఫలితాలు హుందాగా స్వీకరించాలి. ఒక చోట గెలుపు మరో చోట ఓటమి కంటే



మరో సాక్ష్యం అవసరమా! ఎన్నికల ఓటింగ్ మిషన్లు సక్రమంగా పనిచేస్తున్నాయని నిరూపించటానికి! అయితే ఎలక్షన్ల నిర్వహణ సక్రమంగా ఉండటమే కాదు ఉంటున్నట్లు కనపడాలి. ఏ విషయంలోనూ దాపరికం ఉండకూడదు. ముఖ్యంగా టివి సిసిల ఫుటేజీ, పోలింగ్ బూతులలో జరిగే ఓటింగ్ విధానం ఏవైనా లోపాట్లు అనుమానాలు ఉంటే తొలగించడానికి ఉపయోగపడతాయి. అలాంటి వాటినిఎన్నికలకు సంబంధించిన డాక్యుమెంట్లను బహిర్గతం చేసే అవకాశం ఇప్పటివరకూ ఉంది. సడెన్‌గా ఆ వెసులుబాటు తొలగించడమే విమర్శలకూ తావిస్తున్నది. అధికార యంత్రాంగం ఒక్కొక్కప్పుడు ఎన్నికలలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్న విమర్శలుప్రభుత్వాలు ఎదుర్కోకతప్పదు. ఇంతకు మునుపు జరిగిన ఎన్నికలలో ఇలాంటి ఆరోపణలు నిజమని కోర్టులు తేల్చబట్టే గెలిచిన కొందరు అభ్యర్థుల ఎన్నికలు కొట్టివేయబడ్డాయి. కొన్ని పోలింగ్ బూత్‌లలో పోలీసుల జోక్యం,అధికారుల పెచ్చరిల్లిన ప్రవర్తన, అభ్యర్థులు బాహాటంగా ఓటింగ్ మిషన్లను పగలకొట్టిన తీరు, లోకల్‌గా ఎన్నికల ప్రక్రియను సజావుగా జరపకుండా కొందరు అధికారుల మితిమీరిన జోక్యం ఇలాంటివన్నీ బాహాటంగా జరిగినవే. వీటన్నిటి సాక్షాధారాలను ప్రజలు, కోర్టులు పరిశీలించడంలో ఎవరికీ అభ్యంతరం ఉండకూడదని నిపుణులు భావిస్తున్నారు. ఇలాంటి ఆరోపణలలో కచ్చితంగా దర్యాప్తు జరుపుతేనే నిజం నిగ్గు తేలుతుంది. ఈ మధ్యకాలంలో జరిగిన ఎన్నికలలో ఓటర్ టర్న్ అవుట్ ఫైనల్ ఫిగర్స్‌కూ పోలింగ్ టైమ్ అయిపోయిన తర్వాత ఎనౌన్సు చేసిన ఫిగర్స్ మధ్య వ్యత్యాసం కనపడుతున్నది. అయితే ఎన్నికల కమిషన్ చెప్పినట్లు కాలపరిమితి అయిపోయినా క్యూలలో ఉన్న ఓటర్లఓట్లను లెక్కించడంవల్ల ఫైనల్ ఫిగర్స్‌లో తేడా కనపడుతున్నది అన్నవిషయం కూడా పరిగణనలోకి తీసుకోవాలి. సంబంధిత వీడియో ఫుటేజి ఇలాంటి అనుమానాలను నివృత్తి చేస్తుంది అని కొందరి అనుభవజ్ఞుల అభిప్రాయం.ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా రూల్ సవరణ విషయంలో ఒక వివరణ ఇచ్చింది. అభ్యర్థులు అన్ని డాక్యుమెంట్లు,ఎలక్షన్‌కు సంబంధించిన పేపర్లు, రికార్డులు చూసుకోవచ్చు. వారి పరిశీలనకు ఈ సవరణ అడ్డురాదు అని వివరణతో స్పష్టపర్చింది. అయితే పబ్లిక్‌కు అందుబాటులో లేని ఈ ప్రక్రియను అభ్యర్థులు అడుగుతే ఎన్నికల అధికారులు అనుమతిస్తారో లేదో అన్న సందేహం చాలా మంది రాజకీయ నాయకులను వేధిస్తున్నది. ప్రైవసీ సెక్యూరిటీ కారణాలు అభ్యర్థులకు వర్తించవా?రూల్‌లో మార్పు ఏవిధంగా ఎన్నికల కమిషన్ అనుకున్న సమస్యను తొలగిస్తుంది? సంబంధిత రూల్‌ను సవరించడం సమస్యల నివృత్తికి దోహదపడుతుందో లేదో ముందు ముందు తెలు స్తుంది. ఓటింగ్ మిషన్లను తప్పుపట్టడం కూడదు అన్నది దేశంలోని చాలా మంది మేధావులకూ, ఎన్నికలను ఎన్నోసంవత్సరాల నుంచి పరిశీలిస్తున్నవారికి అర్థమవుతున్నది. ఎలక్షన్ కమిషన్ ఈ విషయంలో ఇచ్చిన వివరణ సంతృప్తికరంగానే ఉన్నది.కానీ ఎన్నికలు ముగియగానే ఇచ్చే ఓట్లసంఖ్యకు ఫైనల్‌గా ఇచ్చే సంఖ్యకు తేడా విషయంలో సంతృప్తికర వివరణ మరిన్ని వివరాలతో ఇవ్వాలని ఓటర్లు ప్రజలు విపక్ష నాయకులు ఆశిస్తున్నారు. మనదేశంలో ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టిందంటే ఎన్నికల కమిషన్ల సామర్థ్యం వల్లనే! ఇంతపెద్ద దేశంలో ఎన్నికల ప్రక్రియ ఇన్నేళ్లూ సజావుగా నడవడానికి కారణం అధికారులా,ఎన్నికల కమిషన్లూ, పోలీసులూ ప్రభుత్వాలే! చిన్నచిన్న అనుమానాలు, లోపాలూ లొసుగులు ఇంత పెద్ద వ్యవస్థ పనితీరులో వ్యక్తపర్చినంత మాత్రాన పూర్తిగా వ్యవస్థ విఫలమైనట్లు కానేకాదు. హైకోర్టు ఇచ్చిన తీర్పువల్ల ఈ సవరణ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ సూచన మేరకు తేవటం వల్లనే ఈ ఆరోపణలు వెలుగు చూశాయి. •

# ప్రపంచ సవాళ్లను 2025 అధిగమించగలదా!


బి.మధుపాళి

ప్రపంచ జనాభా 2024కు వీడ్కోలు పలుకుతూ రానున్న 2025లోకి కోటి ఆశలతో ప్రవేశిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపడానికి ఎదురుచూస్తున్నది. ఐక్యరాజ్యసమితి 80వ వ్యవస్థాపక సంవత్సరం2025లోకి అడుగిడుతున్న సంధికాలంలోఉన్న ప్రపంచ మానవాళిని పలు ప్రమాదకర విపత్తులు, సంక్షోభాలు వేధించనున్నాయని ఊహించడమే అతికష్టంగా కనిపిస్తున్నది. 2025 ఏడాదిలో కోప్30 సదస్సుకు బ్రెజిల్ ముస్తాబు అవుతున్నది.మరోవైపు ఉక్రెయిన్ రష్యా, ఇజ్రాయిల్‌పాలస్తీనా యుద్ధాలతో పాటు సిరియా, సుడాన్ సంక్షోభాలు ప్రపంచ జనాభాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతూ 2025లోనైనా కాల్పుల విరమణలతో చక్కటి పరిష్కారాలు దొరకాలని ఆశ పడుతున్నది. సుస్థిరాభివృద్ధికి అవసర పెట్టుబడులు,వాతావరణ ప్రతికూల మార్పుల సాధికారత చర్చల వేదికగా కోప్30 సదస్సు ఏర్పాట్లు, లింగ సమానత్వ సమస్యలను చర్చించే 4వ ప్రపంచ మహిళా సదస్సుకు 2025నాటికి మూడు దశాబ్దాలు పూర్తికావడం, రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన ఐరాసకు 80 ఏండ్లు పూర్తి కావడం 2025 ఏడాది ప్రత్యేకతగా పేర్కొనవచ్చును. గాజాపై ఇజ్రాయిల్ మూకుమ్మడి దాడి, ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడడంతో పాటు సూడాన్, సిరియాలాంటి దేశాల్లో హృదయవిదారక దుస్థితులు నెలకొనిఉన్నాయి. ఉక్రెయిన్ యుద్ధంతో 6.2 మిలియన్లు, గాజాదాడుల్లో 1.4 మిలియన్ల మహిళలు, పిల్లలు, వృద్ధులు శరణార్థులుగా మారడం చూస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా 110 మిలియన్ల బలవంతపు మానవ వలసలు జరిగాయి. ఈ సంక్షోభాలతో చమురు, ఆహార ధాన్యాలు, వంట నూనెల ధరలు చుక్కల్లోకి చేరడం గమనిస్తున్నాం. కనీసం 2025లోనైనా ఈ యుద్ధాలు, సంక్షోభాలకు సమాధానాలు దొరికి, ప్రభావిత జనాభా తిరిగి పూర్వపు స్థితికి చేరాలని కోరుకుంటున్నాం. వాతావరణ ప్రతికూల మార్పుల కట్టడికి సంబంధించిన కోప్30 సదస్సును 2025లో బ్రెజిల్, బేలెమ్‌లో నిర్వహించనున్న వేళ ప్రపంచ మానవాళి వేయి కళ్లతో ఎదురుచూస్తున్నది. కార్బన్ ఉద్గారాల కట్టడి, హరిత గృహ వాయువులను తగ్గించడం, భూతాపాన్ని పరిమితుల్లో అదుపు చేయడం,పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులను అనుసరించడం, ప్యారిస్ ఒప్పందం ప్రకారం భూతాపాన్ని 1.5 డిగ్రీల లోపు కట్టడి చేయడం, అత్యధిక కార్బన్ ఉద్గారకాలకు కారణమైన దేశాలపై అదుపు బాధ్యతలను పెంచడం, శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూ విద్యుత్ వాహనాలను ఉపయోగానికి ప్రాధాన్యం ఇవ్వడం లాంటి అంశాల అమలుకు 2025 వేదిక కావాలి. నేటి ప్రపంచ మానవాళి అవసరాలకు అనుగుణంగా ఐరాస తన పంథాను మార్చుకొని ప్రపంచ శాంతికి బాటలు వేయడానికి 2025లో నాంది పలకాలి. ఇప్పటివరకు ఐరాస పాత్రచాలా పరిమితంగానే ఉందని, రానున్న రోజుల్లో అయినా సకారాత్మక మార్పుల దిశగా తన పాత్రను నిర్వహించాల్సి ఉంది. సాంప్రదాయ జీవనశైలి, వర్తక వ్యాపారాలను రానున్న రోజుల్లో కృత్రిమ మేధ లేదా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎంతో ప్రభావితం చేయనున్నది. పనిలో వేగం పెరగడానికి ఏఐ సాంకేతికలను సన్మార్గంలో వినియోగించాల్సి ఉన్నది. నేటి ఆధునిక డిజిటల్ ఏఐ యుగంలో శాస్త్ర సాంకేతిక ఆయుధాలను దుర్వినియోగం చేస్తే మానవాళికి ఎంతో నష్టం వాటిల్లనున్నది. నేటి యుగంలో ఏఐ అనువర్తనాలు లేని రంగంలేదు. పొద్దున లేవగానే పళ్లు తోసుకోవడం నుంచి హుమనాయిడ్ రోబోటిక్స్‌తో ఇంటి పనులు చేయించేవరకు ఏఐ తన పనితనాన్ని చూపుతున్నది. మనిషి చేస్తున్న ప్రతి పనిని ఏఐ చేయడానికి సిద్ధం అయ్యింది. అమెజాన్ కంపెనీ ఇప్పటికే 7.5 లక్షల రోబోలనా వివిధ పనులకు పురికొల్పడం జరిగిందనే విషయం తెలుసుకోవాలి. కొరియా ప్రాంతం వేడెక్కడం,అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికకావడం, దక్షిణ చైనా సముద్రంలో పరిణామాలు, మిడిల్ ఈస్ట్‌లో చెలరేగుతున్న సంక్షోభాలల తోపాటు గత కొన్నేళ్లుగా మానవాళినా వెంటాతున్న పేదరికం, ఆకలి చావులు, ప్రజారోగ్యపరిరక్షణ, నీటికాలుష్యం,నగరాల్లో గాలి కాలుష్యం, నేలఎడారీకరణ, మానవ హక్కుల హననాలు, జీవవైవిధ్య విధ్వంసాలు, అణ్వాయుధాల ప్రయోగాలు, దివ్యాంగుల సమస్యలు, ఆర్థిక అసమానతలు, అవిద్య, నిరుద్యోగం, హింస, విపత్తుల దాడి, మానవ వలసలు, బాలల హక్కులు, అవినీతి చెదలు, ఇస్లామిక్ తీవ్రవాదం లేదా ఉగ్రవాదం, వేర్పాటువాదం, సైబర్‌నేరాల విష వలయాలు, అంటువ్యాధులదాడి, కోవిడ్19 లాంటి మహామ్మారుల ఆగమనాలు లాంటివి 2025లో తమ తీవ్రప్రతాపాన్ని చూపకముందే విశ్వ మానవాళి మేల్కొని, తమ కర్తవ్యాలను తెలుసుకొని, తమసుస్థిర భవితను తామేరచించుకోవాలి. •

# సూడాన్ దేశంలో హడలెత్తిస్తున్న కరవు

డి.జె.మోహన్‌రావు

సూడాన్ ఇటీవలి చరిత్రలో ప్రపంచంలోనే అతిపెద్ద ఆకలి సంక్షోభంగా మారే ప్రమాదం ఉంది. సుదీర్ఘమైన కరవుతో అల్లాడుతుంది. మానవతా సహాయం లేకుంటే వందల, వేల మంది ఆకలితో మరణించవచ్చు. ముగ్గురు పిల్లలలో ఒకరు తీవ్రమైన పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారు. 'కరవు మానవ బాధ అత్యంత తీవ్రమైన వ్యక్తీకరణ. ఇది మనుగడకు అవసరమైన వ్యవస్థలు,వనరుల వినా శకరమైన పతనాన్ని సూచిస్తుంది' అని ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ (ఐపిసి)తాజా నివేదిక పేర్కొం ది. ఐపిసి కరవు సమీక్షా కమిటీ తాజా నివేదిక సూడాన్‌లో కనీసం ఐదు ప్రదేశాలలో కరవు పరిస్థితులున్నాయని సూచి స్తున్నాయి. వీటిలో ఉత్తర డార్ఫూర్‌లోని స్థానభ్రంశం శిబిరాలు, దక్షిణ కోర్డోఫాన్‌లోని పశ్చిమ నుబాపర్వతాలు ఉన్నాయి. రాబోయే నెలల్లో మరో ఐదు ప్రాంతాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని గుర్తించారు. ఇది కేవలం ఆహారం లేకపోవడం మాత్రమే కాదు, ఆరోగ్యం, జీవనోపాధి, సామా జిక నిర్మాణాలను తీవ్రంగా విచ్ఛిన్నం చేస్తుంది. మొత్తం సమాజాలను నిరాశా నిస్పృహలో ఉంచుతుంది. భద్రతా పరిస్థితులు అనుమతించిన ప్రాంతాల్లో సగటు కంటే ఎక్కువ వర్షపాతం వ్యవసాయానికి మద్దతు ఇచ్చినప్పటికీ, కొనసాగుతున్న సంఘర్షణ వ్యవసాయ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగించింది. రైతులు పొలాలను విడిచిపెట్టాల్సి వచ్చిందని, పంటలను కొల్లగొట్టారని లేదా నాశనం చేశారని నివేదిక తెలిపింది.నిర్వాసిత కుటుంబాలు, ముఖ్యంగా జనావాసాలు, ప్రభుత్వ భవనాలలో ఉన్నవారు పంట ప్రయోజనాలకు దూరంగా ఉన్నారు. ఐపిసి ఫేజ్ 4 (ఎమర్జెన్సీ)లో 81లక్షలమంది, ఫేజ్ 5 (విపత్తు)లో 6,38,000 మంది ఉన్నారు. ఫేజ్ 3 (సంక్షోభం)లో 1.59 కోట్లకు పెరిగింది. ఐపిసి ఫేజ్ 3క్లిష్టమైన ఆహార అంతరాలు లేదా సంక్షోభ వ్యూహాలపై ఆధారపడటం ద్వారా గుర్తించబడుతుం ది. ఫేజ్ 4 తీవ్రమైన పోషకాహార లోపం లేదా అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనే స్థితిని కలిగి ఉంటుంది. ఫేజ్ 5ఆకలి, మరణంతోపాటు తీవ్రమైన పోషకాహార లోపంతో కరవును సూచిస్తుంది. ఐపీసీ ప్రకారం దేశవ్యాప్తంగా లక్షలాది మందికి ఆహారం, పౌష్టికాహారం అందుబాటులో క్షీణిస్తుండటంతో సూడాన్‌లో ఆహార భద్రత పరిస్థితి వేగంగా క్షీణించడంపై సెక్రటరీ జనరల్ ఆందోళన వ్యక్తంచేశారు. సూడాన్ దేశంలో ప్రస్తుత పరిస్థితికి కారణం అధికారం, పలుకుబడి కోసం ఇద్దరి వ్యక్తుల మధ్య ఆధిపత్యపోరు. వీరిలో ఒకరుసుడానీస్ మిలటరీ అధిపతి జనరల్ అబ్దెల్ ఫత్తా బుర్హాన్ కాగా మరొకరు ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్‌కు అధిపతిగా ఉన్న మహ్మద్ హమ్దాన్ దగాల. ఈ ఆధిపత్య పోరు ఏప్రిల్ 2023లో పెద్ద ఎత్తున సంఘర్షణగా మారి సూడాన్ పౌరులు తీవ్ర కరవు కోరల్లో చిక్కడానికి కారణమైంది. క్రూరమైన సంఘర్షణ కోట్ల మంది ప్రజలు తమ ఇళ్లను వదిలి పారిపోయేలా



చేసింది. జూన్ 2024నాటికి స్థానభ్రంశం చెందినవారిసంఖ్య దాదాపు 1.2కోట్లకు చేరుకుంది. ఈ సంఘర్షణ ఈ పరిస్థితులను మరింత తీవ్రతరం చేసింది. దాదాపు వీరి సంఖ్య సూడాన్ జనాభాలో (2.50కోట్ల) సగానికి పైగా అవసరంలో ఉన్నారు. ఈ సంఘర్షణలో కనీసం 15,500 మంది మరణించారని అంతర్జాతీయ నివేదికలు తెలుపుతున్నాయి. గత ఇరవై నెలల నుండి జరుగుతున్న విధ్వంసకర సంఘర్షణ, పెరుగుతున్న ప్రజల స్థానభ్రంశం, నిధులలో అంతరాయంతో పాటు మానవతా సహాయం అందుబాటుపై వీరి తీవ్రమైన ఆంక్షలు మూలంగా సూడాన్‌లోని పంట ఉత్పత్తి ప్రాంతాలైన డార్ఫర్, కోర్డోఫాన్, ఖార్టూమ్, అల్జజీరా ప్రాంతాలలో అత్యంత ఘోరమైన కరవు తాండవిస్తుంది. వ్యాపార మార్కెట్లు, మానవతా సహాయ గిడ్డంగులను దోపిడీ చేయడం ఆహార కొరతకు మరింత దోహదం చేసింది. సంఘర్షణ మూలంగా సూడాన్లో ఆకలితో అలమటిస్తున్న వారి సంఖ్య రికార్డు స్థాయిలో పెరిగింది. ఊహా తీతమైన నిష్పత్తిలో ఆకలి సంక్షోభం ఉంది. సూడాన్ తీవ్ర స్థాయిలో ఆహార అభద్రతను ఎదుర్కొంటోంది. ప్రతిరోజూ లక్షలాది ప్రజలు తమ కుటుంబాలను పోషించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. కోట్లాది ప్రజలకు తగినంత ఆహారం అందుబాటులో లేదు. వ్యవసాయోత్పత్తిపై ప్రభావం చూపుతోంది. వేలాది మంది రైతులు మరణిస్తున్నారు. ఆహార వ్యవస్థలు దిగజారాయి. ఆహార మార్కెట్లుఖాళీగా ఉంటున్నాయి. అధిక ఆహార ధరలు, తక్కువ కొనుగోలుశక్తి మానవతా అవసరాలను పెంచుతున్నాయి. పంటలుపండించగల ప్రజలసామర్థ్యాన్ని తీవ్రంగాదెబ్బతీసింది. ఇంధన ధర పెరుగుతోంది.దక్షిణ సూడాన్‌లో అవసరాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రజల ఆదాయాలపై ప్రభావం చూపింది. సుడాన్ "బ్రెడ్‌బాస్కెట్", అల్ జాజిరా రాష్ట్రానికి సంఘర్షణ విస్తరించడంవలన ఐదు లక్షల మందికిపైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. ప్రతి సంవత్సరం ప్రపంచ మానవతా సంక్షోభాల అవకాశాల్ని విశ్లేషించే అంతర్జాతీయ రెస్క్యూ కమిటీ 'ఎమర్జెన్సీ వాచ్‌లిస్టు' లో సూడాన్ మొదటి స్థానంలో ఉంది. సూడాన్లో పెరుగుతున్న సంఘర్షణ, సామూహిక స్థానభ్రంశం,ఆర్థికసంక్షోభం,ఆరోగ్య సంరక్షణ సేవల పతనం కారణంగా సూడాన్ అగ్రస్థానంలో నిలవడానికి కారణాలుగా ఉన్నాయి. 2025లో సూడాన్ సంక్షోభం, పొరుగు దేశాలపైదాని ప్రభావం మరింత పెరగకుండా నిరోధించడానికి, ప్రాణాలను కాపాడటానికి శత్రుత్వాన్ని తక్షణమే నిలిపివేయాల్సిన అవసరాన్ని గుటెరస్ నొక్కి చెప్పారు. శాశ్వత కాల్పుల విరమణద్వారా వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి పార్టీలను దగ్గర చేయడానికి, మానవతా చర్యలకు నిధులను పెంచడానికి తక్షణ అంతర్జాతీయ మద్దతు,సహకారాన్ని ఆయన విజ్ఞప్తిచేశారు. తక్షణమే యుద్ధ విరమణ చేస్తేనే సంక్షోభం తీవ్రతరం కాకుండా నిరోధించవచ్చని ఐపీసీ నివేదిక స్పష్టంచేసింది. ముఖ్యంగా సంఘర్షణ ప్రాంతాలలో సురక్షితమైన, అంతరాయంలేని స్థిరమైన మానవతా ప్రాప్యతను పునరుద్ధరించాలని, బహుళ రంగాల మానవతా సహాయాన్ని గణనీయంగా పెంచాలని పిలుపునిచ్చింది. అలాగే, తీవ్రమైన పోషకాహార లోపానికి చికిత్సను పెంచాలని, బలహీనమైన కుటుంబాలు తమను తాము నిలబెట్టుకోవడంలో సహాయపడటానికి ముఖ్యమైన వ్యవసాయ సహాయాన్ని అందించాలని మెరుగుపరచడానికి విశ్లేషించని ప్రాంతాల్లో ఆహార భద్రత, పోషకాహార సర్వేలను నిర్వహించాలని పిలుపునిచ్చింది. •

## ప్రసన్న చెన్నకేశవస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీమంత్రి శిద్దా దంపతులు

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**

ఒంగోలు ప్రసన్న చెన్నకేశవస్వామి వారి వార్షిక కల్యాణోత్సవం సందర్భంగా ఆదివారం రాత్రి జరిగిన స్వామి వారి గరుడసేవ ఉత్సవంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శ్రీమతి లక్ష్మీపద్మావతి దంపతులు పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా క్షేత్రంలో వేంచేసి ఆలయాలలో శిద్దా రాఘవరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయకార్య నిర్వాహక







అధికారి ఆర్. శివ శంకర్ ఆలయ అర్చకులు, వేమా శ్రీహరి తదితరులు శిద్దా రాఘవరావు దంపతులను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటం బహుకరించారు.

## ఆర్యవైశ్య నాయకులతో ఎమ్మెల్యే దామచర్ల ఆత్మీయ సమావేశం

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు నగరంలోని శాసనసభ్యులు నివాసం నందు తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్య నాయకులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు జనార్ధన్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ గెలిచిన తరువాత మీ అందరికి సరిగ్గా కలవలేకపోయాను, అందరితో ఒక్కసారి మాట్లాడాలని మీ అందరిని ఇలా కలవడం జరుగుతుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీకు ఇచ్చిన హామీలు ఖచ్చితంగా నెరవేరుస్తాను. మీకు ఎటువంటి సమస్యలు ఉన్నా రండి మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటాను అని వారికి హామీఇవ్వడం జరిగింది. ఒంగోలు నగర అభివృద్ధికి మీ అందరూ సహకరించాలని వారిని కోరడం జరిగింది. రాబోవు రోజుల్లో ఒంగోలు నగరం పెద్దగా విస్తరిస్తున్న సందర్భంగా ప్రధాన రోడ్లు చిన్న చిన్నవి వళ్ళ ప్రధాన సమస్య ఉంది. కాబట్టి మీ అందరూ సహకరిస్తే మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



వ్యాధి గ్రస్త విద్యార్థి కి చేయూత చీమకుర్తి గవర్నమెంట్ హై స్కూల్ 199394, 10 వ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం గ్రోత్ సెంటర్ నందు గల వెంకట శ్రీ బాలాజీ గ్రానైట్ ఫ్యాక్టరీ లో పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. పారిశ్రామిక వేత్త, ఆ బ్యాచ్ సభ్యులు శిద్దా బాలాజీ అధ్యక్షతన నిర్వహింపబడిన ఈ సమావేశలో పూర్వ విద్యార్థులు పాల్గొని తమ చిన్న నాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతీ సంవత్సరం ఒక సమావేశం నిర్వహించాలని, ప్రతీ సమావేశం లో ఒక సేవా కార్యక్రమం వుండాలని నిర్ణయించారు. అందులో భాగంగానే మిత్రులందరి భాగస్వామ్యం తో 85,000రూపాయలు సేకరించి తాళ్లూరు మండలం, మాధవరం గ్రామంలో 9 వ తరగతి చదువుతున్న కోడిమేల రవి ప్రకాష్ అనే విద్యార్థి స్పైనల్ మాస్క్యులర్ ఆట్రోఫీ అనే కండరాల క్షీణత వ్యాధితో బాధ పడుతూ స్వతహా గా కదలలేని స్థితికి చేరుకుని, తనంతట తాను స్కూల్ కి వెళ్లలేక పోతున్న పరిస్థితి ని కొంత మేర నివారరించడానికి ఎలక్ట్రిక్ వీల్ చైర్ ను అందజేశారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ దాతలందరికీ కృతజ్ఞతలు తెలియజేశాడు. అతని తండ్రి వెంకట్ రావు మాట్లాడుతూ ఎలక్ట్రిక్ చైర్ సహాయం తో తన బిడ్డ తల్లి దండ్రుల మీద ఆధారపడే పరిస్థితి కొంత మేర తగ్గుతుందని స్వతహా గా పాఠశాల కు వెళ్లి రాగలడు అని, ఆర్థిక సమస్య లతో సతమతమై పోతున్న వారి కుటుంబానికి ఈ చేయూత తమకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని సంతోషం వ్యక్త పరిచాడు. తమ ఇద్దరి బిడ్డలు ఈ వ్యాధి తో రోజు రోజుకు క్షీణించి పోతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశాడు. సేవా కార్యక్రమం అనంతరం మిత్రులందరికీ శిద్దా బాలాజీ గారు జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. మాడపాకుల రాజా, బి. మధు గార్లు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. రవిచంద్ర, ఏడుకొండలు, ముత్యాల ప్రసాద్, బొడ్డు ఆంజనేయులు, చలువాది శ్రీను, పమిడి మర్రి శ్యాం సుందర్, వనిపెంట సుబ్బారెడ్డి, పోకూరి రామ కృష్ణ,రెడ్డి, దొంతు మాధవి, నూనె పావని, లలిత, కోదాటి శివ, జ్యోతి, మహాలక్ష్మి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## అధిష్టానానికి తలనొప్పిగా మారిన యర్రగొండపాలెం టీడీపీ పంచాయతీ

**పెద్దదోర్నాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం నియోజకవర్గంలో టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు విస్మరించి ఒంటెద్దు పోకడకు తెర లేపాడని నియోజకవర్గంలో టీడీపీ రెండు గ్రూపులుగా చీలింది. ఇందులో గూడూరి ఎరిక్షన్‌బాబు వర్గం, సీనియర్ నాయకుడు డాక్టర్ మన్నే రవీంద్ర వర్గం అంటూ వై.పాలెం నియోజకవర్గంలో రెండు వర్గాలుగా చీలిపోయాయి. దీంతో అధిష్టానానికి యర్రగొండపాలెం పంచాయతీ తలనొప్పిగా మారింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికి పార్టీ కోసం కష్టపడ్డ నాయకులను, కార్యకర్తలను గూడూరి ఎరిక్షన్‌బాబు దగ్గరకు తీయకుండా విస్మరించాడని తాము ప్రతిపక్ష పాత్ర పోషించాల్సి వస్తుందని ఆవేదన రవీంద్ర వర్గం నాయకులు, కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆగ్రహించిన టీడీపీ కార్యకర్తలు, నాయకులు టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు నిర్వాకంపై అధిష్టానానికి ఫిర్యాదు చేయుటకు ఏకంగా టీడీపీ కేంద్ర కార్యాలయాన్ని ఎంచుకుని ఫిర్యాదు చేస్తున్నారు. రవీంద్ర వర్గం ఫిర్యాదు చేయబోయినప్పుడల్లా వారు టీడీపీ వారు కాదు వైసీపీ కార్యకర్తలు అని గూడూరి ఎరిక్షన్‌బాబు అంటుండడంపై డాక్టర్ మన్నే రవీంద్ర వర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలు మండిపడుతున్నారు. దీంతో నియోజకవర్గ కేంద్రమైన యర్రగొండపాలెం మండలం నుండే నాయకులు, కార్యకర్తలు 40 వాహనాలలో టీడీపీ కేంద్ర కార్యాలయం మంగళగిరికి వెళ్లి అధిష్టానానికి ఫిర్యాదు చేసి నాంది పలికారు. ఆ తర్వాత పెద్ద దోర్నాల మండలానికి చెందిన డాక్టర్ రవీంద్ర వర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూడా 40 వాహనాలతో మంగళగిరి కేంద్ర కార్యాలయానికి వెళ్లి మంత్రి ఆనం నారాయణరెడ్డి, టీడీపీ నాయకులు వర్ల రామయ్యలను ఆఫీసులో కలిసి తమ గోడును విన్నవించుకుని వినతిపత్రాలు అందజేశారు. శనివారం త్రిపురాంతకం మండలం నుండి కూడా నాయకులు, కార్యకర్తలు గూడూరి ఎరిక్షన్‌బాబు నిర్వాకంపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. ఈ పరిణామాలతో యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు వర్గంలో అలజడి మొదలైంది. తనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, లోకేష్‌బాబు ఆశీస్సులు ఉన్నాయని, తనపై ఎవరు ఫిర్యాదు చేయుటకు వెళ్లిన, వారి ఫిర్యాదును అధిష్టానం పట్టించుకోదని గూడూరి ఎరిక్షన్‌బాబు తనకు అనుకూలంగా ముందుగా తీయించుకున్న ఒక వీడియోను గ్రూపులో ఫార్వర్డ్ చేస్తూ మేకపోతు గాంభీర్యం చూపిస్తున్నాడని ఇక్కడ నాయకులు చర్చించుకుంటున్నారు. ఏదీ ఏమైనప్పటికి గూడూరి ఎరిక్షన్‌బాబు, డాక్టర్ మన్నే రవీంద్ర ఇరు వర్గాలు ఇబ్బందులు పడుతున్నాయనే వాస్తవం. యర్రగొండపాలెం నియోజకవర్గం ఎస్సీ నియోజకవర్గమైనందున ఎమ్మెల్యేగా గెలవాల్సింది గూడూరి ఎరిక్షన్‌బాబు అని, డాక్టర్ మన్నే రవీంద్ర కాదని అది గ్రహించుకుని గూడూరి ఎరిక్షన్‌బాబే నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పోయి రాబోయే కాలంలో ఎన్నికల్లో నిలబడాలని సామాన్యులు సూచిస్తున్నారు. ఇప్పటికైనా గూడూరి ఎరిక్షన్‌బాబు ఒంటెద్దు పోకడతో వ్యవహరించే తీరును మార్చుకోకపోతే అధిష్టాన నిర్ణయాలు ఖచ్చితంగా ఉంటాయని పలువురు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా అధిష్టానం వేగుల ద్వారా ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జ్‌ల పనితీరు సర్వే ద్వారా తెలుసుకుంటుందని సమాచారం. ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జ్‌లు ప్రజలకు చేరువుగా ఉన్నారా.. దూరంగా ఉన్నారా వంటి విషయాలు తెలుసుకునేందుకు వేగులవారిని రంగంలోకి ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జ్‌లు పనితీరుపై అభిప్రాయసేకరణ కూడాచేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సర్వేతో యర్రగొండపాలెం నియోజకవర్గంలో 2025 సంక్రాంతి తర్వాత పెను మార్పులు, చేర్పులు జరిగే అవకాశాలు కూడా ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో చీలిన టీడీపీ రెండు వర్గాలకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటారని ఆశిద్దాం.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## సొసైటీ ఎన్నికలపై ఎమ్మెల్యే దామచర్ల సమీక్షా

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



ఒంగోలు నియోజకవర్గంలో రాబోయే (పిఎసిఎస్) ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీ ఎన్నికల గురించి శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ గారి ఆధ్వర్యంలో ఒంగోలు నియోజకవర్గాల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. త్వరలో ముగ్గురు సభ్యులతో అన్ని పిఎసిఎస్ సెంటర్‌లకు జరగబోయే నామినేటెడ్ కమిటిలకు సంబంధించి కరవాది, సర్వేరెడ్డిపాలెం, లింగంగుంట, కొత్తపట్నం సొసైటీ పరిధిలోని నాయకులతో సమావేశం నిర్వహించి ఎంపిక ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని నాయుకులను కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నడం జరిగినది.

## సముద్ర తీరప్రాంత

# గ్రామాల్లో బెల్టు షాపుల వేలం..!

- కటారిపాలెంలో బెల్టుషాపు ఐదు లక్షల రూపాయలకు పాట
- బెల్టు షాపు ద్వారా రోజుకి లక్షలు దండుకుంటున్న నిర్వాహకులు
- ఎమ్మార్పీరేటు కంటే 30రూపాయలు అదనం
- బెల్టు షాపుల నిర్వహణలో కుమ్మక్కైన ఎక్సైజ్ అధికారులు
- ఎక్సైజ్ అధికారుల దాడుల వెనక దాక్కొని ఉన్న డబ్బుల దంపుడు
- పందిళ్లపల్లి వైన్ షాపు సిండికేట్ కనుసన్నల్లో వేలం పాటలు
- తీరప్రాంత గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం
- బెల్టు షాపులు మామూలు ఇస్తే సరే లేదంటే జైలుకే






**చీరాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

చీరాల నియోజకవర్గంలోని సముద్ర తీర ప్రాంత గ్రామాల్లో బెల్టు షాపుల దందా జోరుగా కొనసాగుతుంది. గ్రామాల్లో వేలం పాటలు ఏర్పాటు చేసి మరి బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. తీర ప్రాంత గ్రామాల్లో రాత్రింబవళ్లు బెల్టు షాపులు నిర్వహణ కొనసాగుతూ ఉంది నిబంధనలకు విరుద్దంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. క్యాటర్‌పై 30 రూపాయలు ఆఫ్ మందుపై రూ.60రూపాయలు ఫుల్ మందుపై రూ.120లు, బీరుపై రూ.40లు అదనంగా వసూళ్లు చేస్తున్నారు. వైన్స్ షాపుల్లో ఉండే ప్రతి ఒక్క బ్రాండ్ మద్యం బెల్టు షాపుల్లో ఉండటం గమనార్హం. ఒక మాటల్లో చెప్పాలంటే సంబంధిత ఎక్సైజ్ అధికారులు పోలీసులు కేవలం నాటుసార స్థావరాలపై దృష్టి పెట్టడంతో పరోక్షంగా బెల్టు షాపుల నిర్వాహకులను పెంచి పోషిస్తున్నట్లు అవుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సముద్ర తీర గ్రామాల్లో బెల్టు షాపులు వేలం:**

చీరాల నియోజకవర్గ సముద్ర తీర ప్రాంత గ్రామాలైన కటారివారిపాలెం, పొట్టి సుబ్బాయిపాలెం, రామచంద్రాపురం, రామాపురం వాడరేవు గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించుకునేందుకు బెల్టు షాపు నిర్వాహకులు వేలం పాటలు పెట్టి మరి వైన్ షాపుల వారిని ఆహ్వానిస్తున్నారు. పందిళ్లపల్లి పరిధిలో ఉన్న వైన్ షాపు సిండికేట్ వ్యాపారులు, కటారిపాలెం గ్రామంలో బెల్టు షాపు నిర్వహించుకునేందుకు ఐదు లక్షల రూపాయలు వేలంపాట పాడు కొని మరి బెల్టు షాపులు నిర్వహిస్తున్నారంటే తీర ప్రాంతంలో బెల్టు షాపుల నిర్వహణ ఏ విధంగా ఉందో అర్థమవుతుంది. వైన్ షాపు, బార్ షాపుల్లో దొరికే ఖరీదైన మద్యంతో సహా ఇక్కడ బెల్టు షాపుల్లో లభ్యమవుతాయి. అయితే క్వాటర్‌పై రూ.30నుండి రూ.50ల వరకు అదనంగా చెల్లించి తీసుకోవాల్సిందే. ఇలా వేలంపాట పడు కొని నిర్వహిస్తున్న బెల్టు షాపు రోజుకి సగటున లక్ష రూపాయల వరకు అమ్మకాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఇదే జోరుతో రామాపురం, పొట్టేసుబ్బయిపాలెం, రామచంద్రపురం గ్రామంలో కూడా వేలంపాట మొదలైంది. అయితే ఈ వేలం పాట వ్యవహారం లో ఎక్సైజ్ అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తుంది.

**తీర ప్రాంత గ్రామాల్లో ఎనీ టైం బెల్టు షాపులు ఓపెన్:**

చీరాల టౌన్ పరిసర ప్రాంతాల్లో రాత్రి సమయంలో ఎక్కడా మద్యం దొరకదు కానీ మండల కేంద్రాలలో, గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా సమద్ర తీర ప్రాంతాల గ్రామాల్లో ఏ మధ్య రాత్రి అయినా బెల్టు షాపు తలుపులు తడితే చాలు ఏటీఎం లాగా కావాల్సిన మద్యం ప్రత్యక్షమవుతుంది. ధర ఎంతైనా పర్వాలేదు అన్నట్లు మద్యం ప్రియుల వ్యవహారం ఉంది. ఏదీ ఏమైనా గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపుల నిర్వహణతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్న పరిస్థితి ఉంది. అసాంఘిక కార్యకలాపాలు జరగడానికి క్రైమ్ రేటు పెరగడానికి ఎంతో అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు.

**వైన్ షాపులకు అనుబంధంగా బెల్టు షాపులు:**

మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుండటంతో వైన్ షాపుల ఒక్కో వైన్ షాపు పరిధిలో కనీసం 20 చొప్పున బెల్టు షాపులు అనుబంధంగా పనిచేస్తున్నాయంటే అతిశయోక్తి కాదు తమ టార్గెట్లు చేరుకునేందుకు బెల్టు సాపులను ఏర్పాటు చేయిస్తూ అక్రమంగా మద్య అమ్మకాలు సాగించేలా వైన్ షాపు నిర్వాహులే ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వైన్ షాపుల నుంచి ఎమ్మార్పీ ధరలను కొనుగోలు చేస్తున్న బెల్టు షాపుల నిర్వహకులు ఒక్కో క్వార్టర్‌పై రూ.20నుండి రూ.50లు అదనంగా వసూళ్లు చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు.

**బెల్టు షాపు నిర్వాహకులతో కుమ్మక్కైన ఎక్సైజ్ అధికారులు:**

సముద్ర తీర ప్రాంత గ్రామాలలో బెల్టు షాపులు వేలంపాట ఏర్పాటు చేసి అమ్మకాలు జరుపుతున్న ఎక్సైజ్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడని పరిస్థితి చీరాల నియోజకవర్గంలో ఉంది. ప్రతి బెల్టు షాపు నుండి రూ.5వేల వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దానికి తగినట్టే వారు వ్యవహారిస్తున్న తీరు అలానే ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు చెప్పినట్లు నడుచుకుంటే వ్యాపారం సాఫీగా సాగుతుంది. లేదంటే జైలుకి పంపించుటమే అనే వార్తలు వెల్లువెత్తుతున్నాయి. చీరాలలో జరుగుతున్న బెల్టు షాపుల తంతుపై జిల్లా అధికారులు కలుగజేసుకుని బెల్టు షాపుల మాఫియాలపై చర్య తీసుకోవాలని చీరాల ప్రజలు కోరుతున్నారు.

## హ్యాపీ న్యూ ఇయర్ గ్రీటింగ్స్ అంటూ మెసేజ్.. క్లిక్ చేశారో..

**ఒంగోలు, ప్రభాతవార్త**

డిసెంబర్ 31నుంచి జనవరి మొదటి వారం వరకు గ్రీటింగ్‌ల పేరుతో వాట్సప్ మెసేజ్‌లు, మెయిల్స్‌ను సైబర్ కేటుగాళ్లు పంపే అవకాశం ఉందని పోలీసులు చెప్తున్నారు. స్నేహితులు, కుటుంబ సభ్యులకు మీ పేరుతో న్యూఇయర్ గ్రీటింగ్ కార్డులు పంపాలనుకుంటే ఈ లింక్‌ను క్లిక్ చేయాలంటూ మెసేజ్‌లు పంపే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. నూతన సంవత్సరవేళ సైబర్ మోసాలకు పాల్పడే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికే ప్రజలను అనేక





రకాలుగా బురిటికొట్టించారని, న్యూఇయర్ సందర్భంగా కొత్త తరహా మోసాలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని చెప్తున్నారు. గ్రీటింగ్ కార్డుల పేరుతో నేరాలు జరిగే ప్రమాదం ఉన్నందున ప్రజలు దీనిపై అవగాహన పెంచుకోవాలని సూచిస్తున్నారు. డిసెంబర్ 31నుంచి జనవరి మొదటి వారం వరకు గ్రీటింగ్ కార్డు పేరుతో వాట్సప్ మెసేజ్‌లు, మెయిల్స్‌ను సైబర్ కేటుగాళ్లు పంపే అవకాశం ఉందని పోలీసులు చెప్తున్నారు. స్నేహితులు, కుటుంబ సభ్యులకు మీ పేరుతో న్యూఇయర్ గ్రీటింగ్ కార్డులు పంపాలనుకుంటే ఈ లింకును క్లిక్ చేయాలంటూ మెసేజ్‌లు పంపే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. సైబర్ కేటుగాళ్లు పంపే అలాంటి లింకులపై ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయవద్దని సూచిస్తున్నారు. అలాంటి సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్తున్నారు. ఆ లింకులపై నొక్కితే ఏపీకే ఫైల్‌రకం మాల్వేర్‌తో మీ ఫోన్ లేదా ల్యాప్‌టాప్‌లు హ్యాక్ చేస్తారని హెచ్చరిస్తున్నారు. ఒక వేళ మీ ఫోన్ హ్యాక్ అయితే దాని యాక్సెస్ సైబర్ కేటుగాళ్ల చేతుల్లోకి వెళ్తుందని చెప్తున్నారు. దీంతో మొబైల్ డేటా, ఫొటో, వీడియో, గ్యాలరీలు, కాంటాక్ట్ నెంబర్లు వంటివి దొంగిలిస్తారని హెచ్చరిస్తున్నారు. మీ బ్యాంకు ఖాతా వివరాలు సైతం వారికి గుప్పిట్లోకి వెళ్తాయని దీంతో మీరు ఆర్థిక మోసానికి గురయ్యే ప్రమాదం ఉందని చెప్తున్నారు. కాబట్టి హ్యాపీ న్యూఇయర్ గ్రీటింగ్ లింకులపై ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయవద్దని హెచ్చరిస్తున్నారు.

## టీడీపీ శ్రేణులకు చంద్రబాబు శుభవార్త

### - ఒకేసారి 10వేల పదవులు..?

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఏపీ సీఎం చంద్రబాబునాయుడు కొత్త ఏడాది కూటమి పార్టీ నేతలకు అదిరిపోయే శుభవార్త చెప్పనున్నారు. 2025లో ఆరంభంలోనే నామినేటెడ్ పదవులు కేటాయించేందుకు సన్నాహాలు ప్రారంభించారు. సహకార సంస్థలు, మార్కెట్ కమిటీ పదవులను జనవరిలో భర్తి చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు ఈ మేరకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 10వేల పదవులు కేటాయించనుండగా వ్యవసాయ, సహకార సంఘాల ఎలక్షన్ లోపే నామినేటెడ్ పదవుల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో 2300 వ్యవసాయ సహకార సొసైటీలు ఉండగా ఒక్కో దానికి చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నామినేటెడ్ చేస్తారు. దీంతో మొత్తం 6800 మందికి అవకాశం లభించనుండగా రిజర్వేషన్లు లేకపోయినా స్థానిక పరిస్థితులను పరిగణలోకి తీసుకుని సామాజిక న్యాయం పాటించాలని భావిస్తున్నారటా. జిల్లాలో ఎమ్మెల్యేలు ఇచ్చిన ప్రతిపాదనలు పరిశీలించి పదవులు అప్పగించే బాధ్యతలు మంత్రులకు ఇవ్వనున్నారంటా. ఆదివారం నాడు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆధ్వర్యంలో వ్యవసాయ సహకార సొసైటీలకు సంబంధించి నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సొసైటీకి నామినేటెడ్ చేసేందుకు పేర్లు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. ఇక రెండో దశలో జిల్లా సహకార బ్యాంకులు జిల్లా మార్కెట్ సంస్థలకు ముగ్గురు సభ్యుల పాలకవర్గాలను నియమిస్తారు. ఆ తరువాత రాష్ట్ర సహకార బ్యాంకు పాలకమండలిని ఎంపిక చేసి నామినేటెడ్ చేస్తారు. ఇదిలా ఉంటే పదవులు ఆశిస్తున్న నేతలు ఇప్పటికే కసరత్తులు అన్ని నియోజకవర్గాల్లో మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. సహకార సంస్థల్లో వ్యవసాయేతర సంఘాల పదవులు కూడా భర్తి చేసే యోచనలో ప్రభుత్వం ఉంది. ఇక మత్స్యకార సొసైటీల్లో నామినేటెడ్ పాలకవర్గాలను నియమించే పనిని సహకార శాఖ మొదలు పెట్టింది. వీటిని జనవరిలోనే భర్తి చేసే అవకాశం ఉండగా గొర్రెల పెంపకం దారుల సొసైటీల పాలకవర్గాలు నియామకంపై ప్రతిపాదనలు సేకరిస్తున్నారు. రెండేళ్ల కాలపరిమితిలో నామినేటెడ్ పాలకవర్గాలను నియమించాల్సి ఉండగా రాష్ట్రంలో 222 మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ఒక్కో కమిటీలో చైర్మన్ సహ 15 మంది సభ్యులను నియమించనుండగా ఈ కమిటీల చైర్మన్ పదవుల్లో సగం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రిజర్వు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఏదీ ఏమైనా జనవరి కొత్త సంవత్సరంలో జిల్లా సహకార పరపతి సంఘాలకుమార్కెట్ కమిటీలకు పలు సొసైటీలకు డైరక్టర్లు, చైర్మన్‌లు, నియమించడం తధ్యమని భావిస్తున్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతర కృషి

- ఎస్పీ ఏఆర్ దామోదర్
- వార్షిక నివేదిక విడుదల చేసిన ఎస్పీ

**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీసు వార్షిక నివేదిక 2024 విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గడిచిన ఆరు నెలల్లో 440 దొంగతనాలు జరిగాయని, 581 మంది మిస్సింగ్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. గత ఆరు నెలలో 440 దొంగతనాలు జరగ్గా కోటి 70 లక్షలు చోరీకి గురికాగా రూ.1.40 లక్షలు రికవరి చేసినట్లు తెలిపారు. 80 శాతం రికవరి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. 220 మోటారు బైక్‌లు చోరీ జరిగినట్లు ఫిర్యాదులు రాగా వాటిలో 110 కేసులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. రాగితీగలకు సంబంధించిన 91 కేసుల్లో 56 కేసుల్లో నిందితులను అరెస్టు చేశామన్నారు. 2024 ఇప్పటి వరకు 581 మిస్సింగ్ కేసులు నమోదయ్యాయని వాటిలో 22 మంది బాలలు, 114 మంది బాలికలు, 139 మంది పురుషులు, 306 మంది మహిళలు ఉన్నారని అన్నారు. ఈ కేసుల్లో 478 కేసులను ట్రేస్‌అవుట్ చేసినట్లు తెలిపారు. 18



మంది బాలలు, 104 మంది బాలికలు, 104 మంది పురుషులు, 250 మంది మహిళలను ట్రేస్‌అవుట్ చేసినట్లు ఆయన తెలిపారు. 2024 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల్లో మెరుగైన ఫలితాలు సాధించినట్లు ఆయన తెలిపారు. 2024 సంవత్సరంలో 358 ప్రమాదాల్లో 375 మంది మృతి చెందారని 484 ప్రమాదాలకు గాను 858 మంది గాయపడ్డారని ఆయన తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 6.72 శాతం మరణాలు తగ్గాయని అన్నారు. డ్రంక్ అండ్ డ్రవ్ కింద 4160 కేసులు నమోదు కాగా వారి జరిమానాలు 58,56,250 విధించినట్లు, ట్రాఫిక్‌కు సంబంధించి 1లక్షా 14వేల 770 కేసులకు గాను రూ.2,45,35,823 జరిమాన విధించినట్లు తెలిపారు. బహిరంగ మద్యం తాగుతున్న 13963 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. మహిళలపై మొత్తం 807 కేసులు నమోదయ్యాయని అన్నారు. వాటిలో 20 అత్యాచార కేసులు, 697 వేదింపుల కేసులు, 90 ఫోక్సో కేసులు, నమోదైనట్లు చెప్పారు. ఇంతక ముందుతో పోలిస్తే 22.84 శాతం తగ్గుదల నమోదైనట్లు చెప్పారు. గంజాయి విక్రయాలు సరఫరాకు సంబంధించి 28 మంది గంజాయి కేసులు నమోదు కాగా 123 మందిని అరెస్టు చేసి వారి నుంచి 289.896కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి పోలీసు స్టేషన్‌కు ఒక డ్రోన్ సమకూర్చడానికి తగిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రెండు నెలల్లోనే జిల్లాలో 5వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాల నియంత్రణకు సాంకేతికతను ఉపయోగించినట్లు తెలిపారు. రానున్న కొత్త ఏడాది జిల్లాలో నేరరహితంగా తీర్చిదిద్దేందుకు కొత్త పోలీసింగ్ శ్రీకారం చుట్టనున్నట్లు ఎస్పీ దామోదర్ తెలిపారు. ప్రతి కేసును క్వాలీటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శకంగా చేధించాలన్నారు. ఫోక్సో కేసుల్లో త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేస్తామన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను సేకరించి జవాదుదారిగా ఉండాలన్నారు.

ఓవర్ త్రిబుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనం నడపడం వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కే.నాగేశ్వరరావు, డీఎస్పీలు రాయపాటి శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, నాగరాజు, మహేశ్వరరావు, రాఘవేంద్ర, ఐటీ కోర్ సీఐ సూర్యనారాయణ, డీసీఆర్‌పీ సీఐ దేవప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## బీజేపి పార్టీ అద్దంకి టౌన్ అధ్యక్షునిగా షేక్ కాలేషాబాబు



**అద్దంకి, డిసెంబరు 29 ,ప్రభాతవార్త**
బాపట్ల బీజేపి పార్టీ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి యడ్లపల్లి స్వరూపారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లాలో 34మండలాల్లో ప్రథమంగా అద్దంకి టౌన్ అధ్యక్షుని ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలలో అద్దంకి టౌన్ అధ్యక్షునిగా షేక్ కాలేషాబాబును జిల్లా ఎన్నికల అధికారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, జిల్లా ఎన్నికల సహాయకార్త రావిపల్లి జగన్నాధ శాస్త్రి, బాపట్ల జిల్లా సహ ఇన్చార్జి బండారుపల్లి హేమంత్ కుమార్, రాష్ట్ర ఆర్టిజన్ సెల్ కన్వీనర్ కొండముది బంగారుబాబు, జిల్లా జనరల్ సెక్రటరీ మండవ రామకృష్ణ, అద్దంకి మండల కన్వీనర్ ఎంఎల్ సుబ్రమణ్యం, అద్దంకి రూరల్ మండల ఆర్.ఓ కొల్లి కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, అద్దంకి కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు సాతులూరి భావనారాయణ, బీజేపి పార్టీ జిల్లా నాయకులు కార్యవర్గ సభ్యులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవిత్తులకు పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మల విఖ్యాత సాహిత్య పురస్కారం ప్రధానం



**అద్దంకి, డిసెంబరు 29 ,ప్రభాతవార్త**
తెలుగు వేదకవి, సినీ గేయ రచయిత, ప్రముఖ కవి, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావుకు పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మల విఖ్యాత సాహిత్య పురస్కారం ప్రధానం జనవరి 5 తేదిన ఉదయం 10గంటలకు అద్దంకి వాసవీ కన్యకా పరమేశ్వరీ కళ్యాణ మండపంలో జరుగునని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు వేదకవి, సినీ గేయ రచయిత, ప్రముఖ కవి మరియు పండితులైన జొన్నవిత్తుల రామలింగేశ్వరరావుకు పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మల సాహిత్య పురస్కారం –2025ప్రధానం చేయనున్నట్లు పుట్టంరాజు ట్రస్టు అధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యనారాయణ రచించిన వ్యాస మంజూష పుస్తకాన్ని మంత్రి వర్యులు మాన్యశ్రీ గొట్టిపాటి రవికుమార్ ఆవిష్కరించనున్నట్లు వారణాసి రఘురామశర్మ వెల్లడించారు. కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ యు.దేవపాలన, నిమ్మరాజు నాగేశ్వరరావు, చిన్ని మురళీ కృష్ణ, చప్పిడి వీరయ్య, చుండూరి మురళీ సుధాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడ్డ వ్యక్తి మృతి



**బల్లికురవ, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
ఆగిన గ్రానైట్ లారీన వెనుక వైపు నుండి ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో శనివారం రాత్రి తీవ్రంగా గాయపడ్డ వివేకానందరెడ్డి(30) గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. గత పది సంవత్సరాలుగా స్థానికంగా ఉన్న ఒక గ్రానైట్ క్వారీలో పని చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. వివేకానంద రెడ్డి స్వస్థలం అనంతపురం కాగా అవివాహితుడు. ప్రమాదం జరిగిన తర్వాత గంటకు పైగా రక్తం కారుతూ వివేకానంద రెడ్డి మృత్యువుతో పోరాడాడు. రహదారి మార్జిన్లకు సైతం దించకుండా మొరాయించిన లారీని రోడ్డుపైనే ఆపటం, అదే సమయంలో ఎదురుగా వస్తున్న మరో లారీని తప్పించుకునే క్రమంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న వెంకటేష్ లారీ కిందకు పోవడం, వీరు ఇరువురు ఒకరు సంఘటన స్థలంలో మరొకరు వైద్యశాలలో మృత్యు కౌగిలి చేరటం క్షణాల్లో జరిగిపోయింది. 108 వాహనం అందుబాటులో లేకపోవడం, మార్టూరు నుండి వచ్చే 108 వాహనం గోతుల రోడ్డులో గంటకు రావడం, తీవ్ర గాయాల పాలైన వ్యక్తికి ప్రథమ చికిత్స అందించడంలో జాప్యం జరగడంతో చికిత్స పొందుతూనే గుంటూరు వైద్యశాలలో మరణించాడు. ఎస్సై జీవీ చౌదరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పాటలలో విజేతలకు బహుమతులు



**చిన్నగంజాం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా సండే స్కూల్ పిల్లలకు నిర్వహించిన పాటల కార్యక్రమంలో విజేతలకు డిప్యూటీ తహశీల్దార్ మేడికొండ స్రవంతి రూ.2వేలు విలువ గల బహుమతులను సమకూర్చగా ఆ బహుమతులను స్రవంతి తల్లి రూతమ్మ చేతుల మీదుగా సండే స్కూల్ పిల్లలకు అందజేశారు. చిన్నగంజాం అంబేద్కర్ నగర్లో మేకల పద్మారావు సతీమణి శాంతకుమారి జ్ఞాపకార్థంగా సండే స్కూల్ పిల్లలకు ఏర్పాటు చేసిన ఆతిధ్యం కార్యక్రమంలో ఈ బహుమతులను అందజేశారు.

# యువత క్రీడల్లో రాణించాలి


### – టీడీపి గ్రామ పార్టీ అధ్యక్షులు యలనాటి చిన్న కోటయ్య



**హనుమంతునిపాడు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు యలనాటి చిన్న కోటయ్య అన్నారు. క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా కనిగిరి, మార్కాపురం నియోజకవర్గ స్థాయిలో యుఎస్పీ లెవల్ హంటర్స్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ఉమ్మనపల్లి గ్రామంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆదేశానుసారం ఆ గ్రామ పార్టీ అధ్యక్షులు యలనాటి చిన్న కోటయ్య ముఖ్య అతిధులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి దోహదపడతాయని గెలుపోటములు సహజమని క్రీడాకారులు స్నేహభావంతో మెలగాలని వారు అన్నారు. టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి యలనాటి చిన్న కోటయ్య రూ.20వేలు, రెండో బహుమతి పులెం బాలయ్య రూ.15వేలు అందజేయడం జరుగుతుందని టోర్నమెంట్ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చలికినీటి రాజేష్, యలనాటి బలరాం తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్వోలకు బయోమెట్రిక్ అదర్ ఆప్షన్ కల్పించాలి

### – జిల్లా వీఆర్వోల సంఘం అధ్యక్షులు వైపి రంగయ్య



**గిద్దలూరు, డిసెంబర్ 29 ,ప్రభాతవార్త**
వీఆర్వోలకు బయోమెట్రిక్ అదర్ ఆప్షన్ కల్పించాలని ప్రకాశం జిల్లా వీఆర్వోల సంఘం అధ్యక్షులు వైపి రంగయ్య కోరారు. విజయవాడలో రాష్ట్ర విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రేడ్ 1, గ్రేడ్ 2 వీఆర్వోలకు డిడిఓగా తహశీల్దార్‌ను నియమించాలని, అర్హులైన వీఆర్వోలకు ఖాళీగా ఉన్న సీనియర్ అసిస్టెంట్ పోస్టులకు వన్‌టైం సెటిల్మెంట్ ద్వారా భర్తీ చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఖాళీ ఉన్న వీఆర్ఏ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, గత మూడు సంవత్సరాలుగా బూత్ లెవల్ అధికారులుగా (బిఎల్ఓ) విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు గౌరవ వేతనం అందడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ప్రధాన ఎన్నికల అధికారిని, మరియు ఆర్థికమంత్రి వారి దృష్టికి పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. మన సంఘం చేసిన నిరంతర కృషితో 2021 డిసెంబర్ నుండి మార్చి నెల 2024 వరకు పెండింగ్‌లో ఉన్న బూత్ స్థాయి అధికారుల బిఎల్ఓల రెమ్యునరేషన్ సుమారు 63 కోట్లు బడ్జెట్ విడుదల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖలో ఆమోదం పొందియున్నదని తెలిపారు. అతి త్వరలోనే అన్ని జిల్లాల కలెక్టర్లకు బడ్జెట్ కేటాయిస్తూ సిఈఓ, ఎన్నికల కమీషన్ నుండి ఉత్తర్వులు విడుదల చేయడం జరుగుతుందన్నారు. గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం సమస్యలపై నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ అధికారులు మరియు ప్రకాశం జిల్లా నుండి జిల్లా అధ్యక్షులు వైపి రంగయ్య, జిల్లా కార్యదర్శి ఆదిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అరిగెల వెంకట రామయ్య, రాష్ట్ర కార్యవర్గసభ్యులు రవికుమార్, బెంజిమెన్, నల్లమేకల నాగేంద్రుడు, తదితర వీఆర్వోలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించిన అన్నా కృష్ణచైతన్య



**పెద్దారవీడు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు నూతన సంవత్సర 2025 డైరీని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య ఆదివారం ఆవిష్కరించారు. అలాగే రాబోవు కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రంగనాయకులు, కళాశాల ఏఓ బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జేవి అనీల్ కుమార్, కె రాముడు, కె కిశోర్ బాబు, ప్రసన్న మురళి, జే రమణారెడ్డి, ఏ అమృతవల్లి, పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్‌విఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారీ స్థావరాలపై పోలీసుల దాడి – 600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



**పెద్దారవీడు, డిసెంబర్ 29 ,ప్రభాతవార్త**
మండలంలోని అటవీ ప్రాంతాలలో ఆదివారం ప్రకాశం జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్, సూచన మేరకు నాటుసారా కాచే స్థావరాల, అక్రమ మద్యం విక్రయిస్తున్న స్థావరాలపై ప్రకాశం పోలీసుల బృందాలు మద్యం అక్రమంగా నిల్వ విక్రేతలు, రవాణా దారులపై బారీ దాడులు చేపట్టాయి. ఈ నేపధ్యంలో అటవీ ప్రాంతంలోని నాటు సారా స్థావరాలపై అధికారులు ఆకస్మిక దాడులు చేయగా పెద్దారవీడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండంచెర్ల అడవుల్లో 600లీటర్ల పులియబెట్టిన బెల్లం ఊటను ధ్వంసం చేశారు.

## మృతుడి సమాచారం తెలుపగలరు – ఎస్సై రవీంద్రారెడ్డి



**బేస్తవారిపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
బేస్తవారిపేట మండల పరిధిలోని పందిళ్ళపల్లి టోల్ ప్లాజా సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పల్సర్ బైక్‌పై ప్రయాణిసునతన్న యువకుడు సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. మృతుడి కుడిభాగం ఛాతిమీద గురవయ్య అనే పేరు పచ్చబొట్టు వేసుకుని ఉన్నాడు. మృతుడి వివరాలు ఎవరైనా గుర్తిస్తే వెంటనే బేస్తవారిపేట పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్సై రవీంద్రారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారున. ఎవరైనా ఇతన్ని గుర్తిస్తే వెంటనే బేస్తవారిపేట ఎస్సై 9121102189 ఫోన్ నెంబరుకు సమాచారం అందించాలని ఆయన అన్నారు.

# నివాళులర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల



**బేస్తవారిపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త**
మండలంలోని ఒందుట్ల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన సూర రంగమ్మ మృతదేహాన్ని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదివారం సందర్శించి నివాళులర్పించారు. ఈసందర్భంగా సూరా రంగమ్మ భౌతిక కాయానికి ఆయనపూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుమారుడు సూరా నారాయణ రెడ్డిని పరామర్శించి తన ప్రగాఢసానుభూతిని తెలియజేశారు.ఆయనవెంట స్థానిక టిడిపి నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## టీడీపి నాయకుని మృతికి నివాళులర్పించిన మంత్రి స్వామి



**పొన్నలూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
సింగర్‌బొట్లపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు గుండాల లక్ష్మీకాంతరెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం నాడు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి లక్ష్మీకాంత్‌రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం వెల్లటూరు మాజీ సర్పంచ్ మలినేని రామయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో మంగపతి వారిపాలెం వెళ్లి రామయ్యను పరామర్శించారు. కార్యక్రమంలో మంత్రి స్వామి వెంట మాజీ ఎంపీపీ కొండగ్రుంట, పొన్నలూరు, చెరుకూరు నీటి సంఘం అధ్యక్షులు మండవ ప్రసాద్, నల్లూరి తిరుపతినాయుడు, తెలుగుదేశం నాయకులు పిల్లి వెంకటనారాయణరెడ్డి, మండవ మురళి, గుండాల రమణారెడ్డి, కూరపాటి రాఘవరెడ్డి, దొందేటి మధు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లుని పరామర్శించిన మాజీ మంత్రి ఆదిమూలపు, మాదాసి



**పొన్నలూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న పొన్నలూరు మండలం వెంకుపాలెం మాజీ సర్పంచ్, మాజీ మండల కన్వీనర్ ముండ్లమూరి వెంకటేశ్వర్లుని ఆదివారం ఆసుపత్రికి వెళ్లి మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, మాదాసి వెంకయ్యలు పరామర్శించారు.

## జర్నలిస్టులందరికి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి


### – ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ



**మార్కాపురం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు కోరారు. ఆదివారం మార్కాపురం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టులపై ఇచ్చిన జీవోలను తొలగించి జర్నలిస్టులందరికి అక్రిడేషన్ కార్డులను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు .కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా ఉండటం అభినందనీయమని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమంతో పాటు సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చొరువ తీసుకుని దీర్ఘకాలంగా ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలన్నారు. సీఎంఓ కార్యాలయంలో జర్నలిస్టులకు సమాచారం అందించేందుకు అందుబాటులో ఎవరు ఉండటం లేదని సమాచారం కోసం ప్రెస్ ప్రతినిధిని ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టు మృతి చెందితే వారి కుటుంబ సభ్యులైన భార్యకు వితంతు పెన్షన్ కింద రూ.10వేలు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమ నిధికి నిధులను మంజూరు చేయాలని, జర్నలిస్టుల హౌస్ సైట్స్ పక్రియను వెంటనే అమలు చేయాలని, జర్నలిస్టులపై వరుసగా జరుగుతున్న దాడులకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బాజీవలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన ఆర్‌అండ్‌బి రహదారి

### – అధ్వాన్న స్థితికి చేరుకుని మరింత ప్రమాదకరంగా మారిన చంద్రపాలెం ఎన్నెస్పీ కాలువ వంతెన రహదారి







**సంతనూతలపాడు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
ఆర్‌అండ్‌బి రహదారి భాగా దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. ఒంగోలు– కర్నూలు రహదారి ఎండ్లూరు డొంక వద్ద గల వంతెన రోడ్డు, చంద్రపాలెం ఎన్నెస్పీ కాలువ వంతెన ఆర్‌అండ్‌బి రహదారి భాగా దెబ్బతిని మరింత ప్రమాదకరంగా మారింది. ఇరుకైన ఎన్నెస్పీ కాలువ వంతెన రహదారి గుండా ఒక పక్క కొండపి, మరొక పక్క ప్రక్క సంతనూతలపాడు కేంద్రాలకు వెళ్లేందుకు ఒక్క లారీ గాని, బస్సు మాత్రమే ఒక దాని వెంట ఒకటి పట్టగలదు. ఇరుకైన రహదారిలో ఒక వాహనం వెళ్తుంటే మార్జిన్లో మోటారు సైకిల్ కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఈ వంతెన రహదారి మరింత అధ్వాన్న స్థితికి చేరుకొని ప్రమాదకరంగా మారింది. ఒంగోలు–కర్నూలు రహదారి ఎండ్లూరు డొంక వద్ద గల ఆర్‌అండ్‌బి రహదారి భాగా దెబ్బతిని ప్రమాదకర స్థితికి చేరుకుంది. సంతనూతలపాడు వడ్డెరపాలెం నుండి చంద్రపాలెం, కొండపి తదితర కేంద్రాలకు వెళ్లే ఆర్‌అండ్‌బి రహదారి పలు ప్రాంతాల్లో గుంతలమయంగా మారింది. ఇకనైనా ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన ఆయా రహదారులకు మరమ్మత్తులు నిర్వహించి ప్రమాదాల నుండి వాహనదారులను విముక్తి కలిగించాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

## పట్టణ బిజేపి అధ్యక్షులుగా ఉదయ్ శంకర్ రెండవ సారి ఎన్నిక



**గిద్దలూరు, డిసెంబర్ 29 ,ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణ బిజేపి అధ్యక్షులుగా పోటీచేసిన కొప్పుల నరసింహులుపై భారీ మెజార్టీతో అప్పిశెట్టి ఉదయ్ శంకర్ గెలుపొందారు. ఈ ఎన్నికలలో ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా రెడ్డి మల్లారెడ్డి వ్యవహరించారు. ఈ ఎన్నికలలో పట్టణ బూత్ కమిటీల అధ్యక్షులు వారి మెజారిటీ అపిశెట్టి ఉదయ్ శంకర్‌కు లభించడంతో ఎన్నికల అధికారి రెడ్డి మల్లారెడ్డి అపిశెట్టి ఉదయ్ శంకర్ గెలుపొందినట్లు ప్రకటించారు. దీంతో గిద్దలూరు పట్టణ బిజేపి అధ్యక్షులుగా అప్పిశెట్టి ఉదయ్ శంకర్ రెండవ పర్యాయం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజేపి ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా బిజేపి అధికార ప్రతినిధి డాక్టర్ జేవి నారాయణ, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలిషఫీ, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టెమల్ల పుల్లయ్య, ఎస్సిమోర్చ ఇన్చార్జి బండారి జయప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వరరావు, పట్టణ మైనార్టీ అధ్యక్షులు డి నజీర్, సీనియర్ నాయకులు మారుతీ ప్రసాద్, సీనియర్ నాయకులు రాచర్ల కాసులు, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి బాదుళ్ళ, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్‌సిఆర్‌పిఎస్ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణం నరవ రోడ్డులోని నారాయణ విద్యా సంస్థల ప్రాంగాణంలో ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం కార్యదర్శి మరియు ఏపి ఇన్చార్జి డాక్టర్ అందె శ్యామ్ అధ్యక్షతన ఆదివారం జరిగిన ఏఐఎస్‌సిఆర్‌పిఎస్ (ఆల్ ఇండియా షెడ్యూల్ కాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఆంధ్రప్రదేశ్) డైరీ ప్రారంభత్సవ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై నూతన డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌సిఆర్‌పిఎస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ యామ సంజయ్, జిల్లా ప్రెసిడెంట్ ఎం శ్రీనివాసులు, గిద్దలూరు 11వ వార్డు కౌన్సిలర్ లొక్కు రమేష్, టిడిపి రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి గోనా చెన్నకేశవులు, గిద్దలూరు నియోజకవర్గ టిడిపి ఎస్సీసెల్ ప్రెసిడెంట్ గుర్రం దానియేలు, పట్టణ ప్రధాన కార్యదర్శి పందిటి రజినీబాబు, టిడిపి రాచర్ల ఎస్సీసెల్ ప్రెసిడెంట్ తలపాటి దివాకర్, రాచర్ల ప్రెసిడెంట్ సలగల రాములమ్మ, ఆకవీడు ప్రెసిడెంట్ తలపాటి దేవదానం, మహర్షి, రాష్ట్ర ట్రెజరరీ సురేష్, ఆర్గనైజ్ సెక్రటరీ కె సుబ్బారావు, మరియు గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శాణేషావలి, పట్టణ కౌన్సిలర్లు బూనబోయిన చంద్రశేఖర్, బిల్లా రమేష్, సీనియర్ నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య, రాచర్ల మండలపార్టీ అధ్యక్షులు కటికె యోగానంద్, మండల ఎంఈఓ కావడి వెంకటేశ్వర్లు, గిద్దలూరు మండల ఎంపిడిఓ జక్కుల చెన్నారావు, హౌసింగ్ ఏఈ విజయకుమారి, రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు, రాచర్ల మండల ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి, రాచర్ల మండల ఎంఈఓ గిరిధర్ శర్మ, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు డాక్టర్ పిచ్చయ్యను సన్మానించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, డిసెంబర్ 29 ,ప్రభాతవార్త**
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు గిద్దలూరు మండలంలోని పొదలకుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్యను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసి ముఖ్యమంత్రి చేతులు మీదుగా అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్యను అభినందించి శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పిచ్చయ్య సేవలు ప్రశంసనీయమని, పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు. విద్యాపరమైన సేవలను కొనసాగించి మరిన్ని అవార్డులను పొందాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యా అవార్డు ఈ ప్రాంతవాసికి రావడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ ఛైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



**గిద్దలూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యాదవ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువావేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి చేతుల మీదుగా యాదవ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన మొర్రి పిచ్చయ్యను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి శాలువాతో సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయితీ ఛైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, ఓబిలిబోయిన వెంకటయ్య, బూనబోయిన చంద్రశేఖర్, బోనేని వెంకటేశ్వర్లు, దేమా శ్రీరాములు, మరియు యాదవ్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు చల్లా రవికాంత్, పసుపుల చక్రపాణి, కొత్తకోట పోలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కొండపిలో టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్

**కొండపి, డిసెంబర్ 29 ప్రభాతవార్త**
కొండపిలో నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ సందర్భంగా కొండపి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు, కొండపి మండల రెవెన్యూ కార్యాలయం మరియు హైస్కూల్ దాత స్వర్గీయ బూదవాటి సోమయ్య నాయుడు జ్ఞాపకార్థంతో కొండపి నియోజకవర్గ స్థాయి టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేస్తున్నట్లు దామచర్ల సత్య యూత్ నాయకులు నేతి రమికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్ ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి సందర్భంగా జనవరి 2వ తేదీ కొండపిలోని హైస్కూల్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.50వేలు, రెండవ బహుమతి రూ.30వేలు, మూడవ బహుమతి రూ.15వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రత్యేక బహుమతులుగా బెస్ట్ బ్యాట్స్‌మెన్‌కు రూ.5వేలు, బెస్ట్ బౌలర్‌కు రూ.5వేలు, బెస్ట్ ఫీల్డర్‌కు రూ.5వేలు, మ్యాన్‌ఆఫ్‌ది సిరీస్‌కు రూ.5వేలు కూడా ఇవ్వడం జరుగుతుందని యువ నాయకులు తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.500లు చెల్లించి ముందుగా జట్టు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎంట్రీ ఫీజుకు చివరి తేదీ 2024 డిసెంబర్ 30వ తేదీ సాయంత్రం 5గంటల వరకు ఉంటుందని తెలిపారు. ప్రతి మ్యాచ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహించబడుతుందన్నారు. ప్రతి మ్యాచ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కలదని, ఎవరి కిట్టు వారే తెచ్చుకోవాలని, ఒక టీమ్‌లో ఆడిన వ్యక్తి ఇంకొక జట్టులో ఆడరాదని, బాలు కమిటీ వారి వద్దనే కొనాలని, తుది నిర్ణయం కమిటీ వారిదేనని అన్నారు.వివరాలకు దేపూరి ప్రసన్నాంజనేయులు 8499907863,ప్రసన్న 6304771466,శ్రీను 8008050734 వినయ్ 9866170781 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# పాదచారుని ఢీకొన్న బైక్.. ముగ్గురికి గాయాలు



**మద్దిపాడు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
మద్దిపాడు మండల పోలీసు స్టేషన్ పరిధిలో కాలినడకన రహదారి దాటుతున్న వ్యక్తిని ద్విచక్ర వాహనం ఢీకొని పలువురికి గాయాలైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. కలకత్తాకు చెందిన వ్యక్తి గ్రోత్ సెంటర్ నందు కార్మికునిగా పని చేస్తున్నాడు. ఆదివారం తన మిత్రులతో కలిసి ద్విచక్ర వాహనం మీద గ్రోత్ సెంటర్ నుంచి ఒంగోలుకు బయలుదేరాడు. మార్గమధ్యలో వెల్లంపల్లి రాగానే కాలినడకన రోడ్డును దాటుతున్న దొడ్డవరం గ్రామానికి చెందిన పాలప శంకర్‌ను ఢీకొన్నాడు. ఈ ఘటనలో ద్విచక్రం మీద ఉన్న ఇద్దరికి, పాదచారునికి రక్త గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం వారిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక



**మర్రిపూడి, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
ఆర్యవైశ్య సంఘం మర్రిపూడి మండల నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం స్థానిక కళ్యాణ మండపంలో జరిపినట్లు ఆ సంఘం ప్రకాశం జిల్లా ఎన్నికల అధికారి ముప్పల శ్రీనివాసులు పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షులుగా అలవల నరసింహారావు, అధ్యక్షులుగా నేరెళ్ల శ్రీనివాసరావు, సెక్రటరీగా పాదర్తి శ్రీనివాసరావు, కోశాధికారిగా కంచర్ల వెంకట నారాయణలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఒగ్గు వెంకటరామయ్య పర్యవేక్షణ అధికారిగా వ్యవహరించారు. కార్యవర్గ సభ్యులుగా జూటూరి నరసింహారావు, మేడ నరసింహారావు, వందవాసి శ్రీనివాసరావు, తాతా సురేష్, రేరెళ్ల కిషోర్, పైడిమర్రి మల్లిఖార్జునరావు, నేరెళ్ల శ్రీను, నీలిశెట్టి మాల్యాద్రి, కలువ రామలింగేశ్వరరావు, నేరెళ్ల ఏడుకొండలు, నేరెళ్ల సురేష్, అలవల నాగేశ్వరరావు, ఎంవీ గిరిశేఖర్, బొగ్గవరపు వేణు, పువ్వాడ వెంకటేశ్వర్లు, నేరెళ్ల చైతన్య, అలవల హరిప్రసాద్, సురేష్ కుమార్, కలువ హనుమంతరావు, కలువ నరేష్, అచ్యుత ప్రసాద్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని మాజీ అధ్యక్షుడు జూటూరి నరసింహారావు అభినందించారు.

# యుటిఎఫ్ స్వర్ణోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల





**మార్కాపురం రూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ఆదివారం జరిగిన మార్కాపురం పట్టణ, మండల, తర్లుపాడు మండలాల యుటిఎఫ్ స్వర్ణోత్సవాలలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయులను పలు రకాలుగా కష్టాలు పెట్టి అన్ని రకాలుగా వేధింపులకు గురిచేశారని పేర్కొన్నారు. చివరకు జీతభత్యాలు కూడా ఒకటో తేదీ ఇవ్వకుండా ప్రభుత్వ ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టారని గుర్తు చేశారు. చివరికి వైసిపి ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్గా మార్చారని కనీస అభివృద్ధి పనులకు కూడా నిధులు లేకుండా చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి విదేశాల నుండి పెట్టుబడులు ఆకర్షిస్తున్నారని త్వరలోనే రాష్ట్రం గాడిన పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా యుటిఎఫ్ గొడుగు క్రిందే దాదాపు మెజారిటీ ఉపాధ్యా సంఘాలు చేరాయని ముఖ్యంగా యుటిఎఫ్ మీద ఉపాధ్యాయుల్లో ఉన్న నమ్మకానికి ఇది ప్రతీక అని అన్నారు. ముఖ్యంగా ఇంత వెనుకబడిన ఈ ప్రాంతం నుండి ఐఏఎస్, ఐపిఎస్, గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన లైబ్రరీ అందుబాటులో లేదని ఈ మధ్య ఉపాధ్యాయ సంఘాలు కలిసినప్పుడు ఒక పెద్ద లైబ్రరీ అవసరం ఎంతో ఉందని చర్చించామని త్వరలోనే దాన్ని కార్యాచరణ దిశగా తీసుకువెళతానని తన సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు 16,500 ప్రభుత్వ ఉపాధ్యాయుల ఎంపికను త్వరలోనే పూర్తి చేస్తామని తద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించవచ్చని అన్నారు. యుటిఎఫ్ అడుగుతున్న డిమాండ్లు న్యాయబద్ధమైనవని త్వరలోనే దాని సహకారం కొరకు తనవంతు కృషిచేస్తానని అన్నారు. త్వరలోనే కొంతమంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి ప్రోత్సాహకాలు తన స్వంత నిధులతో ఇస్తానని అన్నారు. ఇప్పటికైనా గత వైసిపి పాలనకు ఇప్పటి తెలుగుదేశం ప్రభుత్వ పాలనకు బేరీజు వేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు గౌరవ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డిని సత్కరించారు. అదే విధంగా శాసనసభ్యులు నారాయణ రెడ్డి యుటిఎఫ్ నాయకులను సత్కరించి మెమొంటోలను అందజేశారు.

# తెలుగు బాప్టిస్టు చర్చిలో నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన సంఘ పెద్దలు




**పెద్దదోర్నాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల ఏబీఎం పాలెం తెలుగు బాప్టిస్టు చర్చిలో 2025 సంవత్సరపు నూతన క్యాలెండర్ను ఆదివారం జరిగిన కార్యక్రమం లో చర్చి సంఘ సెక్రటరీ డోలు దేవదానం పెద్దలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు జడి లక్ష్మయ్య, పాస్టర్ కృపాకర్, సంఘ పెద్దలు ఎలకపాటి పెద్ద లక్ష్మయ్య, కటికల వెంకటయ్య, కటికల రత్నాకర్, కొమ్ముల దేవసహాయం, కటికల యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# పాతకు వీడ్కోలు పలికి కొత్తకు స్వాగతం పలుకుదాం

## – 2025 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ సభలో ఎంఈఓ కోటేశ్వరరావు



**రాచర్ల, డిసెంబర్ 29 ,ప్రభాతవార్త**

పాతకు వీడ్కోలు పలికి కొత్తకు స్వాగతం పలుకుదామని రాచర్ల మండల విద్యాశాఖ అధికారి అల్లూరి కోటేశ్వరరావు అన్నారు. ఆల్ ఇండియా షెడ్యూల్డ్ అండ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యామా సంజయ్ మరియు వారి బృందం గిద్దలూరు పట్టణంలోని నారాయణ ప్రైవేటు పాఠశాల ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన 2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖపాతొక రోత – కొత్తక వింత" అనే సామెత మనం వింటున్నామని అదే విధంగా మన జీవితంలో కూడా పాత తీసివేసి కొత్తను చేర్చుకోవాలని ఆయన అన్నారు. కొత్త ఒక వింత–పాత ఒక రోత విసిగి వేసారిన పాతకు వీడ్కోలు అందాలు చిందించే కొత్తకు స్వాగతం పలుకుదామని అన్నారు. సవాళ్ళను అధిగమించే స్థితి స్థాపకత మార్పును స్వీకరించే మనో నిబ్బరత రేపటి ప్రగతికై ఊహించే ఆశావాదాన్ని అందించాలని నూతన సంవత్సర శుభాకాంక్షలు అందిద్దామని అన్నారు. క్యాలెండర్ రోజుకు ఒక బాక్స్ వారానికి ఒక కాలం నెలకు ఒక పేజీ కొత్త సంవత్సరానికి ఒక క్యాలెండర్ కాలగమనములో గడిచిపోతున్న రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు వీటన్నింటినీ గుర్తుచేసుకుంటూ చేయవలసిన కార్యక్రమాల ప్రణాళికలు చేయమని క్యాలెండర్ చెబుతుందన్నారు. ఇక డైరీ విషయానికొస్తే ఇది ఒక పెద్ద ప్రణాళిక అని ఇందులో ఇయర్ ప్లానర్ (సంవత్సరానికి), మంత్లీ ప్లానర్ (నెలకు), డే ప్లానర్ (రోజుకు) ఉంటాయని ఏ గంటలో ఏమి చేయాలో తెలుపుతాయన్నారు. డైరీలో వ్రాయడం కాదు మనం రాసుకున్నవి జరిగేలా విజయం సాధించేలా ప్రయత్నిద్దాం అని తెలిపారు. కొందరు కాలాన్ని తమ చేతిలోకి తీసుకుంటారని వివిధ రంగాలలో విజయాన్ని సాధిస్తారని తెలిపారు. కొందరిని కాలం తమ చేతుల్లోకి తీసుకుంటుందని కీలుబొమ్మలా ఆడిస్తుందని అందుకే డైరీకి మనం చెబుదాం డియర్ ఐ ఆల్వేస్ రిమెంబర్ యు అని ఈ మొదటి అక్షరాలన్నింటినీ కలిపితే డైరీ అవుతుందన్నారు. కాల గమనాన్ని తెలుపుతుందని ప్రగతిబాటను నడుపుతున్న జీవన గమనంలో దారి చూపనికి డైరీ ఉపయోగపడుతుందన్నారు. పుస్తకం హస్తభూషణం నాడు సెల్ఫోన్ హస్తభూషణం అవుతుండగా నేడు డైరీ హస్తభూషణం కావాలని కోరుకుంటున్నాను ఈనాడు అని ఆయన అన్నారు. కాబట్టి డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ ముఖ్య ఉద్దేశ్యాలను, వాటి ఆవశ్యకతను, ప్రాముఖ్యతను ప్రతిఒక్కరు తెలుసుకోవాలని ఆయన కోరారు. తన ప్రసంగంతోపాటు కవిత వాణితో ఆయన సభికులందరినీ అలరించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన కమిటీ సభ్యులను, కార్యక్రమానికి విచ్చేసిన ప్రజా ప్రతినిధులను, అధికారులను, అనధికారులను, ప్రతిఒక్కరికి ఆయన అభినందనలు తెలియజేశారు.

# కేసుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

## – రూరల్ సిఐ రామకోటయ్య



**రాచర్ల, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

కేసుల పరిష్కారంలో జాప్యం చేయొద్దని గిద్దలూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకోటయ్య అన్నారు. రాచర్ల పోలీస్ స్టేషన్ను ఆదివారం ఆయన తనిఖీ చేశారు. పరిష్కారమైన కేసుల వివరాలు, పెండింగ్లో ఉన్న కేసుల వివరాల గురించి స్థానిక ఎస్సై కోటేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి కేసుల పూర్వపరాల గురించి ఆరాతీశారు. ఎప్పటి కేసులు అప్పుడు పరిష్కరించాలని పెండింగ్లో ఉంచొద్దని సిబ్బందికి సూచించారు. కేసులు పెండింగ్లో లేకపోవడం రికార్డులు సక్రమంగాఉండడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని, సమయపాలన పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని, స్టేషన్కు వచ్చే బాధితులపట్ల బాధ్యతగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ మరియు పరిసర ప్రాంతాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

# రోడ్డుకు మరమ్మతులు చేయండి



**గిద్దలూరు రూరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త**

గిద్దలూరు మండలంలోని కొంగలవీడు గ్రామంలో మురికినీరు ప్రధాన రహదారిపైకి రావడంతో రహదారిపై రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆ గ్రామం గుండా నిత్యం గిద్దలూరుకు వాహనదారులు రాకపోకలను సాగిస్తుంటారు. రహదారిపై మురికినీరు చేరి రోడ్డు గుంటలమయంగా మారింది. ఆ రహదారి గుండా 5గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం గిద్దలూరుకు ప్రయాణాలు కొనసాగిస్తూ ఉంటారు. రహదారిపై గుంటలు ఏర్పడడంతో వాహనదారులు గుంటలను తప్పించబోయి ప్రమాదాల బారిన పడే అవకాశముంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిపై ఏర్పడిన గుంటలకు మరమ్మతులు చేయించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని 5గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# 5న ఏపీ రైతు సంఘం జిల్లా సమితి విస్తృత సమావేశం

**కొనకనమిట్ల, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

ఏపీ రైతు సంఘం జిల్లా సమితి సమావేశం ఈనెల 5వ తేదీ ఉదయం 10గంటలకు ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్లో జరుగుతుందని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే.వీరారెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ హాజరవుతారని కావున సమితి సభ్యులు ముఖ్య కార్యకర్తలు సమావేశానికి హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# హెల్మెట్ బరువు కాకూడదు బాధ్యత కావాలి

## – డీఎస్పీ నాగరాజు





**మార్కాపురం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

ప్రమాద సమయంలో కాపాడే హెల్మెట్ బరువు కాకూడదని బాధ్యత కావాలని మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజు అన్నారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు మార్కాపురం టౌన్ పోలీసు స్టేషన్ ప్రాంగణంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి, పాత్రికేయులకు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ నాగరాజు మాట్లాడుతూ పోలీసులు, పాత్రికేయులు తోబుట్టువు లాంటి వాళ్ళుఅని, ఏ సంఘటన జరిగిన ప్రప్రధమంగా సంఘటన స్థలానికి చేరేది ఈ ఇరువురేనని పోలీసు, పాత్రికేయ వృత్తి ధర్మాన్ని ఆయన వివరించారు. సీఐ పి.సుబ్బారావు మాట్లాడుతూ బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న పాత్రికేయులు సమాజంలో మూల స్తంభం లాంటి వాళ్ళని ఉన్నారు. జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నిత్యం కళ్లారా చూస్తున్న మనం హెల్మెట్ వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ముందుగా మనం హెల్మెట్ వాడాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ప్రతి వాహన చోదకుడు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలని కొత్త సంవత్సరం నుండి హెల్మెట్ వినియోగించకుంటే ప్రభుత్వం విధించే జరిమానాలు అధికంగా ఉంటాయని ప్రభుత్వ విధానాలు చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్క్లబ్ అధ్యక్షుడు మోహన్రెడ్డి, పట్టణ రూరల్ ఎస్సైలు సైదుబాబు, డాక్టర్ రాజమోహన్రావు, అంకమరావు, ట్రాఫిక్ ఎస్సై అహరున్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్రెడ్డిలను సత్కరించిన

## వైసీపీ నూతన జిల్లా మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, చెంచిరెడ్డి దంపతులు



**సంతనూతలపాడు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

జిల్లా వైసీపీ మహిళా విభాగం నూతన అధ్యక్షురాలుగా నియమితులైన సంతనూతలపాడు మండల జడ్పీటీసీ దుంపా రవణమ్మ, సంతనూతలపాడు మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి దంపతులు ఆదివారం చీమకుర్తిలో జిల్లా వైసీపీ అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. తనకు ఈ పదవిని కేటాయించేందుకు నడుం బిగించిన బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్రెడ్డిలకు నూతన జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు దుంపా రవణమ్మ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్మోహన్రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున తదితరులకు చెంచిరెడ్డి, రమణమ్మ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిండికేట్ రైతు సొసైటీ మాజీ అధ్యక్షులు దుంపా యల్లమందారెడ్డి, చీమకుర్తి పట్టణ వైసీపీ అధ్యక్షుడు కే.శేఖర్రెడ్డి, వైసీపీ నాయకులు తన్నీరు మోహన్రావు, వల్లపు శ్రీను, కుంచాల లక్ష్మణ్, తన్నీరు ఏడుకొండలు, షేక్ హుస్సేన్, నల్లగట్ల రాజబాబు, రామాంజనేయులు, తన్నీరు సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్పై అనుచిత వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని అవమాన పరిచినట్లే

## – వ్యకాసం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు



**సంతనూతలపాడు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకుని 75 సంవత్సరాలు పూర్తయి అంబేద్కర్ని గుర్తు చేసుకునే సందర్భంలో పార్లమెంటులో అంబేద్కర్పై హోంమంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని అవమాన పరిచినట్లేనని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంతనూతలపాడు మండలంలోని ఎనికాపడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆదివారం రాత్రి జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమిత్ షాకు రాజ్యాంగం పట్ల ఉన్న అసలు నైజం బయటపడిందన్నారు. బీజేపీ ఆర్ఎస్ఎస్ దృష్టిలో భారతదేశానికి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలనే వారి ఆశలు రంగు బయటపడిందని అన్నారు. కుల వ్యవస్థ మూలాలున్న మనువాదాన్ని ముందుకు తీసుకురావడం అంటే కుల వ్యవస్థ కొనసాగించడమేనని మహిళలను అణిచివేసే సంప్రదాయాన్ని కొనసాగించడమేనని అన్నారు. భారత రాజ్యాంగ గొప్పతనాన్ని సాటి చెప్పాలని స్వాతంత్ర్య స్ఫూర్తితో లౌకిక వాదాన్ని మతసామరస్యాన్ని కాపాడుకుంటూ ముందుకు పోవాలని ఆ బాధ్యత ప్రజాస్వామ్య వాదులు దళిత బహుజన వర్గాలు అందరూ ఐక్యంగా ఉండి మనువాదాన్ని తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈదర సుబ్బారావు, కోయి అంజయ్య, కోయి సింగయ్య, ఎన్వీ నరసింహం, యు.రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ, సీపీఐ నాయకులు లక్ష్మీ నరసయ్య మృతి

## – పలువురు నాయకులు నివాళులు



**కొనకనమిట్ల, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

కొనకనమిట్లకు చెందిన మాజీ ఎంపీటీసీ, సీపీఐ నాయకులు పిల్లి లక్ష్మీ నరసయ్య(80) ఇటీవల అనారోగ్యానికి గురై శనివారం రాత్రి మృతి చెందారు. ఈయనకు ఇద్దరు కుమారులు ఇద్దరు కూతుర్లు, మనుమల్లు, మనుమరాళ్లు ఉన్నారు. సీపీఐ పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగారు. మాజీ ఎమ్మెల్యే సానికొమ్ము కాశిరెడ్డి పలువురు నాయకులతో కలిసి భూ పోరాటాలతో పాటు వివిధ సమస్యలపై నిర్వహించిన ఉద్యమాలలో పాల్గొన్నారు. ఈయన భౌతిక కాయాన్ని ఆదివారం ప్రకాశం జిల్లా సీఐటీయు కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రమేష్, జేవీవీ జిల్లా ఉపాధ్యక్షులు, అల్లినగరం ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, జేవీవీ సభ్యులు ఆంజనేయచౌదరి, ముతుకుమల్లి శ్రీనివాసరావు, సీపీఎం పొదిలి ఏరియా కన్వీనర్ పి.బాల నరసయ్య, పొదిలి తాలూకా ప్రెస్క్లబ్ ప్రధాన కార్యదర్శి నర్రా వెంకటేశ్వరరెడ్డి, రెడ్డెం తిరుపతిరెడ్డి, సీనియర్ పాత్రికేయులు ముల్లాబడే, అహమ్మద్ , మార్కాపురం నియోజకవర్గ సీపీఐ ఇన్ఛార్జీ అందే నారసయ్య, పొదిలి, కనిఇరి మండల కార్యదర్శులు రత్నం, జీపీ రామారావు, నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, సురవరపు వెలుగొండారెడ్డి, సీహెచ్ సిద్ధయ్య, రాష్ట్ర ఎంపీటీసీల సంఘం మాజీ అధ్యక్షులు వీవీ రమణారెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి వాగుమడుగు మాజీ జడ్పీటీసీ మంచికల చిన్న కోటేశ్వరరావు, గుంటూరు జిల్లా యుటీఎఫ్ ప్రధాన కార్యదర్శి మిరియాల కళాధర్, రైల్వే టీసీ రమేష్, ప్రభుత్వ న్యాయవాది, వినియోగదారుల రక్షణ సమితి అధ్యక్షులు ధర్నాసి రామారావు, దళిత మహాసభజిల్లా ప్రధాన కార్యదర్శి డి.పెద్దన్న, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రదాన కార్యదర్శి పందిటి మోహన్, మండల వైకాపా మాజీఎస్సీ సెల్ అధ్యక్షులు పందిటి ఏసేబు, పొదిలి, కొనకనమిట్ల ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శులు మంచికల కోటేశ్వరరావు, తాళ్లూరి రామారావు, ఉన్న గురవాయపాలెం పశువైద్యాధికారి మంచికల మణిశేఖర్, దర్జీల సంఘం కొనకనమిట్ల మండల మాజీఅధ్యక్షులు పి.చిన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు.




# వృద్దులకు చీరలు, దుప్పట్లు పంపిణీ



**సీఎస్పురం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

దాతలు సమకూర్చిన చీరలు, దుప్పట్లను వృద్దులు ఉపయోగించుకోవాలని ప్రభుదాస్, గూడూరి వినోద్ కుమార్ అన్నారు. మండలకేంద్రమైన సీఎస్పురం కల్వరి కృపా ప్రార్ధనా మందిరం నందు ఆదివారం దాతలు సమకూర్చిన చీరలు, దుప్పట్లను ప్రభుదాస్, గూడూరి వినోద్ కుమార్లు వృద్దులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు , వృద్దులకు క్రైస్తవ సోదరులు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పడుచూరి ఏసేబు, గూడూరి సదానందం, జి.మధు, వృద్దులు పాల్గొన్నారు.

# గుంటి గంగా భవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**తాళ్లూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమరప్పాడులో ప్రముఖ పుణ్యక్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు, పి.విజయలక్ష్మి అమ్మవారి మూల విరాట్ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ఎన్.కామేశ్వర శర్మ అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు, పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి, జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. ముండ్లమూరు ఇన్ఛార్జ్ తహశీల్దార్ ఆర్.శ్రీకాంత్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో జి.వాసుబాబు, చైర్మన్ కొసనా గురుబ్రహ్మం, ఆర్ఏ కాటూరి ప్రసాద్, సిబ్బంది పర్యవేక్షించారు.

# హైందవ శంఖారావం కార్యక్రమం జయప్రదం చేయండి

## – హిందూ సంఘాల పిలుపు



**మార్కాపురం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలో జనవరి 5వ తేదీన విజయవాడ గన్నవరం విమానాశ్రయం సమీపంలో కేసరపల్లిలో జరగనున్న హైందవ శంఖారావం కార్యక్రమానికి వాడవాడన గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని హిందూ సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హైందవ శంఖారావం కార్యక్రమానికి మద్దతుగా పట్టణంలోని హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాల సంయుక్తంగా సన్నాహక బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో గల ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద నుండి ప్రారంభమై పట్టణ పురవీధుల్లో తిరిగి అనంతరం చెన్నకేశవస్వామి దేవస్థానం వద్ద ఈ యొక్క ర్యాలీ ముగిసింది. ఈ సందర్భంగా హిందూ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వాల చరనుండి దేవాలయాలను విడిపించడమే ముఖ్య లక్ష్యంగా, దేవాలయాలపై జరుగుతున్న దాడులు మిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో ఖండిస్తూ డిక్లరేషన్ను వివరించేందుకు లక్షలాది మందితో ఈ యొక్క హైందవ శంఖారావం కార్యక్రమం విజయవాడలో జరుగుతుందని, ఈ యొక్క కార్యక్రమానికి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసి హిందువుల ఐక్యతను తెలియజేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక రాష్ట్ర విభాగం అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, నగర గౌరవ అధ్యక్షులు రంగస్వామి గౌడ్, అధ్యక్షులు సాయి సుబ్బారావు, లక్ష్మణ్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు వీరారావు, ఆర్ఎస్ఎస్ ప్రముఖ అంజిరెడ్డి, చరణ్, గుంటక సుబ్బారెడ్డి, పీవీ కృష్ణారావు, దేవిశెట్టి చంద్రశేఖర్ పలు హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పవిత్ర ఖురాన్ కంఠస్థ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం



**మార్కాపురం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

యునైటెడ్ ఫోరం ఫర్ ఖురానిక్ స్టడీస్ అండ్ జమాఅతె ఇస్లామి హింద్ సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్త పదవ ఖుర్ ఆన్ కంఠస్థ పోటీల్లో భాగంగా ప్రకాశం జిల్లా క్వార్టర్ ఫైనల్ కార్యక్రమం మార్కాపురం చిన్న మసీదు ఆవరణలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనగా మొదటి బహుమతులు మొహమ్మద్, సాచబ్ షాహెదా, నఫీసా, ఫాతిమా, రుష్దాలతో పాటు 30 మంది విజేతలకు ముఖ్య అతిధులుగా ఏ 1 గ్లోబల్ విద్యాసంస్థల చైర్మన్ షంషీర్ అలీబేగ్, జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు అష్రఫ్ అలీ, పంచాయతీ రాజ్ ఏఈ మహబూబ్ భాషా, డాక్యుమెంట్ రైటర్ జహీర్ రాజ్ బహుమతులు అందజేశారు. ఏ1 గ్లోబల్ విద్యా సంస్థల చైర్మన్ షంషీర్ అలీబేగ్ మాట్లాడుతూ ఖురాన్ కంఠస్థ పోటీలు చిన్న పిల్లల్లో బాల్యం నుండే ఆధ్యాత్మిక విలువలు పెంపొందించడానికి ఇదొక సువర్ణ అవకాశం అని, సాంకేతిక పరికరాలైన మొబైల్ ఫోన్, ఇంటర్నెట్ల దుర్వినియోగం వలన నైతిక విలువల పతనమవుతున్న తరుణంలో పిల్లలో నైతికత చిన్న వయసు నుండే ఖుర్ ఆన్తో సంబంధం ఏర్పరిస్తే భవిష్యత్తులో ఒక గొప్ప ధార్మిక సమాజం ఉనికిలో వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జమా అతె ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు అష్రఫ్ అలీ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా జమా అతె ఇస్లామి హింద్ ఈ కార్యక్రమం నిర్వహిస్తోందిన దివ్య ఖుర్ ఆన్లో మానవుని అన్ని రంగాల్లో జీవన శైలి ఎలా ఉండాలో స్పష్టంగా తెలియజేయడం జరిగిందని, పవిత్ర ఖుర్ ఆన్ కేవలం ముస్లిం సమాజం కోసం మాత్రమే కాదని యావత్ మానవాళి కోసం అవతరించిందని తెలియజేశారు. న్యాయనిర్ణేతలుగా హాఫీజ్ హుస్నుజ్జమా, హాఫీజ్ అయూబ్, మౌల్వీ కాశీం, మౌల్వీ షాహిద్, హాఫీజ్ అబ్దుల్ రహమాన్, పాల్గొనగా జేఐహెచ్ పట్టణ అధ్యక్షులు సికిందర్ భాష, ఎస్ఐఓ పట్టణ ప్రెసిడెంట్ అరాఫత్, ఫక్రుద్దీన్, ఐవైఎం రాష్ట్ర కార్యదర్శి ఇస్మాయిల్, జిల్లా పట్టణ అధ్యక్షులు తలహా, రసూల్, జేఐహెచ్ కార్యకర్తలు రఫీ,మొహమ్మద్ఖాన్, న్యాయమతుల్లా,ఆయూబ్ ఖాన్, ఖాశీంభాష,సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీల పెంపు పాపం మీది కాదా


## – వైకాపా నేతల తీరుపై ఎమ్మెల్యే కందుల ఆగ్రహం



**మార్కాపురం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

రాష్ట్రంలో విధ్వంస పాలనను సాగించి విద్యుత్ ఛార్జీలను ఎడాపెడా పెంచిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. జవహర్ నగర్ కాలనీలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ ఛార్జీల పెంపు పాపం జగన్ ప్రభుత్వానిదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల కాలం గడవకముందే విద్యుత్ ఛార్జీలు పెంచారని వైసీపీ నేతలు రోడ్డు ఎక్కడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సరిదిద్దేందుకు, అప్పుల బొక్క సాలు నింపేందుకు వారాల పగ్గాలు పట్టిన ఆరు నెలల కాలం సరిపోయిందని, ఇందలో విద్యుత్ ఛార్జీల పెంపు వంకతో పోరుబాట అంటూ రోడ్డెక్కి నినదించడం సరైంది కాదని అన్నారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుని బ్రష్టు పట్టించిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు మిమ్మల్ని మీ నాయకుల్ని నమ్మే పరిస్థితిలో లేరని వైకాపా నేతల తీరుపై విమర్శలు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయే నాటికి మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రాన్ని విద్యుత్ రంగాన్ని కుదేలు చేసింది వైకాపా ప్రభుత్వమేనని అన్నారు. వైకాపా నేతలు చేసిన అవినీతి అరాచకాలు అన్ని బయటకు వస్తాయని ఏ ఒక్కరిని కూటమి ప్రభుత్వం వదిలిపెట్టేంది ఉండదని హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్రంలో పలువురు వైకాపా నేతలు ఆ పార్టీని వదిలి మరో పార్టీని ఆశ్రయిస్తున్నారని చివరికి మిగిలేది ఒక్కడేనని ఆ పార్టీ నేతపై ద్వితీయ శ్రేణి నాయకుల తీరుపై విమర్శలు చేశారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి, మండల అధ్యక్షులు జవాజీ రామానుజలారెడ్డి, సీనియర్ నాయకులు కనిగిరి బాల వెంకటరమణ, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ వైద్యుడి మృతికి సంతాపం



**సంతమాగులూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామానికి చెందిన పలక వెంకటేశ్వరరెడ్డి(50) అలియాస్ పల్లకి ఈ నెల 27న అకాల మరనం చెందారు. ఆయన కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. పరిస్థితి విషమించడంతో నరసరావుపేటలో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకటేశ్వరరెడ్డి గత 40 ఏళ్లుగా ఏల్చూరు గ్రామంలో ఆర్ఎంపీ వైద్యునిగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తన కుటుంబం నరసరావుపేటలో నివాసం ఉంటున్నప్పటికి తాను మాత్రం ఏల్చూరులోనే ఓ గదిలో అద్దెకు ఉంటూ రోగులకు వైద్యం అందించారు. నేటి వైద్య వృత్తిలో నాలుగురాళ్లు వెనకేసుకువెళ్తున్న తరుణంలో వెంకటేశ్వరరెడ్డి మాత్రం ఏనాడూ ఏవర్నీ ఫీజు పరంగా డిమాండ్ చేయలేదు. సేవా దృక్పథంతో ఎవరు ఎంత ఫీజు ఇచ్చినా తీసుకొని వైద్యం అందించేవారు. చివరి రోజుల్లో ఆరోగ్యం క్షీణిస్తున్న కూడా తన వృత్తి ధర్మాన్ని పాటిస్తూ సేవలను కొనసాగించారు. ఆయన మరణవార్త తెలుసుకున్న గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పలువురు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. సామాజిక మాధ్యమాల ద్వారా పల్లకికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## 30శాతం మధ్యంతర భృతి చెల్లించాలి

కనిగిరి, డిసెంబర్ 29, ప్రభాతవార్త




ప్రభుత్వం వెంటనే పీఆర్సీ కమీషన్ నియమించి 30 శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ఏపీజీఎల్ఐలోన్లు, క్లోజర్లు, పీఎఫ్‌లోన్లు, క్లోజరులు విడుదల చేయాలని ఏపీటీఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు వాకా జనార్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం కనిగిరి జోన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఏపీటీఎఫ్ కృషి చేస్తుందని అన్నారు. జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 117 జీవోను రద్దు చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్ కుమార్ మాట్లాడుతూ జనవరి 11వ తేదీ ఒంగోలులో జరగనున్న కామ్రేడ్ పరమేశ్వరరావు సంస్మరణ సభకు ఉపాధ్యాయులు ఎక్కువ మంది పాల్గొని జయప్రదం చేయాలన్నారు. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఇండ్ల ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరూ ఏపీటీఎఫ్ అధికార పత్రిక ఉపాధ్యాయ చందా దారులుగా చేరాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయులకు రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు చెల్లించాలని, సరెండర్ లీవులు వెంటనే చెల్లించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో ఆరు మండలాల ఏపీటీఎఫ్ నాయకులు హాజరత్‌రెడ్డి, తోట శ్రీనివాసులు, పాకల శ్రీనివాసులు, నజీర్ భాషా, మచ్చ ప్రసాద్, బీవీఎస్ ప్రసాద్, కే.రామ్‌మోహన్, హమ్మద్ ,బత్తుల రవీంద్ర, ఒంగోలు వెంటకేశ్వర్లు, జేఎస్ ఆనంద్‌బాబు, దండే శ్రీనివాసులు, కేవీ భ్కార్‌రెడ్డి, హరిబాబు, కేవీ సుబ్బయ్య, పెన్నా వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ, సీహెచ్ సుబ్రహ్మణ్యం, ఎన్వీ నారాయణ, ఎం.రాములు, కే.శేషు తదితరులు పాల్గొన్నారు.

## 2025 ఎస్‌టీయు నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, డిసెంబర్ 29, ప్రభాతవార్త




ఎస్టీయు 2025 నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ ఆదివారం అమరావతి మైదానంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయులకి ముందు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు సీనియర్ నాయకులు బి.వెంగల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నరసింహారెడ్డి, ఎస్టీయు కనిగిరి మండల శాఖ అధ్యక్షులు తుమ్మ వెంకటేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.ప్రసన్న ఆంజనేయులు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు దొడ్డ తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి ఎన్.శ్రీలత, మహిళా కార్యదర్శి సీహెచ్ విజయలక్ష్మి, ఎస్‌టీయు నాయకులు, ప్రభాకర్‌రెడ్డి, బాల సుబ్బారెడ్డి, గోపవరపు శ్రీనివాసరెడ్డి, కిషోర్, ఇన్నమూరి వెంకటేశ్వర్లు, అద్దంకి రంగనాయకులు, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, ఎస్.రమేష్, టి.గురవయ్య, షేక్ రాజా, వేంపాటి వెంకటరెడ్డి, దేవిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఇనకొల్లు వెంకటస్వామిరెడ్డి, మాలకొండస్వామి, వూట రామకృష్ణ, పి.మాలకొండయ్య, శ్రీనివాసులు, గాంధీ, జేసీ రమణారెడ్డి, చెంచురామిరెడ్డి, మోహన్‌రెడ్డి, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, పి.రమణారెడ్డి, ఇల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, చీమలమర్రి రవి, కొలికి శ్రీనివాసులు, ఆర్‌వీఎస్ ఆదినారాయణ, బచ్చలి మురళి, ఎస్.మురళి మోహన్‌రెడ్డి, పి.రమేష్‌బాబు, షేక్ ఫయాజ్, షేక్ కాశీం సాహెబ్, సానికొమ్ము రామారెడ్డి, సింగారెడ్డి, మార్తాల రమణారెడ్డి, మడతల రామకృష్ణారెడ్డి, ఆనాల సుబ్బారావు, బోయల వెంకటేశ్వర్లు, రాగిపిండి శ్రీహరి నారాయణరెడ్డి, బోయల వెంకటేశ్వర్లు, రాగిపిండి శ్రీహరి నారాయణరెడ్డి, పాలూరి రాజశేఖర్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన సాయిసత్సంగ కార్యక్రమం

కనిగిరి, డిసెంబర్ 29, ప్రభాతవార్త



షిర్డీ సాయి బాబా దేవస్థానం నందు శ్రీ సాయి సచ్చరిత్రపై సత్సంగ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి తత్వ ప్రచారకులు శ్రీ సాయి దాసు(శ్రీశైలం), శ్రీకర్లపూడి కృష్ణ(నెల్లూరు), శ్రీసాయి శ్రీనివాస్(నంద్యాల) పాల్గొని సాయి తత్వాన్ని గురించి ప్రసంగించారు. అనంతరం మాజీ మంత్రి వర్యులు ముక్కు కాశిరెడ్డి వక్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, వీసీ రామశాస్త్రి, టంగుటూరి గోవిందరావు, వాగిచర్ల వెంకటేశ్వర్లు, బొబ్బా ఓబుల్‌రెడ్డి, గంగిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పుస్తకాలు చదవడం అలవాటుగా మార్చుకోవాలి

టంగుటూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త



టంగుటూరు శాఖా గ్రంధాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం గ్రంధపాలకుడు గుమ్మడి వర్ధన్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంధపాలకుడు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంధాలయానికి వచ్చి పుస్తకాలు చదవడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## తైక్వాండోలో సత్తాచాటిన టంగుటూరి శ్రీచైతన్య స్కూల్ విద్యార్థి

టంగుటూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త



టంగుటూరులోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి(ఐనంపూడి కోటేశ్వరరావు మనువడు) కాకుటూరి జ్ఞాన్ అద్వైత్ ఢిల్లీలోని ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగిన 14,15వ తేదీల్లో జరిగిన నేషనల్ కరాటేలో గోల్డ్ మెడల్ మొదటి స్థానం సాధించిన విద్యార్థికి స్కూల్ యాజమాన్యం సన్మానించి అభినందనలు తెలిపారు. అలాగే తోటి విద్యార్థులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం విరాళం అందజేత

ముండ్లమూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త





ముండ్లమూరు మండలం వేముల ప్రాథమిక పాఠశాలలో పని చేస్తూ అకాల మరణం పొందిన పృధ్విసాయి లక్ష్మీ సంస్మరణ సభ ఆదివారం చీరాలలో వారి స్వగృహం వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం విరాళం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొంజేటి సురేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి గోగుల కోటేశ్వరరావు, ఫణిదం శ్రీనివాసరావు, ముద్దపాటి శ్రీనివాసరావు, శ్రీధరబాబు, గోపి, శివ వెంకటేశ్వర్లు, ఒగేటి శ్రీని వాసులు గూడపాటి కోటేశ్వరరావు, చీరాల, వేటపాలెం యూటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలకు నిబంధనలు పాటించాలి

వేటపాలెం, డిసెంబర్ 29, ప్రభాతవార్త




రాబోయే నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు ప్రజానీకానికి కొన్ని నిబంధనలు, సూచనలు ఇవ్వడం జరిగింది. వాటిలో ముఖ్యంగా సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు/ మ్యూజిక్, సిస్టంలు ఉపయోగించుట కొరకు తప్పనిసరిగా సంబంధిత పోలీసు అధికారి నుంచి ముందస్తు అనుమతి పొందాలని, ప్రజలు పబ్లిక్ ప్రదేశాలలో లిక్కర్ సేవించుట, పేకాట ఆడుట నిషేద్ధం వేడుక కార్యక్రమాలు నిర్వహించే వారు మ్యూజిక్ సిస్టమ్ రాత్రి 10గంటల తరువాత వాడరాదన్నారు. మద్యం తాగి వాహనం నడిపే వారిపై, మితిమీరిన వేగంతో వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడుతుందని, ఇందుకు గాను అన్ని కూడళ్ళలో ఆల్కో మీటర్లు ఉపయోగించి మద్యం తాగి వాహనాలు నడిపిన వారిని తనిఖీ చేయడం జరుగుతుందని, సంఘటనల్లో మద్యం తాగి డ్రైవ్ చేసిన వారి వాహనాన్ని సీజ్ చేయబడుతుందన్నారు. ఆకతాయి మితిమీరి ప్రవర్తించే యువతను, రోడ్డులపై చిందులు తొక్కే మందుబాబులను ఇష్టానుసారంగా వాహనాలను నడిపే వారిని చిత్రీకరించేందుకు వీడియో కెమెరాలు, డిజిటల్ కెమెరాలు ఉపయోగిస్తున్నామన్నారు. ప్రభుత్వ అనుమతి పొందిన బార్లు, క్లబ్‌లు ఇతర హోట లలో నిర్ణీత సమయం దాటి తెరిచి ఉంచితే వారిపై కఠిన చర్యలు తప్పవు అని, సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించే నిర్వాహకులు నిబందనలు ప్రకారం సరియైన సమయానికి కార్యక్రమాలు ముగించాలన్నారు. మహిళలు ఒంటరిగా జనావాసాలు లేని ప్రదేశాలకు వెళ్ళవద్దని సూచించారు.

## బహిరంగ మార్కెట్లో ఇతర రాష్ట్రాలకు చెందిన ఈడబ్ల్యూఎస్ సర్టిఫికేట్లు

*- ఉమ్మడి ప్రకాశంలో 3వేలు, ఉమ్మడి గుంటూరు జిల్లాలో 5 వేలు చొప్పున క్రయవిక్రయాలు*

*- చోద్యం చూస్తున్న అధికారులు*

ఒంగోలు, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ బోర్డును ప్రముఖ కార్పొరేట్ విద్యాసంస్థలు అయిన శ్రీ చైతన్య, నారాయణ, భాష్యం, కృష్ణవేణి, తదితర విద్యాసంస్థల యాజమాన్యాలు ఏ విధంగా అయితే శాషించాయో నేడు అమరావతి కేంద్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలిని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో ఉన్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో ఉన్న ఆంధ్రకేసరి యూనివర్సిటీలలో ఉన్న బీఎడ్ కళాశాలల యాజామాన్యాలు శాషిస్తున్నాయి. ఇది వినడానికి ఏదో అతీత శక్తిలాగానే ఉంటుంది ఇది అక్షరాల వాస్తవం అనేది కొంతమందికి మాత్రమే తెలుసు. ప్రభుత్వ విద్యాబోధన కళాశాలలో ప్రవేశాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల జారీ చేసిన దగ్గర నుండి అడ్మిషన్ల ర్యాటిఫికేషన్ వరకు రెండు జిల్లాల్లో ఉన్న బీఎడ్ కళాశాలల యాజమాన్యాలు ప్రతినిధులు చెప్పేదే వేదంగా మారింది. యాజమాన్యాల ప్రతినిధులు ఏమైన ప్రభుత్వ నిబంధనలు పాటిస్తారా అంటే అవి మాకు కాదండి ఆ నిబంధనలు కేవలం పేపర్ల మీద అడిగిన వాళ్ళకు, అధికారులు, సిబ్బంది చూపడానికి మాత్రమేనని పలువురు ఘంటాపథంగా చెప్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలిలో పని చేస్తున్న అధికారులు, సిబ్బందిని తన అడ్డగోలు చేసే పనులకు అడ్డు రాకుండా వారిని తమ గుప్పిట్లో పెట్టుకుని బీఎడ్ కళాశాలల యాజమాన్యాలు వారి విచ్చలవిడి తనానికి అడ్డు అదుపు లేకుండా పోయింది. క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలన చేసినట్లయితే ఎవరికైనా అర్ధమవుతుంది. దేశ వ్యాప్తంగా అగ్ర వర్ణాలలోని నిరుపేద విద్యార్థులకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ప్రత్యేకమైన చేయూతనిచ్చేందుకు భారత ప్రధాని మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటాను మంజూరు చేసింది. అన్ని రకాలైన ఉన్నత విద్యాసంస్థల్లో డిగ్రీ స్థాయి నుండి ప్రతి కళాశాల యాజమాన్యం తమకు ప్రభుత్వ అధికారికంగా కేటాయించిన సీట్లను దృష్టిలో ఉంచుకుని అదనంగా మరో 10 శాతం సీట్లను ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే భర్తీ చేసుకునే విధంగా అవకాశం కల్పించింది. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల ప్రకారం సదరు ఈడబ్ల్యూఎస్ కోటా కింద సీట్ల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. అంతే కాకుండా ఈ అడ్మిషన్‌లు అగ్రవర్ణాలలోని నిరుపేద విద్యార్థులకు మాత్రమే కేటాయించాలి. ఈ అడ్మిషన్లను నేరుగా భర్తీ చేసేందుకు ఆయా రాష్ట్రాలకు వెసులుబాటు కల్పించింది. ఇందులో భాగంగా ఈడబ్ల్యూఎస్ సీట్లను కేవలం ఆయా రాష్ట్రాల పరిధిలోని విద్యార్థులకు మాత్రమే కేటాయించాలి. ఒక వేళ సదరు రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ నిర్వహణలో ఉన్నటువంటి విద్యాసంస్థల్లో ప్రవేశానికి దేశంలోని ఏ రాష్ట్రం కేంద్రపాలిత ప్రాంతం నుండి అయిన విద్యార్థి ఈడబ్ల్యూఎస్ కోటా కింద అడ్మిషన్ పొందవచ్చు. ఈ నిబంధనలు అతిక్రమించి దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా,ఏ కేంద్రపాలిత ప్రాంతాల్లోనైనా స్థానిక కళాశాలలో అడ్మిషన్లు చేసినట్లయితే కళాశాలలను రద్దు చేసే అధికారాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని కళాశాలలో జరిగే అడ్మిషన్లు పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మన్, కార్యదర్శులకు ప్రభుత్వం కల్పించింది. ఈ అడ్మిషన్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలోని ముఖ్యాంశాల గత ఐదు సంవత్సరాల నుండి ఏపీలో గల బీఎడ్ కళాశాలలో ముఖ్యంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆంధ్రకేసరి యూనివర్సిటీ పరిధిలో బీఎడ్ కళాశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు కార్యాలయం సొరుగుల్లో పెట్టి యధేచ్ఛగా అక్రమాలకు పాల్పడినట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక బీఎడ్ కళాశాలలో ఉన్న ఇన్‌యాక్టివ్ ఆధారంలో ఒక యూనిట్ ఉన్న కళాశాలలో ఐదు మందిని, రెండో యూనిట్‌లోఉన్న కళాశాలలో పది మందిని, మూడో యూనిట్‌లో ఉన్న కళాశాలలో 15 మందిని, నాల్గో యూనిట్‌లో ఉన్న కళాశాలలో 20 మందిని అగ్రవర్ణాల్లోని నిరుపేద విద్యార్థులు దరఖాస్తు చేసుకున్న వారికి మెరిట్ విద్యార్థులకు ప్రవేశం కల్పించి ఫీజులను వసూళ్ల చేయాల్సి ఉంటుంది. అయితే ఉమ్మడి ప్రకాశం, ఉమ్మడి గుంటూరు జిల్లాల పరిధిలో ఉన్న బీఎడ్ కళాశాలల యాజమాన్యాలు మాత్రం ఏ ఒక్క నిబంధన పాటించిన దాఖలాలు లేవు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఓసీలలో ఎవరికైతే ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ సర్టిఫికేట్‌ను మంజూరు చేసిందో ఆ విద్యార్థికి మాత్రమే పది శాతం సీట్లకు లోబడి ప్రవేశం కల్పించాల్సి ఉంది. ఇక్కడే బీఎడ్ కళాశాలల యాజమాన్యాలు ఏపీ రాష్ట్ర విద్యామండలి సహాయ సహకారాలతో నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేపట్టడం జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయ. గత సంవత్సరం ఎడ్‌సెట్ నోటిఫికేషన్ నందు ఈడబ్ల్యూఎస్ అడ్మిషన్‌లో కేవలం తెలుగు విద్యార్థుల ద్వారానే భర్తీ చేస్తామని చెప్పి చివరకు ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు బోగస్, ఫేక్ సర్టిఫికేట్లతో ఏపీ రాష్ట్ర విద్యామండలి అధికారులు అడ్మిషన్లు చేపట్టడం జరిగింది. 2024 ఏప్రిల్‌లో ఎన్నికల సమయం కావడంతో ప్రభుత్వ పెద్దలు సైతం ఏ మాత్రం పట్టించుకోలేదు. గతంలో మాదిరిగానే ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మార్కాపురం, గిద్దలూరు, పొదిలి, దర్శి, కనిగిరి, పామూరు, సింగరాయకొండ, కందుకూరు, చీరాల, ఒంగోలు ఉమ్మడి గుంటూరు జిల్లాలో గల వినుకొండ, మాచర్ల, గుంటూరు, తెనాలి, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, బాపట్ల, పొన్నూరు, నరసరావుపేట తదితర ప్రాంతాల్లోని వీధుల్లో, సందుల్లో ఉన్న ఇంటర్నెట్ సెంటర్లలో యధేచ్ఛగా తయారు చేసి విక్రయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల బోగస్ ఫేక్ సర్టిఫికేట్లను అప్లోడ్ చేసి యధేచ్ఛగా నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. బీఎడ్ కళాశాలలో ఈడబ్ల్యూఎస్ అక్రమ అడ్మిషన్‌లు ఇవ్వడానికి తెరలేపారు. మరో విషయం ఏంటంటే ఎడ్‌సెట్ అడ్మిషన్‌ల వ్యవహారానికి సంబంధించి ధృవపత్రాల పరిశీలన పక్రియలో నిష్ణాతులైన ఉద్యోగులు కాకుండా విషయ పరిజ్ఞానం లేని వారికి బాధ్యతలు అప్పగించడం వల్లే మిగిలిన అడ్మిషన్ల వ్యవహారంలో కూడా అనేక కళాశాలలో అక్రమాలు చోటుచేసుకున్నట్లు సమాచారం. ఉమ్మడి ప్రకాశం, ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల బోగస్, ఫేక్ ఈడబ్ల్యూఎస్ సర్టిఫికేట్లను బహిరంగ మార్కెట్లో క్రయవిక్రయాలు జోరుగా సాగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒక్కో సర్టిఫికేట్‌కు రూ.3వేలుచొప్పున, గుంటూరు జిల్లాలో రూ.5వేలు చొప్పున ధర నిర్ణయించి వ్యవహారం నడుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మార్కాపురం, గిద్దలూరు, వినుకొండ, నరసరావుపేటలో బోగస్ ఈడబ్ల్యూఎస్ సర్టిఫికేట్ల తయారిటెన్‌లు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. వైకాపా ప్రభుత్వంలో ఇది విచ్చలవిడి తనం కాగా దానిని కట్టడి చేస్తారని కూటమి ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగుతుందని, అక్రమ వ్యవహారాలకు అడ్డుకట్ట వేస్తారని యువతీ, యువకులు భావించగా వీరు కూడా వాటి గురించి పట్టించుకుంటున్న దాఖలాలు లేవని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## మురుగు కాలువలో పడి వ్యక్తి మృతి

చీరాల టౌన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త



వేటపాలెం మండలం పాపాయిపాలెం గ్రామ శివారులో మురుగు కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన పాపాయిపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పులి దావీదు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈపురుపాలెం ఎస్సై చంద్రశేఖర్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపాయిపాలెం గ్రామానికి చెందిన పులి దావీదు తన తండ్రి వెంకటేశ్వర్లు(58) గ్రామంలో ఉత్తరంగా ఉన్న మురుగుకాలువలో ప్రమాదవశాత్తు పడి చనిపోయారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు.

## చెన్నంశెట్టి విష్ణు స్వరూప్ మృతి బాధాకరం

- జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి

పామూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రస్తుత శాసనమండలి సభ్యులు(ఎమ్మెల్సీ )సి.రామచంద్రయ్య కుమారుడు విష్ణు స్వరూప్ శనివారం నాడు గుండెపోటుతో మరణించారనే వార్త దురదృష్టకరం అని భగవంతుడు విష్ణు స్వరూప్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని టీడీపీ యువ నాయకులు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ ప్రకటనలో తెలియజేశారు.

## కనిగిరి డివిజన్ డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, డిసెంబర్ 29, ప్రభాతవార్త




కనిగిరి డివిజన్ డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎం.మహేశ్వరరావును ఆదివారం కనిగిరి పురపాలక సంఘం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కనిగిరి ప్రాంతంలోని శాంతిభద్రతల గురించి ట్రాఫిక్ గురించి చర్చించడం జరిగింది. చైర్మన్‌తో పాటు విజేత కాలేజీ డైరక్టర్ అరుణోదర్, మాజీ మార్కెట్ యార్డు డైరక్టర్ బొట్టు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## బీసీ బాలుర వసతి గృహంను తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, డిసెంబర్ 29, ప్రభాతవార్త



కనిగిరిలోని బీసీ బాలుర వసతి గృహాన్ని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి అందుతున్న సౌకర్యాల గురించి, సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎవైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు ఎమ్మెల్యే ఉగ్ర తెలియజేశారు.

## ఫొటోగ్రాఫర్ల యూనియన్ సమావేశం

టంగుటూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త



ఫొటోగ్రాఫర్ల యూనియన్ సమావేశం టంగుటూరు బస్టాండ్ సెంటర్లో అభి స్టూడియో వద్ద సమావేశం టంగుటూరు మండలంలో ఫొటోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా కే.మదన్ మోహన్ ప్రెసిడెంట్ రమేష్‌బాబు, వైస్ ప్రెసిడెంట్ శ్రీహరిబాబు, పి.దేవదాసు మిగిలిన సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మదన్ మాట్లాడుతూ



భవిష్యత్తులో అనేక స్వచ్ఛంద సేవలు ఫొటోగ్రాఫర్లు ఇబ్బందులు ఉన్నప్పుడు ఆర్థిక సాయం చేయడం యూనియన్ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూపు సభ్యులందరూ, ఫొటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలు

సంతమాగులూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త




భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలను ఏల్చూరు గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అద్దంకి నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి తుమ్మల పూర్ణచంద్రరరావు జెండాను ఆవిష్కరించారు. పూర్ణచంద్ర మాట్లాడుతూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర ఉద్యమంలో తన వంతు పాత్ర నిర్వహించి స్వతంత్ర్యం రావడానికి కారణమైందని స్వాతంత్ర్యం అనంతరం రైతులను కార్మికులను కర్షకులను మహిళలను సమీకరించి వారిని సంఘాలకు ఏర్పాటు చేసి వారి సమస్యలను సాధించడంలో అనేక విషయాలు సాధించిందని అన్నారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ప్రసాద్, ఖాదర్ భాషా, రమణయ్య, పెద్దిరాజు పోలయ్య, వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్మపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

నాగులుప్పలపాడు, డిసెంబర్ 29, ప్రభాతవార్త

తిమ్మసముద్రం గ్రామానికి చెందిన వర్మతో వివాదానికి వెళ్లి అతనిపై దాడి చేసిన రాజాపై అట్రాసిటి కేసుతో పాటు హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు నాగులుప్పలపాడు పోలీసులు తెలిపారు. కేసును దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

30-12Pg5.qxd:30-12Pg5.qxd 01/01/01 7:25 AM Page 1



# 'మహా కుంభ్' ఒక ఐక్యతా మేళా

## భారతీయ సినిమాను ఉన్నతశ్రేణిలో నిలిపిన రాజ్‌కపూర్, అక్కినేని, తపన్ సిన్హా


## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** ప్రతి నెల చివరి ఆది వారం నిర్వహించే 'మన్‌కీ బాత్' కార్యక్రమంలో 117వ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్రమోడీ పలు విషయాలు పంచుకున్నారు. అక్కినేని నాగేశ్వర రావు తెలుగు సినిమాకు చేసిన అవిరళ కృషిని కొనియాడారు. తెలుగు సినిమాను ఆయన మరో స్థాయికి తీసుకువెళ్లారని ప్రశంసించారు. నాగేశ్వ రరావు సినిమాల్లో భారతీయ సంప్రదా యాలు, విలువలను చాలా చక్కగా చూపిం చేవారని గుర్తు చేసుకున్నారు. బాలీవుడ్ దర్శ కుడు తపన్‌సిన్హా సినిమాలు సమాజానికి కొత్త బాటలు వేశాయని పేర్కొన్నారు. రాజ్‌కపూర్ తన సినిమాల ద్వారా భారతదేశంలోని సున్ని తమైన అంశాలను ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. భారతీయ చలనచిత్ర రంగంవైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని ప్రధాని అన్నారు. తొలి సారిగా వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్ మెంట్ సమ్మిట్‌ను వచ్చే యేడాది మన దేశంలో నిర్వహించబోతున్నామని ప్రధాని చెప్పారు. ఈ సమ్మిట్‌లో మీడియా, వినోద పరిశ్రమకు చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారని తెలి పారు. రాజ్యాంగ విలువల గురించి మాట్లా డుతూ రాజ్యాంగం భారతీయులందరికీ ఓ మార్గ నిర్దేశకం అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. రాజ్యాంగం ఆమోదం పొంది 75 యేళ్ల పూర్తయిన సందర్భంగా ఓ ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ పవిత్ర గ్రంథంపై ప్రజలు తమ అభిప్రాయాలను విడియోలుగా రూపొందించి ఈ వెబ్‌సైట్‌లో పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ 75 యేళ్ల సంబరాల్లో ప్రజలను భాగం చేయాలనే ఉద్దేశంతో దీనిని రూపొందించామన్నారు. అంతే కాకుండా ఈ వెబ్‌సైట్ లో అనేక భారతీయ భాషల్లో రాజ్యాంగాన్ని అందుబాటులోకి తీసు కువచ్చామని అన్ని భాషల వారు రాజ్యాంగ పీఠికను అనేక విషయాలను చదివి అర్థంకాని వాటిపై ప్రశ్నలు సైతం అడగవచ్చని ప్రధాని తెలిపారు.

జనవరి 13 నుంచి ప్రయాగ్‌రాజ్‌లో జరగనున్న మహాకుంభ మేళాను ఐక్యతా మేళాగా అభివ ర్ణించారు. దీనికి సంబంధించిన టూర్ ప్యాకే జీలు, వసతి వంటి సమాచారం తెలు సుకోవడానికి భక్తులకు ఎఐ చాట్‌బాట్ (ఎఐ) 11 భారతీయ భాషల్లో అందు బాటులో ఉంటుందన్నారు. అందులోని డిజిటల్ నావిగేషన్ సహాయంతో భక్తులు కుంభమేళాలోని వివిధ ఘాట్‌లు, దేవా లయాలు, సాధువుల శిబిరాలను చేరు కోగలుగుతారని పేర్కొన్నారు. కుంభ మేళాలో తప్పిపోయిన వారిని కనుగొన డానికి ఎఐ ఆధారిత కెమెరాలను, డిజిటల్ లాస్ట్ ఫౌండ్ సెంటర్లను ఏర్పాటు చేశామని అన్నారు. కార్యక్ర మంలో ఎటువంటి ప్రమాదాలు జరగ కుండా రోబోటిక్ ఫైర్ టెండర్లు సైతం విని యోగిస్తున్నట్లు తెలిపారు.

## గంటకు 450 కి.మీ వేగంతో ప్రయాణించే బుల్లెట్ ట్రైన్‌ను ఆవిష్కరించిన చైనా



**బీజింగ్, డిసెంబరు 29:** చైనా వరుసగా ఆవి ష్కరణలను ప్రపంచానికి చూపిస్తోంది. తాజాగా గంటలకు అత్యధికంగా 450 కిలోమీటర్ల వేగం తో ప్రయాణించగల బుల్లెట్ రైలును ప్రపంచానికి పరిచయం చేసింది. దీనిని సిఆర్450గా వ్యవ హరిస్తోంది. గంటలకు 400 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంది. ఈ రైల్ డిజైన్ చాలా నాజుగ్గా, బుల్లెట్ షేప్ ముక్కుతో ఉంటుందని చైనా రైల్వే వెల్లడించింది. ఇది అత్యధికంగా గంటకు 450 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదని తెలిపింది. ఇది వినియోగంలోకి వచ్చే నాటికి ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన వాణిజ్య రైలుగా నిలుస్తుందని చెప్పింది. ఈ ట్రైన్ బీజింగ్ నుంచి షాంఘైకి కేవలం 2.5 గంటల్లోనే ప్రయాణిం చగలదు. గతంలో ఈ ప్రయాణానికి నాలుగు గంటల సమయం పట్టేది. ప్రస్తుతం చైనాలోని హైస్పీడ్ రైలు వ్యవస్థ అతిపెద్దది. మొత్తం 45,000 కిలోమీటర్ల మేరకు విస్తరించింది. ఈ యేడాది సెప్టెంబర్‌లోనే చైనా ప్రభు త్వరంగ రైల్వే సంస్థ సిఆర్450 ప్రొటోటైప్‌ను డిసెంబర్‌లో పరీక్షిస్తామని పేర్కొంది. చైనా 14వ పంచవర్ష ప్రణాళికలో భాగంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు. దీని కింద హైస్పీడ్ రైళ్లు, వంతెనలు, ట్రాక్‌లు, సొరంగాలు నిర్మించనున్నారు. ఈ రైలు బాడీ బరువు కేవలం 10 టన్నులు మాత్రమే. ప్రస్తుతం సిఆర్ 400 మోడల్ కంటే ఇది 12 శాతం తక్కువ. విద్యుత్తును కూడా 20 శాతం తక్కువగానే వినియోగించుకుంటుందని అధికా రులు చెబుతున్నారు. ఇక గత మోడల్ కంటే అదనంగా 50 కిలోమీటర్ల అధిక వేగంతో ప్రయాణించగలదు. ఇంజిన్ పరీక్షల్లో ఇది అత్య ధికంగా గంటలకు 453 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంది. చైనా రెండ్రోజుల క్రితమే ఆరో తరానికి చెందినదిగా చెబుతున్న జె 36 యుద్ధ విమానాన్ని ఆవిష్కరించింది. సిచువాన్ ప్రావిన్స్‌లోని చెంగ్డూలో దీనిని అభివృద్ధి చేసినట్లు భావిస్తున్నారు. దీనికి మూడు ఇంజిన్లు అమర్చినట్లు భావిస్తున్నారు. ఇది అమెరికాకు చెందిన ఎఫ్ 35, ఎఫ్ 22 రాప్టర్లను సవాలు చేయగలదని చెబుతున్నారు.



## రష్యాలోని కర్స్క్‌లో ఊచకోతకు గురవుతున్న ఉక్రెయిన్ సైనికులు

**కీవ్, డిసెంబరు 29:** రష్యాలోని కర్స్క్ ప్రాంతాన్ని అనూహ్య రీతిలో స్వాధీనం చేసుకున్న ఉక్రెయిన్ సైనికులు ఇప్పుడు అక్కడ ఊచకోతకు గురవుతున్నారు. రెండో ప్రపంచ యుద్ధం తరు వాత రష్యాలో కొంత భూభాగాన్ని ఆక్రమించిన మొట్టమొదటి దేశం తమదేనన్న ఉక్రెయిన్ల మురిపెం ఆవిరైపోయింది. రష్యన్ల భీకర దాడి ఉక్రెయిన్‌ను గుక్కతిప్పుకోనివ్వడం లేదు. ఉక్రెయిన్ సైనికులు రష్యన్లను ఎదుర్కొనలేక పోతున్నారు. అలాగని వెనుదిరగలేక పోతున్నారు. మొత్తం 50,000 మంది రష్యన్, ఉత్తరకొరియా సైనికులు ఉక్రెయిన్ దళాలపై విరుచుకుపడుతున్నారు. వేల సంఖ్యలో ఉక్రెయిన్ సైనికులు చనిపోతున్నారు. మరెందరో గాయపడ్డారు. ఆగస్టులో కర్స్క్‌లో తాను ఆక్రమించిన 984 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో ఇప్పుడు 40 శాతాన్ని ఉక్రెయిన్ కోల్పోయింది. తమ సైనికులు పోరాడటానికి నిరాకరిస్తున్నారని, ఉన్నతాధికారుల ఆజ్ఞలను సవాలు చేస్తున్నారని ఉక్రెయిన్ దళాల అధి కారులు చెబుతున్నారు. మేము ఎక్కడున్నామో, రష్యన్లు ఎక్కడి నుంచి వచ్చిపడతారో కూడా అర్థం కావడం లేదు. మా అధీనంలో ఎంత భూమి ఉందో, రష్యన్ల చేతికి ఎంత భూభాగం వెళ్లిందో కూడా తెలియడంలేదని ఒక కమాండర్ వాపోయారు.

### మహాకుంభమేళా సమాచారం తెలుసుకునేందుకు

## 11 భారతీయ భాషల్లో ఎఐ చాట్‌బాట్!



**లక్నో, డిసెంబరు 29:** మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి ప్రపంచవ్యా ప్తంగా దాదాపు 40 కోట్ల మంది వస్తారని అంచనా. ఈ నేపథ్యంలో అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సైతం తన మన్‌కీ బాత్‌లో మహా కుంభమేళాను ప్రస్తావించారు. దీన్ని ఐక్య తా మేళాగా పేర్కొన్నారు. ఆధ్యాత్మికత, సంస్కృతి, భద్రత, ఆధునికతల మేళవిం పుగా ఈ వేడుకను నిర్వహించాలని లక్ష్యంగా పెట్టు కున్నట్లు సాంస్కృతిక శాఖ తెలిపింది. భద్రత కోసం పారామిలిటరీ బలగా లు సహా 50 వేల మంది సిబ్బంది మోహరింపు. కృత్రి మ మేధ సాంకేతి కతతో కూడిన 2700 కెమెరాల ఏర్పాటు. తొలిసారి అండర్‌వాటర్ డ్రోన్ల విని యోగం. పోలీస్‌స్టేషన్‌లలో సైబర్ హెల్ప్ డెస్క్ లు, 56 మంది సైబర్ వారియర్ల బృందం అం దుబాటులో. కుంభమేళా సమాచారం తెలుసుకునేందుకు 11 భారతీయ భాషల్లో ఎఐ చాట్‌బాట్ శస్త్రచికిత్స, రోగనిర్ధారణ సౌకర్యాలతో కూడిన తాత్కాలిక ఆసుపత్రులు.. ఏకకాలంలో 200 మందికి చికిత్స అందించగల భీష్మ క్యూబ్ ఏర్పాటు. నేత్ర కుంభ్ శిబిరం ద్వారా అయిదు లక్షల మంది యాత్రికులకు కంటి పరీక్షలు, మూడు లక్షలకు పైగా కళ్లద్దాల పంపిణీకి చర్యలు. భక్తులకు తాత్కాలిక వసతి కల్పించేం దుకు వేలాది టెంట్లు, షెల్టర్లతో మహా కుంభ్‌నగర్ ఏర్పాటు. గూగుల్ మ్యాప్స్‌తో అనుసంధానం. మార్గనిర్దేశం చేసేందుకు హిందీ, ఇంగ్లీష్, ప్రాంతీయ భాషలతో కూడిన 800 బోర్డుల ఏర్పాటు. 92 రోడ్ల పునర్నిర్మాణం, 17 ప్రధాన రహదారుల సుందరీకరణ పనులు. అదేవిధంగా 30 తేలియాడే వంతెనల నిర్మాణం. అవాంఛనీయ ఘటనలు జరిగితే సకాలంలో స్పందించేలా పకడ్బందీ ఏర్పాట్లు. అత్యాధునిక బహుళవిపత్తు ప్రతిస్పందన వాహనాల మోహా రింపు. అగ్నిప్రమాదాలను కట్టడి చేసేందుకు నాలుగు ఆర్టిక్యులేటింగ్ వాటర్ టవర్స్ వాహనాలు అందుబాటులోకి. లైటింగ్ కోసం సౌరశక్తి, పునర్వినియోగ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించడం, ఒకేసారి ఉపయోగించే ప్లాస్టిక్‌పై నిషేధం. దేశ సాంస్కృతిక వారసత్వం, వైవిధ్యాన్ని ప్రదర్శించేందుకు ప్రయాగ్‌రాజ్‌లో కళాగ్రామ్ ఏర్పాటు.


# నేటి రాత్రి బహుళ ప్రయోజనాల రాకెట్ ప్రయోగం

### రెండు ఉపగ్రహాలు, 24 పేలోడ్లతో నింగికి ఎగరనున్న పిఎస్‌ఎల్‌వి-సి60

### షార్‌లో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ పర్యటన

### రాకెట్ ప్రయోగ సన్నాహాలతో పాటు కీలక అంశాలపై చర్చ

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 29 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం బహుళ ప్రయోజనకారి అయిన పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్ ప్రయోగానికి సిద్ధమయింది. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 62వ రాకెట్. ఈ సిరీస్‌లో ఇప్పటికి ఇన్ని ప్రయోగాలు జరిగినప్పటికీ ఏదో ఒక కొత్తదనాన్ని శాస్త్రవేత్తలు ఆవిష్కరిస్తూనే ఉన్నారు. ఈ సారి కూడా స్పేడెక్స్ ఉపగ్రహాలతో అంతరిక్షంలో సరికొత్త విన్యాసాలకు శాస్త్రవేత్తలు సిద్ధమ య్యారు. రెండు ఆర్బిట్లలో ప్రవేశించే ఉపగ్ర హాలు క్రమేణా దగ్గరై ఒకేచోట అనుసంధానం చేయబడే ప్రక్రియ ఇస్రోకు కొత్తదే. ఈ విధంగా అంతరిక్షంలోకి చేరిన ఉపగ్రహాలు ఒక్కచోట చేరితే భవిష్యత్‌లో స్పేస్ స్టేషన్ నిర్మాణానికి ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు ఆశిస్తు న్నారు. అంతరిక్షంలో ఇస్రో స్పేస్ స్టేషన్ ఏర్పా టు చేసుకున్న తర్వాత మన ప్రయోజనాల కోసం ప్రయోగించే ఉపగ్రహాలన్నీ ఒక సమూ హంగా చేరి విలువైన సమాచారం సేకరించి భూమికి అందిస్తాయని శాస్త్రవేత్తల ధీమా. ఈ స్పేడెక్స్ ఉపగ్రహాల తయారీలో కూడా ఇస్రో శాస్త్రవేత్తలు అత్యంత శక్తివంతమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అమర్చి ఉన్నారు. బెంగళూరు యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్లో ఈ రెండు ఉపగ్రహాలను రూపొందించారు. ఒక్కొక్కటి 220 కిలోల బరువు ఉన్న స్పేడెక్స్ ఉపగ్రహాలు



హీట్ షీల్డ్‌లో అమర్చిన రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలు, రాకెట్ నాలుగవ దశ చుట్టూ ఏర్పాటు చేసిన 24 పేలోడ్లు

భూమికి 476 కిలోమీటర్ల అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టేలా శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. మొదట స్పేడెక్స్-బి ఉపగ్రహం 909 సెకన్లకు రాకెట్ నుంచి విడిపోతుంది. అనంతరం మరో మూడు సెకన్ల వ్యవధిలోనే స్పేడెక్స్-ఎ విడిపో తుంది. ఈ రెండు ఉపగ్రహాలు విడిపోయిన తర్వాత కక్ష్యను మార్చుకుంటూ ఉపగ్రహాలు కిందికి దిగే ప్రక్రియ మొదలవుతుంది.

**అంతా పూర్తవడానికి 95 నిమిషాలు:** కీలక ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరిన తర్వాత కక్ష్యను మార్చుకునే కార్యక్రమం ఈ సారి ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉంది. 15 నిమిషాలకు రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలు విడిపోయిన తర్వాత ఈ కక్ష్య మార్పు ఉంటుంది. సుదీర్ఘ సమయం అనంతరం రెండుసార్లు ఆర్బిట్ మార్పులో నాలుగవ దశ అంటుకోవడం, మళ్లీ కటాఫ్, మళ్లీ స్టార్ట్, మళ్లీ కటాఫ్‌లతో నాలుగవ దశ భూమికి దగ్గరగా ప్రవేశిస్తుంది. ఈ తరుణంలో రాకెట్ శీర్షభాగం లో అమర్చిన 24 పేలోడ్లు అక్కడక్కడా విసిరి వేయబడతాయి. ఈ 24 పేలోడ్లు భూమికి దగ్గర కక్ష్యలోకి చేరి రాకెట్ ప్రయోగం పూర్తి కావడానికి 95 నిమిషాల సమయం పట్టే అవకా శం ఉంది. అయితే మనకు అత్యంత ముఖ్యమైన స్పేడెక్స్ ఉపగ్రహాలు కక్ష్యలో చేరిన వెంటనే ఈ ప్రయోగం దాదాపుగా విజయవంతమైనట్లే అని శాస్త్రవేత్తలు అంటున్నారు.

**స్ట్రాపాన్ బూస్టర్లు లేని ప్రయోగం:** ఉపగ్రహాల బరువు తక్కువగా ఉన్న కారణంగా పిఎస ఎల్‌వి-సి60 స్ట్రాపాన్ బూస్టర్లు లేకుండా రూపొందించారు. ప్రయోగ సమయంలో 44.5 మీటర్ల ఎత్తు, 229 టన్నుల బరువు కలిగిన నాలుగు దశల పిఎస్‌ఎల్‌వి రాకెట్లో రెండు, నాలుగవ దశలు ద్రవ ఇంధనం కలిగి ఉంటాయి. ఒకటి, మూడవ దశలు ఇప్పటికే ఘన ఇంధనంతో నింపి ఉన్నారు. ఆదివారం రాత్రి 8.58 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించిన శాస్త్రవేత్తలు రెండు, నాలుగవ దశలలో ద్రవ ఇంధనం నింపే పనిలో నిమగ్నమయ్యారు. 25 గంటల కౌంట్‌డౌన్ అనంతరం సోమవారం రాత్రి 9.58 గంటలకు శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. ముందురోజే షార్‌ను చేరుకున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ కౌం ట్‌డౌన్ సమయంలో ఇక్కడే ఉంటున్నారు. ఈ మధ్యలో ఆయన ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ ప్రాజెక్టు గురించి సీనియర్ శాస్త్రవేత్తలతో సమా వేశం కానున్నట్లు తెలిసింది. షార్‌లో త్వరితగ తిన నిర్మాణం జరుగుతున్న గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం తయారవుతున్న రాకెట్ హెచ్‌ఎల్‌విఎం3-జి1ను సందర్శిస్తారు. మరో భారీ రాకెట్ ఎల్‌విఎం3-ఎం5ను కూడా ఆయన సందర్శించే అవకాశం ఉంది. భవిష్యత్‌లో షార్‌కు వస్తున్న వివిధ ప్రాజెక్టుల గురించి షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌తో కూడా ఇస్రో ఛైర్మన్ సమావేశం కానున్నారు. 31వ తేదీ ఉదయం వరకు ఇస్రో ఛైర్మన్ షార్‌లోనే ఉండి అనంతరం తిరుగు ప్ర యాణమవుతారని తెలిసింది. జనవరిలో జరిగే 100వ రాకెట్ ప్రయోగం జిఎస్‌ఎల్‌వి- ఎఫ్15 కు దేశంలోని ప్రముఖులు విచ్చేసే అవకాశం ఉన్న కారణంగా ఈ సారి ఛైర్మన్ మూడురోజుల పాటు షార్‌లో ఉండి కొన్ని ఏర్పాట్లలో పాలు పంచుకుంటున్నట్లు స్పష్టమవుతోంది.




## యమునలో మన్మోహన్ అస్థికలు నిమజ్జనం

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** మాజీప్రధాని మన్మో హన్‌సింగ్ అస్థికలను యమునా నదిలో నిమ జ్జనం చేశారు. శనివారం ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో అధికారిక లాంఛనాలతో అంత్యక్రి యలు జరగగా ఆదివారం ఉదయం అక్కడి నుంచి ఆయన కుటుంబసభ్యులు అస్థికలను సేకరించారు. అనంతరం యమునా నది సమీ పంలోని 'మజ్ను కాతిలా' గురుద్వారా సమీ పం లో కుటుంబసభ్యులు సిక్కు సంప్రదాయం ప్ర కారం ఆయన అస్థికలను నిమజ్జంచేశారు. ఈ కార్యక్రమంలో మన్మోహన్‌సింగ్ సతీమణి గురు శరణ్‌కౌర్, కుమార్తెలు ఉపిందర్‌సింగ్, దమన్ సింగ్, అమృత్‌సింగ్‌తోపాటు బంధువుల పాల్గొ న్నారు. ఆచారాల్లో భాగంగా జనవరి 1న ఢిల్లీ లోని మోతీలాల్ నెహ్రూమార్గ్‌లోని మన్మో హన్ సింగ్ అధికారికనివాసంలో అఖండ్ పథ్ కార్యక్ర మాన్ని నిర్వహించనున్నారు. 3వ తేదీన పార్ల మెంట్ కాంప్లెక్స్ సమీపంలోని రకాబ్‌గంజ్ గురు ద్వారావద్ద భోగ్ వేడుక, అంతిమ్ అర్దాస్, కీర్తన్ జరగనున్నాయి. వయోసంబంధిత సమస్యలతో మన్మోహన్‌సింగ్ ఈనెల 26నరాత్రి ఢిల్లీ ఎయి మ్స్‌లో తుదిశ్వాస విడిచిన విషయం విదితమే.

## చైనాలో 200 ప్రత్యేక జైళ్ల నిర్మాణం

### సిఎన్‌ఎన్ కథనంలో వెల్లడి



**బీజింగ్, డిసెంబరు 29:** చైనాలో ప్రభుత్వం సరి కొత్తగా 200 ప్రత్యేకమైన జైళ్లను నిర్మిస్తోంది. అధ్యక్షుడు జిన్‌పింగ్ చేపట్టిన అవినీతి వ్యతిరేక కార్యక్రమంలో వినియోగించేందుకు వీలుగా వీటిని నిర్మిస్తోంది. ఈ విషయాన్ని ఆంగ్ల మీడియా సిఎన్‌ఎన్ కథనంలో పేర్కొంది. వీటిని లియుజూ కేంద్రాలుగా వ్యవహరిస్తున్నారు. వీటిల్లో అనుమానితులను కుటుంబంతో కలవ కుండా న్యాయసాయం అందించకుండా దాదాపు 6 నెలల వరకు బంధించి ఉంచేలా ఏర్పాట్లు చేస్తున్నారు. 2012లో జిన్‌పింగ్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పార్టీపై పట్టు బిగిస్తున్నారు. వరుసగా అధికారం చేపట్టడం ఇది మూడోసారి. ఆయన మొదటి నుంచి అవినీతిపై పోరాటం పేరిట తన అసమ్మతి వర్గాన్ని జైలులో వేస్తారన్న విమర్శలను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే గతంలో ఉన్న షుయాంగి వ్యవస్థకు చెడ్డపేరు రావడంతో తాజాగా లియుజూ కేంద్రాలతో భర్తీ చేయనున్నారు. 24 గంటలూ గస్తీ, నిఘా కెమె రాలు వంటి ఏర్పాట్లు చేస్తున్నారు.

వీటిల్లో కేవలం కమ్యూనిస్టు పార్టీ అధికారు లేకాదు, అధికారులు, సివిల్ సర్వెంట్లు, హైప్రొ ఫైల్ వ్యక్తులు, వ్యాపారవేత్తలు వంటి వారిని లక్ష్యంగా చేసుకోనున్నట్లు తెలుస్తోంది. 2017-2024 మధ్యలో 210 లియుజూ సెంటర్లను నిర్మించడమో, విస్తరించడమో చేశారు. ఇక్కడ బంధించిన వారిని కనీసం సరిగ్గా నిద్ర కూడా పోనీయరు. వారి దాదాపు 18 గంటల సేపు కూర్చొనే ఉండాలని ఈ కేంద్రాల్లో పనిచేసిన మాజీ అధికారి ఒకరు తెలిపారు.

ఈ కేంద్రాలను నిర్మించడానికి ప్రత్యేకమైన నిబం ధనలున్నాయి. 2023 నుంచి 2027 వరకు నిర్మాణం చేపట్టే వాటిల్లో ఖైదీలు తమకు తాము ఎటువంటి హానీ చేసుకోవడానికి వీల్లేకుండా చూడనున్నారు. ఇందుకోసం ప్యాడెడ్ వాల్, యాంటీ స్లీప్ సర్ఫేస్ వంటివి నిర్మించనున్నారు.

## జమ్మూ కాశ్మీర్‌లో పైచేయి సాధిస్తున్న భద్రతా బలగాలు

### 2024లో 75 మంది ఉగ్రవాదుల హతం, పాక్ ముష్కరులే అధికం



**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** నిత్యం ఉగ్రపోరుతో సతమతమవుతున్న జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో భద్రతా బలగాలు మరోసారి పైచేయి సాధించాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు పోలీ సుల కాల్పుల్లో 75 మంది ఉగ్రవాదులు హత మవగా ఇందులో అత్యధికం పాకిస్తాన్ ప్రేరేపిత ముష్కరులేనని పోలీసుల గణాంకాలు చెబు తున్నాయి. అంతర్జాతీయ సరిహద్దు నియంత్రణ రేఖ వద్ద 17 మంది ఉగ్రవాదులు పోలీసు, మిలటరీ కాల్పుల్లో హతమయ్యారు. ఇదే సమయంలో కాశ్మీర్ లోయలో భద్రతా బలగాల ఎదురు కాల్పుల్లో 26 మంది హతమయ్యారు. ఇక కాశ్మీర్‌లో ఈ ఏడాది భద్రతా బలగాల కాల్పుల్లో ఎక్కువగా జమ్ము, ఉధంపూర్, కథువా, దోడా, రాజౌరిలలోనే ఉగ్రవాదులు మరణించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ నుంచి కాశ్మీర్ లోయలో అక్రమంగా ఇక్కడ ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న వారు అనేక మ ంది ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. ఇదే సమ యంలోని బారాముల్లా, బందిపోరా, కుప్వారా, కుల్గాం జిల్లాలలో విదేశీ ఉగ్రవాదులు పలువురు పోలీసు, మిలటరీ కా ల్పుల్లో హతమయ్యారు. ఈ తొమ్మిది జిల్లాలలో అత్యధికంగా బారాముల్లా జిల్లాలో అత్యధికంగా తొమ్మిది ఎన్‌కౌంటర్లు జరగగా 14 మంది విదేశీ ఉగ్రవాదులు హ తమయ్యారు. బారాముల్లాలో ని ఊరీ సెక్టార్‌లో గల సబురా నాలా ప్రాంతం, మెయిన్ ఊరీ సెక్టార్, కమల్‌కోట్‌చ ఊరీ అంతర్జాతీయ నియం త్రణ రేఖ వెంబడి, చక్ తప్పర్ క్రిరి, నౌపోరా, హడిపోరా, సాగిపోరా, నాటర్ గామ్, రాజ్‌పూర్ లోని లోయ ప్రాంతాలలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పలుమార్లు మాటు వేసి మిలటరీ జవాన్లు, పారా మిలటరీ జవాన్లను దాడిచేసి హత్య చేశారు. దీనికి ప్రతీగా భద్ర త బలగాలు, మిలటరీ బలగాలు సంయుక్తంగా ఈ ప్రాంతంలో కొంతకాలంగా గస్తీ నిర్వహి స్తూ ముష్కరులపై పైచేయి సాధించసాగాయి. ఇక ఈ ఏడాది జమ్మూ కాశ్మీర్‌లో 60 ఉగ్ర దాడులు జరగగా 32 మంది పౌరులు, 26 మంది భద్రతా బల గాలతో పాటు మొత్తం 122 మంది మరణించారని జమ్మూ కాశ్మీర్ పోలీసు విభాగం వెల్లడించింది.

### భారత రాజ్యాంగంపై వినూత్న ప్రచారం చేపట్టిన కేంద్రం

## రాజ్యాంగం పీఠిక చదివి సర్టిఫికెట్ పొందే అవకాశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తయిన సం దర్భంగా కేంద్ర ప్రభుత్వం ఓ వినూత్న ప్రచార కార్యక్రమం చేపట్టింది. ఈ చారిత్రక మైలు రాయిని పురస్కరించుకుని, రాజ్యాంగ నిర్మాతల దూరదృష్టిని, ఈ పవిత్ర గ్రంథం రూపకల్పనలో వారు చేసిన విశేష కృషిని ప్రజలకు ముఖ్యంగా యువతకు తెలియజేసేందుకు ప్రత్యేక వెబ్‌సైట్ ను రూపొందించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోడీ మన్‌కీబాత్‌లో ప్రస్తావించారు. రాజ్యాంగం పీఠికను చదివి ఆ వీడియోను రికార్డు చేసి వెబ్‌సైట్‌లో షేర్ చేయడం ద్వారా ఓ సర్టిఫికెట్‌ను పొందవచ్చు. ఈ క్యాంపెయిన్‌లో భాగస్వాములయ్యేందుకు వెబ్‌సైట్‌ను సం దర్శించాల్సి ఉంటుంది. వెబ్‌సైట్‌లో హోమ్ పేజీ కి వెళ్లగానే హమారా సంవిధాన్ హమారా స్వాభిమాన్ పేరుతో రాజ్యాంగ పీఠికను ఉం చారు. అక్కడ పార్టిసిపేట్ అనే బటన్‌పై క్లిక్ చేయడం ద్వారా ఎంచుకున్న భాషలో రాజ్యాంగ పీఠికను చదవవచ్చు. సర్టిఫికెట్ పొందాలంటే తొలుత వ్యక్తిగత వివరాలు ఎంటర్ చేయాలి. రాజ్యాంగ పీఠికను చదువుతున్న వీడియోను అక్కడే కెమెరా ఆన్ చేసి రికార్డు చేయాల్సి ఉం టుంది. ఆ తర్వాత వీడియోను అప్‌లోడ్ చేసి సర్టిఫికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హోమ్ పేజీలో నోయువర్ కాన్‌స్టిట్యూషన్ అనే ట్యాబ్ నిక్లిక్ చేస్తే భారత రాజ్యాంగంలోని విభి న్నమైన అంశాలపై ప్రశ్నలుఅడిగి సమాధానాలు తెలుసు కోవచ్చు. కాన్‌స్టిట్యూషన్ అనే బటన్‌పై క్లిక్ చేస్తే రాజ్యాంగ ప్రతిని పొందవచ్చు. నచ్చిన భాషను ఎంచుకుని రాజ్యాంగాన్ని చదవవచ్చు. తెలుగు లో 423పేజీలతో కూడిన రాజ్యాంగం పుస్త కాన్ని పొందవచ్చు. మేకింగ్ ఆఫ్ కాన్‌స్టి ట్యూషన్ అనే ట్యాబ్‌పై క్లిక్‌చేస్తే భారత రాజ్యాంగ రూప కల్పన కోసం రాజ్యాంగ సభలో జరిగిన చర్చలు, అనేక అరుదైన నివేదికలను చూడవచ్చు.

## ఒడిశా నుంచి బస్సులో గంజాయి చాక్లెట్ల తరలింపు: యువకుడి అరెస్టు

### సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో గోవా మద్యం పట్టివేత

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ఒడిషా నుంచి ట్రావెల్స్ బస్సులో గంజాయి చాక్లెట్లు తరలిస్తున్న ఓ యువకుడిని కోదాడ వద్ద అబ్కారీ పోలీసులు అరెస్టు చేశారు, పట్టుబడ్డ యువ కుడిని ఒడిషాకు చెందిన అనిల్ కుమార్‌గా గుర్తించారు. ఇతని వద్ద వెయ్యి గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. చూసేందుకు మామూ లు చాక్లెట్లుగా వున్న గంజాయి చాకెట్లలో లోపలి భాగంలో చిన్న మోతాదులో గంజాయిని వుంచుతారు. కాగా ఈ చాక్లెట్లను అనిల్ కుమార్ తనకు బాగా నమ్మకం వున్న వ్యక్తులకు 30 రూపాయలకు ఒక చాక్లెట్ అమ్ము తున్నాడని తేలింది. నిందితుడిని రిమాండుకు తరలించారు. కాగా మరో ఘటనలో గోవా నుంచి హైదరాబాద్‌కు అక్రమ మద్యం తరలి స్తుండగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అబ్కారీ పోలీసులు పట్టుకున్నారు. గోవా నుంచి సికింద్రాబాద్ వస్తున్న వాస్కోడిగామ ఎక్స్‌ప్రెస్ రైలులో ఈ తనిఖీలు జరిగాయి. ఈ సందర్భంగా 43 మద్యం బాటిళ్లను పలువురు ప్రయాణీకుల వద్ద గుర్తించి వాటిని జప్తు చేశారు. మద్యం బాటిళ్లను అక్రమంగా తరలిస్తున్న వా రిని అబ్కారీ సిబ్బంది అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# కాకినాడ తీరంలో ఆలివ్ రిడ్లే తాబేళ్ల మృతి

## దుర్గంధంపై విచారణకు ఆదేశించిన డి.సిఎం పవన్



**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడ తీరంలో ఇటీవల కాలంలో ఆలివ్ రిడ్లే తాబేళ్ళు మరణిస్తుండటంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచారణకు ఆదేశించారు. దీనిపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. తాబేళ్ళు మృతి చెందడానికి గల కారణాలను తెలుసుకొని, కారకులపై చర్యలు తీసుకోవాలన్నారు. వన్యప్రాణుల పరిరక్షణ చర్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఆదేశించారు.కాకినాడ వాకలపూడి ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న యూనివర్సల్ బయోఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నుంచి కాలుష్యకారక దుర్గంధం వెలువడడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని రోజులుగా సంస్థ నుంచి ఘాటైన, దుర్గంధపూరిత వాయువులు విడుదల విషయంపై ఉప ముఖ్యమంత్రి పర్యావరణ, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్ కృష్ణయ్య, పీసీబీ కాకినాడ రీజనల్ ఆఫీసర్ శంకరరావుతో ఫోన్లో మాట్లాడారు. యూనివర్సల్ బయోఫ్యూయల్స్ సంస్థ కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తుందో? లేదో? పరిశీలించి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలకు వాయు కాలుష్య సమస్యలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల మేరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పరిశీలన చేపట్టారు నిబంధనలకు విరుద్ధంగా ముడి పదార్థాలు వాడుతున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఫలితంగా ఘాటైన, దుర్గంధపూరిత వాయువులు వెలువడుతున్నాయని తేలింది. దీనిపై మరింత లోతుగా తనిఖీలు చేస్తున్నట్లు అధికారులు తెలియచేశారు.

# కూచిపూడి నాట్యానికి ప్రభుత్వం చేయూత

## మంత్రి దుర్గేష్ హామీ

**విజయవాడ, డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** కూచిపూడి నృత్యం అజరామరంగా విరాజిల్లే విధంగా చేసే బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. . కృష్ణా జిల్లా మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలో ఆదివారం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళాపీఠంలో చిత్రపటాలను సందర్శించి, నూతన స్థూపాన్ని ఆవిష్కరించారు.అనంతరం నృత్య ప్రదర్శనలు వీక్షించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, మైన్స్ ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామ కృష్ణంరాజు, స్థానిక ఎమ్మెల్యే వర్లకుమార్ రాజు కల్చరల్ కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాటాడారు. 50 అడుగుల ఏకశిలపై కూచిపూడి నృత్య భంగిమలతో పతాకాన్ని ప్రపంచానికి సమర్పించడం అద్భుతమని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కూచిపూడి నృత్యం ఆవిర్భవించిన ఏపీలో ఆదరణ లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మనది అని చెప్పుకొని సాంస్కృతిక, సాంప్రదాయ కళలు అంతరించిపోకుండా చూసుకునే బాధ్యత అందరిపై ఉందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కూచిపూడి నృత్యాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లే బాధ్యత జిల్లా వాసిగా తాను తీసుకుంటానని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కళల గురించి ఎప్పుడు మాట్లాడిన నోటి వెంట ముందుగా వచ్చేది కూచిపూడి గురించే అని గుర్తుచేశారు. కూచిపూడి నృత్య కళాకారులను ప్రోత్సహించేలా... ప్రభుత్వ ఉద్యోగాల్లో వారికి అవకాశం కల్పించేలా కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.



సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళాపీఠంలో చిత్రపటాల ప్రదర్శన ప్రారంభిస్తున్న మంత్రి దుర్గేష్, ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు

రాష్ట్రంలోని అన్ని శాఖల సమన్వయంతో, స్థలాలు కేటాయించి కూచిపూడి క్షేత్రాల ఏర్పాటుతో భావితరాలకు కూచిపూడి నృత్యాన్ని చేరువ చేసేందుకు కృషి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

ఆంధ్ర సాంప్రదాయ నృత్య కళ కూచిపూడిని అత్యున్నత స్థాయికు తీసుకెళ్లడంలో ఎందరో మహానుభావులు తమ జీవితాలను అంకితం చేశారని ఏపీ డిప్యూటీ స్పీకర్, ఉండి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యానించారు. మూడు దశాబ్దాల క్రితం సిద్ధేంద్ర యోగి క్షేత్రం మీదుగా ఆవిర్భవించిన కూచిపూడి నృత్యం నేడు ప్రపంచవ్యాప్తంగా దశదిశలా విరాజిల్లుతుందని తెలిపారు. భాషకు, సంస్కృతికి ప్రాధాన్యత ఇచ్చే ప్రజలు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారని చెప్పారు. దురదృష్టవశాత్తు మన భాషను, సంస్కృతిని, సాంప్రదాయాన్ని అంతం చేసే ప్రభుత్వమే ఐదేళ్లగా ఉందని నాలాంటి వాళ్లు ఎంతో బాధపడే వాళ్లమని.. కానీ నేడు వాటిని కాపాడే ప్రభుత్వం రావడం ఎంతో సంతోషకరంగా ఉందని రఘురామకృష్ణం రాజు పేర్కొన్నారు.

# నేడు కొత్త డిఆర్ఎం బాధ్యతలు స్వీకరణ

## బెంగళూరు కంటోన్మెంట్-విజయవాడ-బెంగళూరు కంటోన్మెంట్ పాసింజర్ రైలును తక్షణమే పునరుద్ధరించాలి



**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 29,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్గా నియమితులైన చంద్రశేఖర్ గుప్తా నేడు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందరర్భంగా ఆయన రాకకై డివిజన్ పరిధిలోని కీలకమైన పలు సమస్యలు పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర పునఃర్వ్యవస్థీకరణ అనంతరం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి రాకపోకలు సాగించే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కానీ డిమాండ్ సరిపడా రైళ్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోవిడ్-19 మహమ్మారిలో రద్దు చేసిన బెంగళూరు కంటోన్మెంట్-విజయవాడ-బెంగళూరు కంటోన్మెంట్ మధ్య నడిపిన పాసింజర్ 57333/34పాసింజర్ రైలు సర్వీసులను తక్షణమే పునరుద్దరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే విజయవాడ-హుబ్లీ-విజయవాడ మధ్య తిరిగే 17225/26 అమరావతి ఎక్స్ప్రెస్కు ఈ ఏడాది జనవరి 12నుంచి నర్సాపురం వరకు పొడిగించారు. కానీ స్లీపర్,జనరల్ క్లాస్ బోగీలను మాత్రం పెంచుకోవడంతో డిమాండ్ తగినన్ని బోగీలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతకల్లు మీదుగా తిరిగే రైలు సర్వీసులను గుత్తి మీదుగా మళ్లించడంతో గుంతకల్లుకు వచ్చే రైళ్ల సంఖ్య తగ్గడంతో రైల్వే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోట్ల రూపాయల బడ్జెట్ గల స్థానిక డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్,గుండెజబ్బుల నిర్ధారణకు సంబంధించిన 2డి ఇకో,సిటి,ఎంఆర్ఐ స్కానింగ్లాంటి పరికరాలు/సదుపాయాలు లేకపోవడంతో వీటికై కర్నూలు, అనంతపురం,హైదరాబాద్లకు వెళ్లాల్సిన పరిస్థితి. గుంతకల్లు రైల్వే స్టేషన్లో వివిధ ప్రాంతాల నుంచి నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులు ముఖ్యంగా వృద్దులు,హృద్రోగ పేషెంట్లు,గర్భిణిస్త్రీలు రిటైరింగ్ రూములకు వెళ్లేందుకు లిఫ్ట్ సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఒకటవ నెంబర్ ప్లాట్ఫాంలో లిఫ్ట్ సదుపాయం ఎలాగో ఉంది. ఈ లిఫ్ట్ నుంచి రిటైరింగ్ రూములకు వెళ్లేందుకు కనెక్టివిటీ లేదు. 25మీటర్ల పాత్ వే ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. ప్రతి ఏటా కొత్త రైలు సర్వీసులు వస్తున్న అందుకనుగుణంగా సిబ్బంది సంఖ్య లేదు. ఖాళీల సమస్య సరే సరి. ఈ సమస్యలన్నింటికీ పరిష్కరించవలసిన బాధ్యత నేడు డిఆర్ఎంగా పదవీ బాధ్యతలు చేపట్టనున్న చంద్రశేఖర్గుప్తాపై ఎంతైనా ఉంది.

# కల్తీ లేని, రుచికరమైన ఆహారాన్ని అందించండి

## చిరు వ్యాపారులు, వీధి విక్రయదారులకు కేంద్ర సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జయదేవ్ పిలుపు

**తిరుపతి కలెక్టరేట్, డిసెంబరు 29 ప్రభాతవార్త :** కల్తీ లేని రుచికరమైన ఆహార పదార్థాలను ఆహార ప్రియులకు అందించాల్సిన బాధ్యత తినుబండారాల విక్రయదారులు, వీధి విక్రయ,చిరు వ్యాపారులపై ఉందని కేంద్ర ఆయుష్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ తెలియజేశారు. స్థానిక తిరుపతి కలెక్టరేట్లో ఆదివారం ఉదయం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, ఏపీ ఆహార భద్రత ప్రమాణాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆహార భద్రత, ప్రమాణాలపై తినుబండారాల చిరువ్యాపారులు, వీధి వ్యాపారులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ ప్రసిద్ధ తిరుమల శ్రీవారు కొలువైన తిరుపతి పుణ్యక్షేత్రం నందు వీధి వ్యాపారుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. దేశంలో అమృత్ కాల్ సమయం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కొనసాగుతోందన్నారు. ప్రాజెక్ట్ క్లీన్ స్ట్రీట్ ఫుడ్ ఇనిషియేటివ్లో భాగంగా ప్రజలకు శుచికరమైన, నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంగా వీధి, చిరు వ్యాపారస్తులకు కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలు చేపట్టి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా 100 స్ట్రీట్స్ ఫుడ్ హబ్స్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందనీ, అందులో కడప, తిరుపతి, విజయవాడ, విశాఖ పట్నం జిల్లాల్లో ఏపి రాష్ట్రానికి కేటాయించడం జరిగిందని తెలిపారు.

ఇందులో భాగంగా వీధి, చిరు వ్యాపారులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్కు ఆన్లైన్లో ఉచితంగా దరఖాస్తు చేసుకుని లైసెన్సులు పొందవచ్చునని సూచించారు. అనంతరం వీధి, చిరు వ్యాపారులతో ఆయన ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారితో గ్రూపు ఫోటో తీసుకున్నారు.



వీధి, చిరు వ్యాపారులతో కేంద్ర సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జయదేవ్

ఈ కార్యక్రమంలో సౌత్ రీజనల్ డైరెక్టర్ పంచమ్ జాయింట్ ఫుడ్ కంట్రోలర్ ఐపీఎం ఏపీ ఎన్. పూర్ణ చంద్రరావు, తెలంగాణ డెప్యూటీ డైరెక్టర్ బాలు నాయక్, తిరుపతి జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, తిరుపతి అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు, ట్రైనర్ డాక్టర్ ఆంజనేయులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు మద్దిలేటి, జగదీష్, నర్మద, తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో రాహుకేతు దోష నివారణ పూజలు



**శ్రీకాళహస్తి,డిసెంబరు 29 ప్రభాతవార్త:** 'బాబోయ్ ఇదేక్కడి జనం. వరుస సెలవులతో శ్రీకాళహస్తీశ్వరాయం కిట కిట.' ముఖ్యంగా సన్నిధివీధిలోని నాల్గవ గేటు వద్ద పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.ఆదివారం 5వేల పూజలు జరగటం గమనించదగ్గ విషయం. సాధారణంగానే శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో హాజరౌతారు. అయితే వరుస సెలవులతో రెండు రోజులుగా ఆలయం భక్తులతో కిట కిట లాడుతుంది. అధికారిక సమాచారం మేరకు ఆదివారం సుమారు 30వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు రికార్డు.శివరాత్రిని మరపించాయి.ఏ గేటు నుంచి చూసినా చీమల దండులా భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనాలకు పూజలకు బారులు తీరారు.

**రికార్డు స్థాయిలో పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది.ఈనేపథ్యంలో శనివారం ఆలయంలో రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారిసంఖ్య 2831 ఉంది, కాగా రూ.750ల టిక్కెట్లుకొనుగోలు చేసి పూజలు చేసుకున్న వారి సంఖ్య 1041 రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన వారి సంఖ్య 296, రూ.2500 టిక్కెట్లతోపూజలు చేసుకున్నవార 282, రూ.5000ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు 102 మంది పూజలు చేయించుకున్నారు. కాగా అభిషేకాలు కూడా గణనీయంగా జరిగినట్లు అధికారులుప్రకటించారు. అభిషేకాలు 100 జరుగగా సాయంత్రం నిర్వహించే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 37 ఇక శనీశ్వరాభిషేకాలు 232 జరిగాయి. ప్రత్యేక దర్శన టిక్కెట్లు 6422 ప్రసాదాలు సుమారు 30 వేలు అమ్మకాలు జరిగాయి.

**సన్నిధివీధిలో గందరగోళం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల పరిస్థితి సన్నిధివీధిలో గందరగోళంగా మారుతుంది. వాస్తు రీత్యా ఈ ఆలయం అప్రదిక్షణ క్షేత్రం. కాబట్టి శాస్త్ర ప్రకారం బిక్షాల గాలిగోపురం నుంచి భక్తులు ప్రవేశించాలి. అయితే కొందరు అధికారుల తీరుతో దర్శనాలను నాల్గవగేటు నుంచి వస్తున్నారు. విఐపిలుకూడా ఇదే దారిలో వస్తున్నారు. దాంతో నాల్గవ గేటు వద్ద పరిస్తితి ఆగమ్యగోచరంగా మారుతుంది. ఇక్కడ ఓ వైపు బస్సులు, మరో వైపు విఐపిల వాహనాలతో కిట కిట లాడుతున్నాయి. ఇక ఆటోలు వ్యాపారాల కోసం ఇక్కడ తిష్టవేయటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. మాస్టర్ ప్లాన్ అమలులో ఆలయానికి దక్షిణం వైపు ఉన్న స్థలాలనుసేకరిస్తామని అధికారులు చెబుతున్నారు.ఇది జరిగితే తప్ప ఇక్కడ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం ఉండదు.

# దుర్గమ్మకు 3కిలోల వెండి కానుక

**ఇంద్రకీలాద్రి, డిసెంబరు 29, ప్రభాతవార్త :** దుర్గమ్మవారికి ఆదివారం వినుకొండకు చెందిన ఎంవి ఫణీంద్ర, కుటుంబసభ్యులతో కలిసి 3కిలోల బరువైన 5 వెండి బార్లను కానుకగా అం దించారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**భక్తుల రద్దీ:** ఇంద్రకీలాద్రి ప్రాంగణంలో ఆదివారం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తుల రద్దీ నెలకొంది. శ్రీ అమ్మవారి నిత్యార్జిత సేవలైన శాంతికళ్యాణం, లక్ష కుంకుమార్చన, ఖడ్గమాలార్చన, చండీహోమం, తదితర సేవల్లో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఇఓ కెఎస్ రామారావు ఆలయ ప్రాంగణమంతా పర్యటిస్తూ ఎప్పటికప్పుడు భక్తుల రద్దీకి తగ్గట్లుగా నిర్ణయం తీసుకుని త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటి ఇఓ రత్నరాజు ఎం రత్నరాజు కూడా పాల్గొని భక్తుల రద్దీని పరిశీలించి సౌకర్యాలను పరిశీలించారు.

**వేదోక్తంగా సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం వేదోక్తంగా సూర్యఉపాసన సేవను నిర్వహించారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో జరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి రు1లక్షను, 1009 గ్రాముల వెండి బార్లను విరాళంగా ఇఓ కెఎస్ రామారావుకు ఆదివారం మదనపల్లికి చెందిన వి మురళీధర్ అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మ సేవలో విఐపిలు:** రాష్ట్ర హైకోర్టు



న్యాయమూర్తి జస్టిస్ బి ఎస్ భానుమతి ఆదివారం దుర్గమ్మను దర్శించుకున్నారు. అలాగే దుర్గమ్మవారిని ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మ సన్నిధిలో నృత్యనీరాజనం:** దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం జరిగిన నృత్యనీరాజనం భక్తులను అలరించింది. హైదరబాద్‌కు చెందిన అపర్ణ ధూళిపాళ నేతృత్వంలో 10 మంది శిష్యబృందం ప్రదర్శించిన జయము, జయము, జయజయదుర్గే తరంగం, నాట్యహేల, కందళాయతాక్షి, థిల్లానలు అద్భుత ప్రశంసలందుకుంది.

# డ్రోన్ల ద్వారా సూక్ష్మ పోషకాల పిచికారీ



**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిని హరిత రాజధానిగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది. ప్రభుత్వం ఆధునిక పద్ధతులను అవలంబిస్తోంది. సీడ్ యాక్సెస్ రహదారి వెంట ఉన్న బఫర్ జోన్ లో పది కిలోమీటర్ల పచ్చదనాన్ని సీఆర్ డీఏ అధికారులు గతంలో అభివృద్ధి చేశారు. డ్రోన్ల ద్వారా పచ్చదనం పరిరక్షణ ప్రయోగం ఫలితాన్ని ఇచ్చింది. సీడ్ యాక్సెస్ రోడ్డు వెంట ఉన్న చెట్లపై సూక్ష్మ పోషకాలను పిచికారి చేశారు. దీంతో ఇకపై ఇదే విధంగా డ్రోన్ల సాయంతో సమర్థంగా పర్యవేక్షించాలని ఏడీసీ (అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్) నిర్ణయించింది. అందుకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధను చూపుతోంది. వీటి పర్యవేక్షణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తోంది.రాజధానిలో డ్రోన్లతో పచ్చదనం, పరిరక్షణ పెంచే ప్రక్రియను సీఆర్ డీఏ అధికారులు ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. అమరావతి లోని సీడ్ యాక్సెస్ రహదారి పక్కనే ఉన్న చెట్లకు డ్రోన్ల ద్వారా సూక్ష్మ పోషకాలు అందించేందుకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు నిర్ణయించారు. రాజధానిలో సీడ్ యాక్సెస్ రోడ్డు వెంట ఉన్న బఫర్ జోన్‌లో గతంలో టీడీపీ ప్రభుత్వం 10 కి.మీ మేర పచ్చదనాన్ని అభివృద్ధి చేసింది. ఆ తర్వాత వచ్చిన వైఎస్సార్సీపీ సర్కారు దీనిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో చెట్లు ఎండిపోయాయి. అమరావతి పునర్నిర్మాణ పనులను కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో భాగంగా పచ్చదనాన్ని పెంచేందుకు చర్యలు ప్రారంభించింది. డ్రోన్లను విస్తృతంగా ఉపయోగించుకోవాలన్న సీఎం చంద్రబాబు ఆలోచనల మేరకు ఏడీసీ సీఎండీ లక్ష్మీపార్థసారథి రాజధానిలో పచ్చదనం పరిరక్షణకు ఉపయోగించాలని నిర్ణయించారు. ప్రయోగాత్మకంగా దాదాపు కిలోమీటరు మేర చెట్లపై డ్రోన్ సాయంతో పోషకాలను పిచికారీ చేయించారు. దీని వల్ల చాలా సమయం ఆదా అవుతుందని చెబుతున్నారు. ఒక్కో డ్రోన్ సుమారు 25 నిమిషాలు నిర్విరామంగా గాలిలో ఎగురుతూ పోషకాలు పిచికారీ చేస్తోంది. గంటకు దాదాపు 36 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. త్వరలో అమరావతిలో నిర్మించనున్న ప్రధాన రహదారులపై అభివృద్ధి చేయనున్న పచ్చదనం సంరక్షణకూ డ్రోన్లను వినియోగించనున్నారు.

# పే అండ్ అకౌంట్స్ ఆఫీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హరినాథ్ బాబు ప్యానల్ ఏకగ్రీవం

**విజయవాడ.డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పే అండ్ అకౌంట్స్ (వర్క్స్ ఎకౌంటు) ఎంప్లాయిస్ అసోసియేషన్, అమరావతి రాష్ట్ర సంఘం ఎన్నికలలో ఆర్ఎస్ హరినాథ్ బాబు మరియు రమణారెడ్డి ప్యానల్ కూడిన 15 మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘ అధ్యక్షుడు ఎన్నికల అధికారి ఏ విద్యాసాగర్ ప్రకటించారు. స్థానిక గాంధీనగర్ ఎన్జీవో హోమ్ లో జరిగిన ఎన్నికల కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఏ విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పే అకౌంట్స్ ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారని, మొత్తం 15 పోస్టులకు ఎన్నిక జరిగిందని 15 పోస్టులకు గాని ఆర్ఎస్ హరినాథ్ పానాలకు చెందిన 15 మంది సభ్యులు మాత్రమే నామినేషన్ వేసినందున ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ప్రకటిస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రకటనకు ముందు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ఉద్యోగులతో రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా శాసన మండలి సభ్యులు మాజీ ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పి అశోక్ బాబు వ్యవహరించారు.



పే అండ్ అకౌంట్స్ ఆఫీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎన్జీవోస్ నాయకుడు విద్యాసాగర్


ఉద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యలపై దృష్టి సారిస్తామని వాటి అన్నిటిని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తామని అధ్యక్షుడు ఆర్ఎస్ హరినాథ్ ఆధ్వర్యంలో అసోసియేషన్ యొక్క సమస్యలన్నీ ఈ మూడు సంవత్సరాల్లో పరిష్కారం అవుతాయి అన్న ఆశ భావన వ్యక్తం చేశారు. ఎన్నికల కార్యక్రమం తర్వాత ఎన్నికకాబడిన సభ్యులందరితో ఎన్నికల అధికారి, సహాయ ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్య క్రమానికి సహాయ ఎన్నికల అధికారిగా ఎన్టీఆర్ జిల్లా ఎన్జిజీవో సంఘ కార్యదర్శి డి సత్యనా రాయణ రెడ్డి ఎన్నికల పరిశీలకుడిగా టి గోపాల కృష్ణ వ్యవహరించారు.

# ఆ కేసులు తప్పని నిరూపించుకుని గడ్డం తీసుకుంటా

## తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, డిసెంబరు 29 ప్రభాతవార్త బ్యూరో** వైసీపీ హయాంలో ఎన్నో తప్పుడు కేసులు పెట్టి నన్ను ఇబ్బందులకు గురి చేశారని అందుకే నేను గడ్డం పెంచుతున్నాను ఊరికే కాదు, నా తప్పులు లేవని నిరూపించుకున్న రోజు నేను గడ్డం తీసేస్తానని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. మాజీ మంత్రి పేర్ని నాని, వైసీపీ హయాంలో మా మీద ఎన్నో తప్పుడు కేసులు పెట్టించారని ఇప్పుడు దొంగ ఏడుపులు ఏడుస్తున్నాడని పేర్ని నానిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఆదివారం అనంతపురంలోని లక్ష్మినగర్‌లోగల తన స్వగృహంలో విలేకర్ల సమావేశంలో జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆడవాళ్ల గురించి నువ్వా మాట్లాడేది.. మర్చిపోయావా పేర్ని నాని అంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై జెసి ప్రభాకర్‌రెడ్డి విరుచుకు పడ్డారు. వైసీపీ హయాంలో ట్రాన్స్‌పోర్ట్ వాహనాలకు సంబంధించి తనపై నమోదైన కేసులను చూపుతూ జెసి ప్రభాకర్‌రెడ్డి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. వైసీపీ హయాంలో మామీద కేసులు పెట్టినప్పుడు మాకు ఆడవాళ్లు, కుటుంబం లేదనుకున్నావా అంటూ ఆయన పేర్ని నానిని ప్రశ్నించారు. నేను కూడా మీ ఆడవాళ్ల గురించి



మాట్లాడగలను, అయినా సభ్యతతో మాట్లాడటం లేదు. విక్టోరియా ఎవరు బందరు, మచిలీపట్నంలో అడిగితే చెబుతారని ఆయన ఆరోపించారు. వైసీపీ హయాంలో నామీద, నా భార్య, కొడుకు, కోడలుపై మీరు కేసులు పెట్టడం కనపడలేదా అని ఆయన మాజీ మంత్రి పేర్ని నానిని ప్రశ్నించారు. మా తల్లి భువనేశ్వరి ఎక్కడా బయట కనపడలేదు, మీరు బయటకు వచ్చేలా చేశారని ఆయన చెప్పారు. తమ నేత చంద్రబాబు వయస్సును కూడా చూడకుండా టైం కూడా ఇవ్వకుండా అర్ధరాత్రి అరెస్టు చేశారు కదా అంటూ జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడు అని ఎన్నో సార్లు నీవు అనలేదా అంటూ ఆయన మాజీ మంత్రి పేర్ని నానిని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ లీగల్‌గా పెళ్లి చేసుకున్నారు. నీ గురించి చెబితే చాలా ఉంది. నీ బ్యాటరీ సరిగా లేదు, మీ ఆడాళ్ల గురించి నేను మాట్లాడనని ఆయన వెల్లడించారు.

# విఆర్‌ఒల సమస్యలను పరిష్కరించాలి: భూపతి రాజు

**విజయవాడ, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ఇతర శాఖాధికారుల పెత్తనంపై తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు లు తెలిపారు. పెరిగిన పనివత్తిడి వల్ల పలువురు విఆర్‌ఓలు మరణిస్తున్నారని, విఆర్‌వోలపై పని వత్తిడి తగ్గించాలన్నారు. విజయవాడలో మీడియాతో ఆయన ఆదివారం మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ డైరెక్టర్ బయోమెట్రిక్ ద్వారా జీతాల చెల్లింపుపై ఇచ్చిన మెమోను నిలిపేయాలన్నారు. గ్రేడ్1, 2 విఆర్‌వోలకు ఛీఫ్‌సెక్రటరీ ఇచ్చిన ఏపి ఎఫ్‌ఆర్‌ఎస్‌లో గ్రామ రెవెన్యూ అధికారుల బయోమెట్రిక్ వేసుకునే లా ఆదేశాలివ్వాలన్నారు. ఖాళీగా వున్న సీనియర్ అసిస్టెంట్ పోస్టుల్లో అర్హులైన విఆర్‌వోలను నియమించాలని, ఖాళీగా వున్న 1200 గ్రేడ్1 విఆర్‌వో పోస్టులు భర్తీచేయాలని డిమాండ్ చేశారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ నుండి విఆర్‌వోలను వేరుచేసి, ప్రతి గ్రామ చావిడిల్లో వున్న విఆర్‌ఓ కార్యాలయాలను పునరుద్దరించి అక్కడ విధులు నిర్వహించే సదుపాయాలు కల్పించాలని, రెవెన్యూ లైన్ డిపార్ట్‌మెంట్‌కు విఆర్‌ఒలను బదిలీ చేయడం గురించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రేడ్1, 2 విఆర్‌వోలకు డిడిఓ గా తహసీల్దార్ వుండేలా నిర్ణయం తీసుకోవాలని, విఆర్‌వోలు ఖర్చుచేస్తున్న బిల్లులకు నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఎన్నికలహామీ మేరకు ఉపముఖ్యమంత్రి సిపిఎస్ పై శాశ్వత పరిష్కారం చేయాలని, తదితర తమ సమస్య లను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మిరియాల లక్ష్మినారాయణ, బి మురళీకృష్ణ, రాష్ట్ర ఇసి మెంబర్ ఎం అప్పలనాయుడు, రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీ ఎల్ రాధాకృష్ణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెఎస్‌వి చైతన్య, కృష్ణాజిల్లా ప్రెసిడెంట్ అర్జునరావు, అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న భూపతిరాజు రవీంద్రరాజు


ఆదివారం స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

## కన్నులపండువగా కొమురవెల్లి మల్లన్న కళ్యాణోత్సవం

### స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఆలయ అర్చకులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/ కొమురవెల్లి, డిసెంబరు 29, ప్రభాతవార్త:** భక్తుల కొంగు బంగారం కొమురవెల్లి మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి క్షేత్రంలో ఆదివారం ఉదయం 10.45 నిమిషాలకు కనుల పండువగా జరిగింది. స్వామివారి కళ్యాణానికి ప్రభుత్వ తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు ఆలయ అర్చకులు సమర్పించారు. దేవాలయ ప్రాం గణంలోని తోటబావి వద్ద ఏర్పాటు చేసిన కల్యాణ వేదిక వద్ద వైదికుల మంత్రోచ్ఛారణలు, భాజాభజంత్రీలతో స్వామివారి కల్యాణాన్ని వెండి సింహాసనంపై కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించడానికి రాష్ట్ర నలుమూల నుంచి కాకుండా పొరుగురాష్ట్రాల నుంచి భక్తజనం వేలాదిగా మల్లన్న దేవాలయానికి తరిలివచ్చారు. ఆలయ పరిసర ప్రాంతాలు మల్లన్న శరణుశరణు అంటూ జయజయధ్వానాలు, స్వామి నామస్మరణతో మార్మోగాయి. స్వామివారి కల్యాణోత్సవాన్ని వీరశైవ ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించారు. గర్భాలయంలో స్వామి కళ్యాణం నిర్వహిం చగా స్వామి తరపున పడిగన్నగారి వంశస్థులు మల్లేశం బాలమణి, అమ్మ వార్ల తరపున మహాదేవుని వంశస్థులు మహాదేవుని రవిసింధుజ కన్యాదానం స్వీకరించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను అర్చ కులు ఆలయ నుంచి పోలీసు బొమ్మ, రాతిగీరలు, ఆలయ పరిసరాలలో ఊరేగించారు. మేళా తాళలు, కొలాటాలు, చెక్క భజనలు, వేద పాఠశాల విద్యార్థుల శివ కీర్తనలు, ఆలయ అర్చకుల మంత్రోచ్ఛారణలతో కల్యాణవేదిక వద్దకు తీసుక వచ్చారు. అమ్మవారి తరపున మహాదేవుని భాస్కర్ శ్రీలత, స్వామి వారి తరపున పడిగన్న అంజనేయులు అర్చన కన్యాదానం స్వీకరించారు. వీరశైవ ఆగమ పండితులు, పురోహితులు, నందుల మఠం శశిభూషణ సిద్దాంతి స్వామిలతోపాటు ఆగమ పాఠశాల వేదపండితులు, విద్యార్థులు స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భువనగిరి ఎంపి కిరణ్ కుమార్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, చామకూర మల్లారెడ్డి, వైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా మంత్రులు, జిల్లా కలెక్టర్ ఎవరూ కళ్యాణానికి హాజరుకాకపోవడంతో ఆలయ అర్చకులే స్వామి వారికి ప్రభుత్వపక్షాన పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.



## రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే యుద్ధమే

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి, ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై యుద్ధమే చేసా _మని హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం కాచిగూడలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ ర్యాగ అరుణ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన బీసీ సంఘాల రాష్ట్ర స్థాయి సమాశానికి ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా స్థానిక సంస్థ లలో బీసీ రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతానికి పెంచాలన్నారు. పార్లమెంట్లో బీసీ బిల్లుకై రాష్ట్ర ప్రభుత్వం ఆఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి పంపి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. పూర్తిస్థాయిలో జనాభా లెక్కలు సేకరించిన తర్వా తనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## సందేహం లేదు... రాబోయేది గులాబీ జెండా శకమే

### నిజామాబాద్‌లో పర్యటించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 29:** రాష్ట్రంలో రాబోయేది గులాబీ జెండా శకమేనని, అందులో ఎలాంటి సందేహం లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చాల రోజుల తర్వాత ఆమె నిజామాబాద్ పర్యటన చేశారు. ఆదివారం అక్కడ జరిగిన బహిరంగసభలో మాట్లాడిన ఆమె.. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానేనని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసాపై ప్రభుత్వం మాట్లాడటం లేదని, గురుకులాలను నడపడానికి కూడా ప్రభుత్వానికి చేతకావడం లేదని మండిపడ్డారు. గురుకులాలను సక్రమంగా నిర్వహించలేక ఇప్పటికే 57 మంది పిల్లలను పొట్టనపెట్టుకున్నారని కవిత విమర్శించారు. ఇంకా ఎంత మందిని పొట్టనపెట్టుకుంటారని ప్రశ్నించారు. ఉద్యోగాల పేరిట సీఎం రేవంత్ రెడ్డి యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పటివరకు కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లకే పరీక్షలు నిర్వహిస్తోందని ఎద్దేవా చేశారు. ఆటో కార్మికులకు ఇబ్బందులు అన్నీఇన్నీ కాదని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఉచిత సదుపాయం కల్పించిన ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల సంఖ్యను తగ్గించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి... ఏపీ సీఎం చంద్రబాబు శిష్యుడని అన్నారు. రేవంత్ సర్కారు తెలంగాణ తల్లి స్థానంలో కాంగ్రెస్ మాతను ఏర్పాటు చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మన పొట్టమీద కొట్టడమే కాదని, మన సంస్కృతిపై కూడా దాడి చేస్తున్నదని విమర్శించారు.

ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నిర్బంధాలకు పాల్పడినా భయపడే ప్రసక్తే లేదని, మళ్లొకసారి నిజామాబాద్ దమ్ము ఏమిటో సీఎం రేవంత్ రెడ్డికి రుచి చూపిద్దామని కవిత పిలుపునిచ్చారు. అనేక ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా పిడికిలి ఎత్తి, అన్నీ ఎదిరించి వచ్చానని, తాను నిప్పులాంటి నిజామాబాద్ బిడ్డనని, దేనికీ భయపడనని అన్నారు. తాము ఏ తప్పు చేయలేదని, కాబట్టి భయపడే ప్రసక్తే లేదని కవిత అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ కార్యకర్తలు నిప్పు కణికల్లా బయటికి వస్తారని చెప్పారు. కేంద్రాన్ని ఎదురించి ప్రశ్నిస్తే బీజేపీ కేసులు పెడుతోందని విమర్శించారు.

ఇక రాష్ట్రంలో అక్రమ కేసులపై గురించి అయితే చెప్పనవసరం లేదని, సీఎం పేరు మర్చిపోయినా.. రైతులు భూములు ఇవ్వకపోయినా కేసులు పెడుతున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎందుకింత భయమని ప్రశ్నించారు. బరువు ఎత్తుకున్నోడు ఓపికతో ఉండాలని, సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర ఆ ఓపిక లేదని కవిత విమర్శించారు. ప్రజల ఇబ్బందులను పరిష్కరించడానికే అధికారం ఇచ్చారన్న విషయాన్ని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మరిచిపోయాయని ఎద్దేవా చేశారు.

# ఆర్థిక ఇబ్బందులు ప్రతిభాపాటవాలకు ప్రతిబంధకం కావొద్దు

### నిరుపేద అర్కిటెక్ట్ విద్యార్థిని ప్రణవి ఇటలీ విద్యకు ఆర్థిక సహాయం: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులు పేదల ప్రతిభాపాటవాలకు ప్రతిబంధకం కావొద్దని మానవవనరులను సమర్థంగా ఉపయోగించుకొని సామాజిక అభివృద్ధిలో వారిని భాగస్వామ్యులు చేస్తే మరింత గొప్ప ఆవిష్కరణలు వస్తాయని ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రణవి అనే విద్యార్థికి ఆయన అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థికి ఇటలిలో అర్కిటెక్ట్ విద్యకు అవకాశం రావడం గొప్ప అని అన్నారు. ఆ విద్యార్థిని నన్ను కలిసి నాకు ఇటలిలోని ప్రఖ్యాత విద్యా సంస్థ పాలిటెన్సికో డిటోరినో (పాలిటోలో అర్కిటెక్చర్ కన్‌స్ట్రక్షన్‌లో మాస్టర్స్‌లో సీటో ్చింది తెలిపారని మంత్రి వివరించారు. కానీ, ఆర్థికంగా మా కుటుంబం అంత భరించేస్థితిలో లేదు అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రణవి చొల్లేటి అనే విద్యార్థిని విన్నవించుకోవడంతో, ఉదయం ఇంటికి పిలిపించుకొని లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అందించడమే కాదు, నీ చదువుకు అండగా ఉంటా అంటూ భరోసా ఇచ్చారు. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థి చదువు ఆగిపోతే వారి జీవితం ఆగిపోతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదనవ్యక్తం చేశారు. ప్రతిభ కలిగిన ఏ విద్యార్థి చదువు ఆగిపోకుడదని తెలిపిన ఆయన ఆకాంక్షించారు. జీవితాలను మార్చే ఆయుధం చదువు ఒక్కటేనని అయన అన్నారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సహాయంపై ప్రణవి ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి నా పరిస్థితి ఇలా ఉందని తెలియగానే స్పందించి నువ్వెం భయపడకు ప్రణవి, నేనున్నా అని భరోసా ఇచ్చారని ఆమె అన్నారు. ఈ రోజు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. మంత్రి అందించిన తోడ్పాటుతో ఉన్నత చదువులు పూర్తి చేసి జీవితంలో స్థిరపడి నాలాంటి వాళ్లకు తోడుగా ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. కోమటిరెడ్డి సర్ ఇప్పటికే ప్రతిభ కలిగి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఎందరో విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని వారి మంచి మనసుకు ధన్యవాదాలు తెలు పుతున్నట్లు ప్రణవి తెలిపారు.


ఆదివారం ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థిని ప్రణవి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

# ప్రత్యేక అసెంబ్లీతో గొప్పమేధావికి ఘననివాళి

### మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను గుర్తుచేసుకోవడం తెలంగాణీయుల బాధ్యత

### నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త :** మాజీ ప్రధానమంత్రి తెలంగాణ రాష్ట్ర సృష్టికర్త మన్మోహన్ సింగ్ మృతిచెందడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో సంతాప దినాలు ప్రకటించడమే కాకుండా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి గొప్ప మేధావికి తెలంగాణ రాష్ట్రం చేస్తున్న ఘన నివాళి ఇవ్వడానికి వేదిక ఏర్పాటు చేశారని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి అన్నారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్‌ను గుర్తు చేస్కోవడం మన బాధ్యత అని ఆయన అన్నారు. ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం మన్మోహన్‌సింగ్‌కు సంతాపాన్ని తెలియజేసేందుకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటుచేయడం చాలా ముఖ్యమైన అంశంఅని వివరించారు. మన్మోహన్ సరళీకృత ఆర్థిక పితామహుడు ఆయన కారణంగానే దేశంలో ఆర్థిక సంస్కరణలు మొదలైనాయి, గ్లోబలైజేషన్‌లో ఆయన పాత్రను భవిష్యత్ తరాలకు తెలిసేలా అధికారికంగా అసెంబ్లీలో తీర్మానం చేయడం స్వాగతించాల్సిన అంశం అని మల్లురవి అన్నారు. ఆర్థిక మార్గదర్శిగా, భవిష్యత్ భారత్ కోసం తన మేధ సంపత్తిని ఉపయోగించి పటిష్టమైన ఆర్థిక పునాదులు వేసిన మన్మోహన్ సింగ్‌ను భారతదేశం ఎప్పటికి మరిచిపోదని ఆయన పేర్కొన్నారు. ఆహార భద్రత చట్టం, పని హక్కు, విద్య హక్కు చట్టం, సమాచార హక్కు లాంటి అనేక విప్లవాత్మక చట్టాలు తెచ్చిన మన్మోహన్ సింగ్ నేటి తరానికి ఆదర్శనీయులు అంటు మల్లు రవి కీర్తించారు

## నేరాల రేటు పెరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం

### మాజీ మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 29:** రాష్ట్రంలో మహిళలు, మైనర్ బాలికలపై అగత్యాలు పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ప్రభుత్వ వైఫల్యానికి ఇదే నిదర్శనమని బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే తెలంగాణలో నేరాల రేటు 22.5 పెరిగిందని, అత్యాచార కేసులు 28.94 పెరిగాయని పేర్కొన్నారు. ఏడాదిలో మొత్తం 2,945 కేసులు నమోదయ్యాయని, సగటున రోజుకు 8 కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ఇందులో 82 మైనర్ బాలికల అపహరణలు, కిడ్నాప్ కేసులు నమోదవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. అంబర్‌పేటలో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ గంగారెడ్డి, ఆయన భార్య హత్య (నాలుగు నెలల క్రితం) కేసు ఇంకా పరిష్కారం కాలేదు. అలాగే, ఆరు నెలల క్రితం హత్యకు గురైన బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్ రెడ్డి కేసులో కూడా నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. తెలంగాణలో 163కి పైగా ప్రధాన కేసులు ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. రూ.10 కోట్ల విలువైన ఆర్థిక మోసాలకు సంబంధించి రికవరీ జరగలేదని, రాష్ట్రంలో నేరల గుర్తింపు రేటు 31 గా ఉందన్నారు. ఇది బీహార్‌లో లాంటి రాష్ట్రాలతో పోటీపడి పరిస్థితి ఏర్పడిందన్నారు. ఘటన జరిగిన మొదటి వారం గోల్డెన్ పీరియడ్‌గా భావించబడుతుందని, ఆ సమయాన్ని వృథా చేయడం వల్ల బాధితులు న్యాయం జరగడం లేదన్నారు. నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్న పరిస్థితి మరింత ఆందోళన కలిగిస్తోందన్నారు.

# జిఒ 317 బాధితులకు న్యాయం చేయాలి

### డిస్‌లొకేటెడ్ ఎంప్లాయిూస్ అండ్ టీచర్స్ జెఎసి నేతల డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), డిసెంబరు 29, ప్రభాతవార్త:** జిఒ 317 బాధితు లకు ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలుచేసి, న్యాయం చేయాలని జీవో 317 డిస్‌లొకేటెడ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పడకంటి అజయ్‌కుమార్, ఎలగొండ రత్నమాలలు డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో 317తో స్థానచలనం చెందిన ఉద్యోగ ఉపాధ్యాయుల సంఘం, తెలంగాణ ఆధ్వర్యంలో తమ న్యాయమైన డిమాడ్లు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి వారు మాట్లాడుతూ గత 2022 జనవరి 6వ తేదీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన జీవో 317తో 14వేల మంది ఉద్యో గులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతు న్నారని, 52మంది ఉపాధ్యాయులు ఆత్మ హత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాక ముందు రేవంత్‌రెడ్డి అధికారంలోకి వస్తే 317 బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా మాకు ఇచ్చిన హామీని అమలు చేయలేదని, ఉపాధ్యాయుల ఆత్మ హత్య లకు కూడా ప్రభుత్వం స్పందించకపోవటం విచారకరమని అన్నారు. జీవో 317కు సంబంధం లేని స్పౌజ్, మెడికల్, మ్యూచువల్ వారికి న్యాయం చేస్తామని ప్రకటించి ప్రస్తుతం వారిని పంపుతున్న నేపథ్యంలో 317 డిస్‌లొకేటెడ్ బాధితులైన మమ్మల్ని కూడా సొంత జిల్లాలకు పంపించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో నేతలు రాథోడ్ ప్రకాష్, జి.రాము, రాపోలు శేఖర్, డి.భగత్‌సింగ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న జిఒ 317తో స్థానచలనం చెందిన ఉద్యోగ ఉపాధ్యాయుల సంఘం నాయకులు

## ముగిసిన హైదరాబాద్ బుక్‌ఫెయిర్

**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 29, ప్రభాతవార్త:** గత పదిరోజులుగా ఎన్టీఆర్ స్టేడియంలో అంగరంగ వైభవంగా కొనసాగిన 37వ హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ముగిసింది. ఈనెల 19వ తేదీ ప్రారంభమయిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదగా ప్రారంభమయిన బుక్‌ఫెయిర్ పది రోజుల పాటు లక్షలాది మంది పుస్తక ప్రియులను విశేషంగా ఆకర్షించిన బుక్‌ఫెయిర్ ఆదివారంతో ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు గౌరవ అతిధిగా జస్టిస్ రాధారాణి, ముఖ్య అతిధులుగా ప్రొఫెసర్ కోదండరాం, రామచంద్రమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా బుక్‌ఫెయిర్‌ను


ఆదివారం బుక్‌ఫెయిర్ ముగింపు వేడుకల్లో నిర్వాహకులకు సన్మానం చేసిన దృశ్యం

సందర్శించి, తమకు అండగా నిలిచిన ప్రభుత్వానికి, సందర్శకులకు బుక్‌ఫెయిర్ అధ్యక్ష కార్యదర్శులు కవి యాకుబ్, ఆర్.వాసు, ఉపాధ్యక్షులు బాల్‌రెడ్డిలు ధన్యవాదములు తెలియచేశారు.

**పుస్తకావిష్కరణలు..**

బుక్‌ఫెయిర్‌లోని సాదిక్ వేదికపై మూడు పుస్తకాలు ఆవిష్కరించారు. మంగారి రాజేందర్ జింబో కోర్టు తీర్పుల్లో సాహిత్య మెరుపులు, ఈమని శివనాగిరెడ్డి స్థపతి తెలంగాణా శిధిలాలు, వ్యధాభారిత కథనాలు, శ్రీరామోజు హరగోపాల్ తెలంగాణ చరిత్ర తొవ్వలో2 పుస్తకాలను బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, ప్రముఖ సంపాదకులు కే.రామచంద్రమూర్తి, మాజీ న్యాయమూర్తి, ప్రముఖ రచయిత డాక్టర్ మంగారి రాజేందర్‌లు ముఖ్య అతిధిలుగా హాజరై ఆవిష్కరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రఘు అధ్యక్షత వహించగా చరిత్ర పరిశోధకులు బి.వి.భద్రగిరీష్, డాక్టర్ డి.ఆర్.శ్యాంసుందర్‌రావు, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ఛైర్మన్ వేదకుమార్‌లు హాజరయ్యారు.

## పోలీసులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదా?: హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 29:** రాష్ట్రంలో వరుసగా పోలీసు కానిస్టేబుళ్ల ఆత్మహత్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు స్పందించారు. ములుగు జిల్లాలో ఎస్సై, సిద్దిపేటలో కానిస్టేబుల్ కుటుంబం, కామారెడ్డిలో ఎస్సై, కానిస్టేబుల్.. ఆదివారం కానిస్టేబుల్ కుటుంబం, మెదక్ కుల్చారంలో హెడ్ కానిస్టేబుల్ స్వల్ప కాల వ్యవధిలోనే ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన పోలీసులే వరుసగా ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. వరుసగా పోలీసులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదా అని ప్రశ్నించారు. శాంతి భద్రతలు పరిరక్షించాల్సిన రక్షకుల జీవితాలకే రక్షణ కరవైందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. పని ఒత్తిళ్లు, పెండింగ్ హామీలను తీర్చడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పోలీసులపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నదని తెలిపారు. ఈ ఆత్మహత్యలపై నిజానిజాలు వెలుగులోకి రావడానికి శాఖాపరమైన దర్యాప్తు చేయాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీని విజ్ఞప్తి చేశారు.

పోలీసుల్లో ఆత్మహత్యల ఆలోచనలు రాకుండా సైకాలజిస్టులతో కౌన్సెలింగ్ నిర్వహించాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పోలీసు మిత్రులారా.. సమస్యలు ఏమైనప్పటికీ ఆత్మహత్యలు పరిష్కారం కాదని హరీశ్‌రావు సూచించారు. ఎంతో కష్టపడి పోలీసు ఉద్యోగాలు సాధించారని.. మీ కుటుంబసభ్యులు, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకండి అని హితవు పలికారు. విలువైన జీవితాలను కోల్పోవద్దని సలహానిచ్చారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన పోలీసులు ఆత్మస్థైర్యంతో విధులు నిర్వహిస్తేనే సమాజానికి భద్రత ఉంటుందన్నారు.

# తలసరి ఖర్చులో తెలంగాణ టాప్

### పట్టణ, గ్రామీణం మధ్య వ్యయాల్లో వ్యత్యాసం

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త :** పట్టణ ప్రాంతాల్లో తలసరి ఖర్చులో తెలంగాణ రాష్ట్రం టాప్‌లో నిలిచింది. గ్రామీణ ప్రాంతానికి వస్తే 4వ స్థానంలో ఉంది. గణాంక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన సర్వే నివేదికలో ఈ విషయం వెల్లడైంది. పట్టణ ప్రాంతాల్లో పర్ క్యాపిటా జాతీయ సగటు ఖర్చు రూ.6,996 ఉండగా, తెలంగాణ వ్యయం ఏకంగా రూ.8,978గా ఉన్నది. అంటే దాదాపు రూ.2 వేలు ఎక్కువ. అదే గ్రామీణ ప్రాంతాల్లో పర్ క్యాపిటా జాతీయ సగటు వ్యయం రూ.4,122 ఉండగా, తెలంగాణ రూ.5,435గా ఉన్నది. పట్టణ ఖర్చులో తెలంగాణ టాప్ గా నిలవగా, గ్రామీణ ప్రాంతాల్లో కేరళ మొదటి స్థానంలో ఉంది.

ఇక దేశ వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పర్ క్యాపిటా వ్యయం ఏడాదికేడాది పెరుగుతూ వస్తున్నది. నెలవారి తలసరి వినియోగ వ్యయం 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో రూ.4,122, పట్టణ ప్రాంతాల్లో సగటున రూ.6,996 లు వెచ్చిస్తు న్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పరిగణలోకి తీసుకుంటే ఈ మొత్తం గ్రామీణ ప్రాంతాల్లో రూ.4,247, పట్టణ ప్రాంతాల్లో అయితే రూ.7,078 ఉన్నట్లుగా తేలింది. ప్రజలు పెడుతున్న సగటు ఖర్చు 2022-23తో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో 9 శాతం పెరగ్గా, పట్టణ ప్రాంతాల్లో 8 శాతం పెరిగినట్లుగా నివేదికలో స్పష్టమైంది.

అలాగే పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పెడుతున్న ఖర్చు వ్యత్యాసం 2011-12లో 84 శాతం ఉండగా, 2022-23 వచ్చే సరికి 71 శాతానికి తగ్గింది. 2023-24లో అది 70 శాతానికి తగ్గింది. 2023-24లో ఆహారేతర ఖర్చులు పట్టణ ప్రాంతాల్లో 60 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 53 శాతం ఉన్నట్లుగా తేలింది.

# మాఫీ రైతులకు త్వరగా రుణాలివ్వండి

### అపెక్స్ బ్యాంక్ అధికారులతో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


ఆదివారం అపెక్స్ బ్యాంక్ నూతన సంవత్సర కాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త :** తెలంగాణలో రుణ మాఫీ కింద లబ్ది పొందిన రైతులకు త్వరితగతిన తిరిగి కొత్తగా పంట రుణాలు ఇవ్వాలని వ్యవ సాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. హైదరా బాద్‌లోని రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ (టిఎస్‌సిఎబి)ను ఆదివారం ఆయన సందర్శించారు. అనంతరం అపెక్స్ బ్యాంక్ చైర్మన్ వ రా ే ం ్ఞ ని రవీందర్‌రావుతో కలసి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రైతుల పంటల రుణాలు మాఫీ జరిగిన తీరుతో పాటు, బ్యాంక్ పనితీరు, ఇతర ఆర్థిక అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో వివిధ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ల్లో కొంతమంది అధికారులు, మరియు పాలక వర్గాల నిర్లక్ష్యంతో పలు తప్పులు జరిగాయని వివరించారు. ఇప్పుడు మళ్లీ అటువంటి తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. 2025 సంవత్సరం సహకార సంఘాలకు ప్రత్యేకమైనదిగా అభివర్ణించారు. దాన్ని దృష్టిలో ఉంచుకుని అందుకు తగ్గట్టుగా అద్భుత పనితీరు చూపి రైతుల పురోగతి లో భాగస్వామ్యం కావాలి అని ఆకాంక్షించారు. అనంతరం, మంత్రి అపెక్స్ బ్యాంక్‌కు చెందిన నూతన సంవత్సర కాలెండర్స్, డైరీలను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో టిఎస్ ఎపెక్స్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ డా బి. గోపి, సహకార రిజిస్ట్రార్ పి. ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల్లో కూటమి సర్కార్ దూసుకెళ్తోంది

### హామీలు అమలు చేయకుండా కాలయాపన

### ఎపి మాజీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** అప్పులు చేయడంలో కూటమి సర్కార్ దూసుకెళ్తుందని ఏపీమాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఇప్పటి వరకు మొత్తం లక్షా 12వేల 750కోట్లు అప్పులు చేశారని ఇప్పుడు రాష్ట్రం ఏమవుతుందో చెప్పాలని ఈ అప్పులు ఎవరు కడతారని ప్రశ్నించారు. ఇదే సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూటమి నేతలు అమలు చేయడం లేదని తెలిపారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బుగ్గన మాట్లాడుతూ చంద్రబాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అని ప్రచారం చేశారని ఇంటింటికీ వెళ్లి నీకు 15వేలు, నీకు 18వేలు అంటూ లెక్కలేసి హామీలు ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయ్యింది. చంద్రబాబు మేనిఫెస్టో ఏమైందిదని ప్రశ్నించారు.



హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**అప్పుల్లో బాబుదే రికార్డు..**

2014-19 మధ్యలో కాపులకు ఐదేళ్లలో 5 వేల కోట్లు ఇస్తామని ఇవ్వలేదు. చేనేత రుణాలకు మాఫీ అన్నారు. ఏమీ చేయలేదు. పుట్టిన ప్రతీ బిడ్డకు మహాలక్ష్మీ ్మ పథకం కింద డబ్బులు ఇస్తామన్నాడు.. ఇచ్చాడా? అని ప్రశ్నిం చారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఇప్పుడు విజన్ డ్యాకుమెంట్ రిలీజ్ చేస్తున్నాడని ఎద్దేవ చేశారు. జూన్లో రూ.6వేల కోట్ల అప్పు. జూలైలో రూ.10వేల కోట్లు, ఆగస్టులో రూ.3వేల కోట్లు, సెప్టెంబర్, అక్టోబర్‌లలో రూ.6 వేల కోట్లు, నవంబర్లో రూ.4వేల కోట్లు, డిసెంబర్లో రూ.9వేల కోట్లు అప్పులు చేశారన్నారు.

30-12pg10exA.qxd:30-12pg10exA.qxd 01/01/01 7:37 AM Page 1



# వరల్డ్ ఛాంపియన్‌గా హంపి



### తెలుగు గ్రాండ్ మాస్టర్ అరుదైన ఘనత

## వెనుకబడిన హారిక, అర్జున్




**ఢిల్లీ:** తెలుగు గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి అద్భుతమైన ఘనత సాధించింది. ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ర్యాపిడ్ ఛాంపియన్‌గా కోనేరు హంపి నిలిచింది. టోర్నీలో 8.5 పాయింట్లతో అగ్రస్థానంలోకి దూసుకెళ్లి విజయం సాధించింది. 2019లోనూ హంపి ఛాంపియన్ అయింది. చైనా గ్రాండ్‌మాస్టర్ జు వెంజున్ తర్వాత ఒకటి కంటే ఎక్కువసార్లు విజేతగా నిలిచిన ప్లేయర్‌గా హంపి ఘనత సాధించింది. మరో తెలుగు గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక ఐదో స్థానంలో నిలిచింది. పురుషుల విభాగంలో తొమ్మిది రౌండ్లు ముగిసేసరికి అగ్రస్థానంలో ఉన్న భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఇరిగేశి చివర్లలో వెనుకబడిపోయాడు. పురుషుల ర్యాపిడ్ ఈవెంట్‌లో 18 ఏళ్ల వోలాదర్ ముర్జిన్ విజేతగా నిలిచాడు. రష్యాకు చెందిన ఈ యువ గ్రాండ్ మాస్టర్ 10 పాయిట్లు సాధించి ఛాంపియన్‌గా అవతరించాడు. అర్జున్ (9 పాయింట్లు) ఐదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. అంతకు ముందు తొమ్మిది రౌండ్లు ముగిసేసరికి రష్యా గ్రాండ్ మాస్టర్లు వొలొడర్ ముర్జిన్, అలెగ్జాండర్ గ్రిస్చుక్, జాన్ క్రిజ్‌స్టోఫ్ (పోలండ్)లతో కలిసి భారత ఆటగాడు ఏడు పాయింట్లతో ఉమ్మడిగా ఆధిక్యంలో వచ్చాడు. ఇక 13 రౌండ్ల ఈ ర్యాపిడ్ ఈవెంట్లో ఇంకా నాలుగు గేములు మిగిలు న్నాయి. డ్రస్ కోడ్ ఉల్లంఘనతో కార్ల్‌సన్‌పై చర్య దరిమిలా అతను టోర్నీ నుంచి తప్పుకోవడంతో అర్జున్ ఒక్కడే ఆధిక్యంలో నిలిచే అవకాశాలు కాస్త మెరుగయ్యాయి. న్యూయార్క్‌లో జరిగిన నాలుగు రౌండ్లలో (6, 7, 8, 9) రెండు విజయాలు, రెండు డ్రాలతో అర్జున్ సత్తా చాటుకున్నాడు. ఆరో రౌండ్‌లో అమెరికా ఆటగాడు రాబ్సన్ రేను కంగుతినిపించిన అర్జున్ మరుసటి గేమ్‌లో శాంట్ సర్గియాన్ (ఆర్మేనియా) పైగెలిచాడు. తర్వాత 8, 9వ రౌండ్లలో వరుసగా ముర్జిన్ (రష్యా), క్రిజ్‌స్టోఫ్ (పోలండ్)లతో గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. ఇక మహిళల విభాగంలో భారత గ్రాండ్ మాస్టర్ ద్రోణవల్లి హారికలు కూడా సంయుక్త ఆధిక్యంలోకి దూసుకొచ్చారు. హంపిఒక గేమ్‌లో ఓడి తర్వాత వరుసగా నాలుగు గేమ్‌ల్లో గెలిచింది. తద్వారా 9 రౌండ్లు ముగిసేసరికి సహచర క్రీడాకారిణి హారిక వెన్‌జున్ జు (చైనా)లతో కలిసి 6.5 పాయింట్లతో ఉమ్మడిగా ఆధిక్యంలో కొనసాగుతున్నారు. అయితే నేటి మ్యాచ్‌లో హంపి ఛాంపియన్‌గా నిలవగా, మిగలిన భారత్ మాస్టర్లు అర్జున్, హారిక వెనుకబడి 5వ స్థానికే పరిమితమయ్యారు.



# ఐపిఎల్‌లో ఫ్యాన్స్ కిక్

### మార్చి 14 నుండి ప్రారంభం

**ఢిల్లీ:** ఇండియన్ రిచ్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌గా పేరుగాంచిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజన్ 18కి కొన్ని నెలలు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ టోర్నీకి ముందు మహిళల ప్రీమియర్ లీగ్ జరగనుంది. ఈ టోర్నమెంట్ ఫిబ్రవరి 6 నుంచి ప్రారంభమవుతుంది. ఆ తర్వాత ఐపీఎల్ సీజన్18 కూడా మార్చి 14 నుంచి ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఫైనల్ మ్యాచ్ మే చివరి వారంలో జరిగే అవకాశం ఉంది. అంతకు ముందు ఐపీఎల్-2025లో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఫ్యాన్స్‌కు మరింత కిక్కిచ్చేలా మ్యాచ్‌ల సంఖ్య కూడా భారీగా పెరగనుంది. ఈ లెక్కన వచ్చే ఐపీఎల్ టోర్నీలో మొత్తం 84 మ్యాచ్‌లు జరగనున్నాయి. వాస్తవానికి ఇప్పటిదాకా ఐపీఎల్‌లో ప్లే ఆఫ్‌లతో కలిపి మొత్తం 74 మ్యాచ్‌లు జరుగుతున్నాయి. అయితే రానున్న సీజన్లలో అదనంగా మరో 10 మ్యాచ్‌లు నిర్వహించడంపై బీసీసీఐ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఐపీఎల్ 2025, 2026 సీజన్లలో మొత్తంగా 84 మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. అలాగే, ఐపీఎల్ 2027లో ఈ మ్యాచ్‌ల సంఖ్యను 94కి పెంచనున్నారు. దీంతో 2027లో లీగ్ ఫార్మాట్‌లో టోర్నీ జరగనుంది. ప్రస్తుతం ఐపీఎల్ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఐపీఎల్ 2021లో మొత్తం 60 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో 56 లీగ్ మ్యాచ్‌లు, 4 ప్లే ఆఫ్ మ్యాచ్‌లు జరిగాయి. ఈ సమయంలో, ప్రతి జట్టు ఇతర జట్లతో ఒకటి లేదా రెండు మ్యాచ్‌లు ఆడింది. దీని ద్వారా, లీగ్‌లోని అన్ని జట్లు ఒకదానితో ఒకటి 2 మ్యాచ్‌ల మాదిరిగా 14 మ్యాచ్‌లు ఆడాయి. కానీ ఐపీఎల్ 2022 నుంచి టోర్నమెంట్ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో నిర్వహించబడుతుంది. ఐపీఎల్ ఈ 2025, 2026లో కూడా ఇదే ఫార్మాట్ పద్ధతి కొనసాగనుంది. కానీ ఐపీఎల్ 2027 సీజన్‌ను లీగ్ ప్రాతిపదికన నిర్వహించేందుకు బీసీసీఐ ప్లాన్ చేసింది. అంటే అన్ని జట్లు ఒకదానితో ఒకటి రెండు మ్యాచ్‌లు ఆడతాయి. దీని ద్వారా లీగ్ దశలోనే 90 మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే రానున్న సీజన్లలో ప్లే ఆఫ్స్ విధానంలో ఎలాంటి మార్పు ఉండదు. ప్రస్తుతం తొలి క్వాలిఫయర్ మ్యాచ్, ఎలిమినేటర్ మ్యాచ్, రెండో క్వాలిఫయర్ మ్యాచ్, ఫైనల్ మ్యాచ్ నిర్వహించనున్నారు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టు ఫైనల్‌కు చేరితే ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ మే 25న జరగనుందని బీసీసీఐ వర్గాల సమాచారం. టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకోకపోతే, ఈ తేదీలో మార్పు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎందుకంటే, జూన్ 11 నుంచి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఐపీఎల్ టోర్నీని రెండు వారాల ముందుగానే పూర్తి చేయాలని నిర్వాహకులు నిర్ణయించారు. కానీ, భారత జట్టు ఫైనల్ చేరకపోతే మే నెలాఖరు వరకు ఐపీఎల్ టోర్నీ నిర్వహించే అవకాశం ఉంది. మార్చి 14న జరిగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు పోటీపడే అవకాశం ఉంది.



# రసవత్తరంగా బాక్సింగ్ డే టెస్టు

### 333 రన్స్ లీడ్‌లో ఆస్ట్రేలియా

### ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 369 పరుగులతో భారత్

**ఢిల్లీ:** భారత్, ఆస్ట్రేలియా మధ్య మెల్‌బోర్న్ జరుగుతున్న బాక్సిం డే టెస్టు రసవత్తంగా సాగుతోంది. నాలుగో రోజు ఆదివారం ఆట ముగిసేసరికి ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు నష్టానికి 228 పరుగుల స్కోర్‌తో ఉంది. క్రీజులో నాథన్ లియాన్ (41 పరుగులు), స్కాట్ బొలాండ్ (10 పరుగులు) తొలి ఇన్నింగ్స్ 105 పరుగుల ఆధిక్యం కలుపుకొని, ఆసీస్ ప్రస్తుతం 333 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. రెండో ఇన్నింగ్స్‌లో మార్నస్ లబుషేన్ (70 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించగా, ప్యాట్ కమిన్స్ (41 పరుగులు) ఆకట్టుకున్నాడు. టీమ్ ఇండియా బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 4 వికెట్లు, మహ్మద్ సిరాజ్ 3 వికెట్లు, రవీంద్ర జడేజా 1 వికెట్ దక్కించుకున్నారు. రెండో ఇన్నింగ్స్ ప్రారంభం నుంచే బుమ్రా రఫ్ఫాడించాడు. యంగ్ కుర్రాడు సామ్ కొన్‌స్టాస్ (8 పరుగులు)ను బుల్లెట్ లాంటి బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత సిరాజ్ టచ్‌లోకి వచ్చాడు. మరో ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా (21 పరుగులు)ను ఎల్‌బీడబ్ల్యూగా, స్టీవ్ స్మిత్ (13 పరుగులు)ను పెవిలియన్ చేర్చాడు. ఇక ఇన్నింగ్స్ సాఫీగా సాగుతున్న సమయంలో బుమ్రా మరోసారి భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. ఒకే ఓవర్‌లో స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ (1 పరుగు), మిచెల్ మార్ష్ (0)ను నాలుగు బంతుల వ్యవధిలో ఔట్ చేసి ఆసీస్‌ను దెబ్బ కొట్టాడు. దీంతో 91 పరుగులకే ఆసీస్ కీలక 6 వికెట్లు కోల్పోయింది. అయితే లబుషేన్-కమిన్స్ పోరాటంతో ఆసీస్ స్కోర్ బోర్డు ముందుకు కదిలింది. లబుషేన్‌ను సిరాజ్ ఔట్ చేసి 57 పరుగుల భాగస్వామ్యాని విడగొట్టాడు. ఆ తర్వాత మిచెస్ స్టార్క్ (5 పరుగులు) రనౌట్ అవ్వగా, కమిన్స్‌ను (41 పరుగులు) జడేజా వెనక్కి పంపాడు. చివర్లో టెయిలెండర్లు నాథన్ లియాన్ (41), స్కాట్ బొలాండ్ (10) భారత్‌కు అనూహ్య షాకిచ్చారు. భారత బౌలర్లను ఎదురొడ్డి అద్భుతంగా పోరాడుతున్నారు. వీరిద్దరూ 110 బంతులు ఎదుర్కొని 55 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి ఆసీస్‌కు కీలకమైన లీడ్ ఇస్తున్నారు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 369 పరుగులకు ఆలౌటైంది.





# చేజేతులా శ్రీలంక ఓటమి

### తొలి టి20లో న్యూజిలాండ్ ఉత్కంఠ విజయం



**ఢిల్లీ:** తొలి టీ20లో గెలావాల్సిన మ్యాచ్‌లో శ్రీలంక జట్టు చేజేతులా ఓటమి పాలయ్యారు. మౌంట్ మొంగనుయ్‌లో శ్రీలంకతో ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ తొలి టీ20లో 9 పరుగుల ఆధిక్యంతో న్యూజిలాండ్ గెలుపొందింది. 173 పరుగుల ఛేదనలో భాగంగా ఒక దశలో 13 ఓవర్లకు ఒక్క వికెట్ కూడా నష్టపోకుండా 120 పరుగుల స్కోరుతో ఉన్న శ్రీలంక, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు పేలవ ప్రదర్శన చేశారు. శ్రీలంక బ్యాటర్లు ఒక్కక్కరూ అలా వచ్చి ఇలా వెళ్లడంతో 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 164 పరుగుల తేడాతో ఘోర పరాజయం చెందింది. ఫలితంగా పథుమ్ నిస్సంక 60 బంతుల్లో 90 పరుగులు, 7 ఫోర్లు, 3 సిక్సర్లు, కుశాల్ మెండీస్ 36 బంతుల్లో 46 పరుగులు, 6 ఫోర్లు, 1 సిక్స్‌తో చేసిన పోరాటం వృధా అయింది. న్యూజిలాండ్ పేసర్ జేకబ్ డఫ్ఫీ 3/12, మ్యాట్ హెన్రీ 2/28 చేసి లంక బ్యాటర్లను కట్టడి చేశారు. అంతకు ముందుకు డారిల్ మిచెల్ 62 పరుగులు, మైఖేల్ బ్రాస్‌వెల్ 59 పరుగులతో మెరవడంతో న్యూజిలాండ్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 172 పరుగుల స్కోరు సాధించింది.




### ఐసిసి టి20లో.. ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌కు


# నలుగురు నామినేట్

### అర్ష్‌దీప్, సికిందర్, బాబర్, ట్రావిస్ హెడ్

**ఢిల్లీ:** ఐసీసీ టీ20కి సంబంధించి ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డులకు నామినేట్ అయిన వారి పేర్లను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రకటించింది. ఈ ఏడాది అంటే 2024 సంవత్సరంలో జరిగిని టీ20 మ్యాచ్‌ల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన ఆటగాళ్లకు ఈ అవార్డును ఇస్తారు. ఈ క్రమంలోనే ఐసీసీ వివిధ జట్ల నుండి మంచి ప్రతిభ కనపరచిన నలుగురు ప్లేయర్లను ఎంపిక చేసింది. వీరిలో టీమిండియా నుండి అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం దక్కింది. అలాగే జింబాబ్వేకు చెందిన సికిందర్ రాజా, పాకిస్థాన్‌కు చెందిన బాబర్ అజామ్, ఆస్ట్రేలియాకు చెందిన ట్రావిస్ హెడ్ నామినేట్ అయ్యారు. అయితే ఈ ఏడాది టీ20ల్లో అద్భుతమైన ప్రదర్శన చేసిన ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య, స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాలలో ఒక్కరు కూడా నామినేట్‌లో పరిగణనలోకి తీసుకోకపోవడం చర్చనీయాంశమైంది. ఈ ఏడాది హార్ధిక్ అంతర్జాతీయ టీ20ల్లో 44 సగటు, 152 స్ట్రైక్ రేట్‌తో 352 పరుగులు చేశాడు. 8.23 ఎకానమీతో 16 వికెట్లు పడగొట్టాడు. ఇక బుమ్రా టీ20 ప్రపంచ కప్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డును కూడా అందుకున్నాడు. ఆ టోర్నీలో బుమ్రా 8 మ్యాచ్‌లోలన 4.17 ఎకానమీతో 15 వికెట్లు పడగొట్టాడు. ఇక అర్ష్‌దీప్ విషయానికి వస్తే ఈ ఏడాది టెస్టులు ఆడే దేశాల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా నిలిచాడు. 18 మ్యాచ్‌ల్లో 36 వికెట్లు పడగొట్టాడు. అలాగే బాబర్ అజామ్ 23 ఇన్నింగ్స్‌లో 33.54 సగటుతో 738 పరుగులు చేశాడు. టెస్టులు ఆడే దేశాల్లో ఎక్కువ రన్స్ చేసింది అతడే. ఇక ఈ ఏడాది ఆస్ట్రేలియా తరపున ఎక్కువ పరుగులు చేసిన ఆటగాడిగా ట్రావిస్ హెడ్ నిలిచాడు. హెడ్ 15 ఇన్నింగ్స్‌ల్లో 38.50 సగటుతో 539 పరుగులు సాధించాడు. జింబాబ్వే ఆల్ రౌండర్ సికిందర్ రజా 23 ఇన్నింగ్స్‌ల్లో 573 పరుగులు చేశాడు. 23 వికెట్లు దక్కించుకున్నాడు.

# స్టాక్ మార్కెట్లను కుదిపేసిన విషయాలివే!

**ముంబై, డిసెంబరు 29:** భారతీయ స్టాక్ మార్కెట్లు వాస్తవానికి 2024లో భారీగా ప్రగతిని సాధించాయి. ఈ క్రమంలో బుల్స్ జోరు నిరంతరాయంగా కొన సాగటంతో పాటు ఐపీవోల కోలాహలం, మ్యూచువల్ ఫండ్స్ నిధులను మార్కెట్లలోకి తీసుకురావటం వంటివి జోరుకు ఊతం ఇచ్చాయి. ఈ క్రమంలో ప్రధానంగా గుర్తించదగినది రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టి మార్కెట్ల స్థిరత్వానికి అండగా నిలవటమే. అందుకే ఈ యేడాది దేశీయ స్టాక్ మార్కెట్లు ఉత్తమ పనితీరుతో రాబడులను అందించగలిగాయి. ఈ ఏడాది బెంచ్ మార్క్ సూచీలు తమ ర్యాలీతో గోల్డ్‌తో పోటీగా రాబడులను అందించ




టం గమనార్హం. అయితే మార్కెట్లు పతాన్ని ప్రేరేపించిన అనేక కీకల పరిణామాలు 2024లో భారతీయ స్టాక్‌మార్కెట్లను కుదిపేశాయి. ముందుగా ఈ యేడాది దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రభావం ఈక్విటీ మార్కెట్లపై భారీగా కనిపించింది. కొత్తగా ఏర్పడే ప్రభుత్వంపై ఇన్వెస్టర్లు భారీగా బెట్టింగ్ వేశారు. అయితే చివరికి బీజేపీ కేంద్రంలో తిరిగి అధికారాన్ని చేజిక్కించుకోవటంతో మార్కెట్లు స్థిమిత పడ్డాయి. దీని తర్వాత మార్కెట్లను ఈ యేడాది ఎక్కువగా ప్రభావితం చేసిన అంశాల్లో రెండవది మాంద్యం భయాలు. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మందగమనం, అస్థిరతలతో చాలా దేశాలు మాంద్యం భయాన్ని చూశాయి. ఈ క్రమంలో అమెరికాలోని అనేక బ్యాంకులు వరుసగా దివాలా కూడా తీయటంతో ప్రపంచ దేశాలు వణికిపోయాయి. ప్రధానంగా అదుపులోకి రాని ద్రవ్యోల్బణం సెంట్రల్ బ్యాంకులకు ముచ్చెమటలు పట్టించింది. ఇక ఎప్పటి మాదిరిగానే కొత్తగా ఏర్పడిన ప్రభుత్వ వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టడం కూడా మార్కెట్లను కొంత ప్రభావితం చేసింది. ప్రభుత్వం కీలకంగా భావించి డబ్బు వెచ్చించిన రంగాల్లోని కంపెనీల షేర్లు దీంతో ప్రభావితం అయ్యాయి. అలాగే ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల మధ్య మెదలైన యుద్ధం మార్కెట్లలో తీవ్ర ఒడిదొడుకులను కలిగించింది. ఈ యుద్ధం క్రూడ్ ఆయిల్ ధరలను సైతం భారీగా ప్రభావితం చేసింది. ఇరాన్‌పై యుద్ధం చమురు ధరల పెరుగుదలకు దారితీయటంతో పాటు ప్రపంచ మార్కెట్లపై కూడా ప్రభావాన్ని చూపించిందని నిపుణులు చెబుతున్నారు. భౌగోళిక రాజకీయ అస్థిరతలు మార్కెట్ల స్థిరత్వానికి ఎల్లప్పుడూ విఘాతంగానే నిలుస్తాయి. ఇక మార్కెట్లలో పెద్ద సంచలనంగా నిలిచిన మరొక అంశం అదానీపై అమెరికా కోర్టులోజరుగుతున్న దర్యాప్తు. సోలార్ విద్యుత్ విక్రయాల కోసం చేసుకున్న ఒప్పందాల్లో ప్రభుత్వంలోని కీలక వ్యక్తులను ప్రభావితం చేసేందుకు, తనకు అనుకూలంగా డీల్స్ కుదుర్చుకునేం దుకు అదానీ లంచం ఎరచూపినట్లు ప్రాథమికంగా వెల్లడికావటంతో ఇది మార్కెట్లతో పాటుగా అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కుదిపేసింది. ముఖ్యంగా ఏపీ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాలకు వేలకోట్లు లంచాలు చేతులు మారినట్లు ఆరోపణలు గుప్పుమన టంతో గత ప్రభుత్వ హయాంలో కుదుర్చుకున్న డీల్ రద్దు చేసుకోవాలా లేక మార్పులతో కొనసాగించాలా అనే డైలమాలో చంద్రబాబు సర్కార్ ఏపీలో ఉంది. ఇదే క్రమంలో అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ విక్టరీ కూడా భారతీయ స్టాక్ మార్కెట్లలో కొంత ర్యాలీకి దోహద పడింది. కానీ ట్రంప్ అగ్రసివ్ నిర్ణయాలు చేటు చేస్తాయనే భయాలు కూడా మార్కెట్లను వెంటాడుతున్నాయి.

# ఈ వారమూ ఐపిఒల వెల్లువ..

**ముంబై, డిసెంబరు 29:** ఈ యేడాది దేశీయ మార్కెట్లో ఐపీఓల హవా కొనసాగుతోంది. 2024లో ఇప్పటివరకు మెయిన్ బోర్డ్ నుంచి 91 కంపెనీలు ఐపీఓకు వచ్చాయి. పబ్లిక్ఇష్యూ ద్వారా రూ.1.59 లక్షలకోట్ల నిధులను సమీకరించాయి. దలాల్ స్ట్రీట్‌లో వచ్చే వారం కూడా ఐపీఓల సందడి కొనసాగనుంది. మెయిన్ బోర్డ్ నుంచి ఇండో ఫార్మ్ ఎక్విప్మెంట్ కంపెనీ ఐపీఓకు రానుంది. ఎస్ఎంఈ కేటగిరీ నుంచి రెండు కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు రానున్నాయి. వీటితో పాటు ఆరు కంపెనీల జాబితా కానున్నాయి. మెయిన్ బోర్డ్ సెగ్మెంట్ నుంచి ఇండో ఫార్మ్ ఎక్విప్మెంట్ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ డిసెంబర్ 31న ప్రారంభం. ట్రాక్టర్లు, క్రేన్లు తయారుచేసే ఈసంస్థ ఐపీఓ ద్వారారూ.260.15 కోట్లు సమీకరించాలని కంపెనీని లక్ష్యంగా చేసుకుంది. ఇష్యూలో భాగంగా 1,21,00,000 షేర్లను పబ్లిక్ జారీ చేయనున్నారు. ధరల శ్రేణి రూ.204 రూ.215గా కంపెనీ నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ జనవరి 2తో ముగియనుంది. షేర్ల అలాట్మెంట్, జాబితా తేదీలను కంపెనీ ఇంకా వెల్లడించలేదు. ఎస్ఎంఈ విభాగం నుంచి లియో డ్రై ఫ్రూట్స్ అండ్ స్పైసెస్ (లియో డ్రై ఫ్రూట్స్ అండ్ స్పైసెస్) ఐపీఓకు రానుంది. డ్రైట్స్, ఇతర మసాలా సంస్థ పబ్లిక్ని తయారుచేసే ఈ ఇష్యూ జనవరి 1న ప్రారంభమై 3న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.5152గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ ద్వారా రూ.25.12 కోట్లు సమీకరించనుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 48.3 లక్షల షేర్లను జారీ చేసింది. ప్రారంభమై 3న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.5152గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ ద్వారా రూ.25.12 కోట్లు సమీకరించనుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 48.3 లక్షల షేర్లను జారీ చేయనుంది. మార్కెట్లో జాబితా తేదీని కంపెనీ ఇంకా వెల్లడించలేదు. రసాయనాలను ఉత్పత్తి చేసే టెక్నికెమ్ ఆర్గానిక్స్ (టెక్నికెమ్ ఆర్గానిక్స్) పబ్లిక్ ఇష్యూకురానుంది.




ఎస్ఎంఈ విభాగం నుంచి వస్తోన్న మరో సంస్థ ఐపీఓ ద్వారా రూ.25.25 కోట్లు సమీకరించేందుకు సిద్ధమవుతోంది. డిసెంబర్ 31 నుంచి బిడ్లు దాఖలు చేయొచ్చు. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 45.9 లక్షల షేర్లను జారీ చేయనుంది. ధరల శ్రేణి రూ.52 55గా కంపెనీ నిర్ణయించింది. జనవరి 2న సబ్‌స్క్రిప్షన్ ముగియనుంది. మెయిన్ బోర్డ్ నుంచి కారారో ఇండియా, సెనోర్స్ ఫార్మాస్యూటికల్స్, వెంటివ్ హాస్పిటల్స్ డిసెంబర్ 30న మార్కెట్లో జాబితా కానున్నాయి. యూనిమెక్ ఏరోస్పేస్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ షేర్లు డిసెంబర్ 31న దలాల్ స్ట్రీట్‌లో అరంగేట్రం చేయనున్నాయి.

## వాణిజ్యం

# జనవరి 1 నుంచి కీలక మార్పులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** 2024 సంవత్సరం ముగియబోతోంది. ఇప్పుడు కొత్త సంవత్సరంలో కొత్త కోరికలు, కొత్తఖర్చులు ఉంటాయి. అందువల్ల జనవరి 1, 2025 నుండి ఏయే ముఖ్యమైన విషయాలు మారబోతున్నాయో తెలుసు కోవడం మీకు చాలా ముఖ్యం. ఇది నేరుగా మీ జేబుపై ప్రభావం చూపుతుంది. పలు కార్ల కంపెనీలు తమ ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి. ఇది కాకుండా, జీఎస్టీ పోర్టల్‌లో మూడు ముఖ్యమైన మార్పులు ఉంటాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఫిక్స్‌డ్ డిపాజిట్లకు (ఎఫ్‌డి) సంబంధించిన పాలసీ లలో కూడా మార్పులు చేసిం ది. టెలికాం కంపెనీల కొత్త నిబంధనలు జనవరి 1, 2025 నుండి టెలికాం కంపెనీలకు కొన్ని కొత్త నిబంధనలు వర్తిస్తాయి. ఈ రంగంలోని కంపెనీలు ఆప్టికల్ ఫైబర్, కొత్త మొబైల్ టవర్లను ఇన్‌స్టాల్ చేయడంపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. దీంతో యూజర్ల అనుభవంతో పాటు సేవలను మెరుగుపరచటానికి సహాయ పడతాయి. టవర్‌ను ఇన్‌స్టాల్ చేసే ప్రక్రియలో తక్కువ అవాం తరం ఉంటుంది. అమెజాన్ ఇండియా తన ప్రైమ్ మెంబర్‌షిప్ నియమాలను జనవరి 1, 2025 నుండి మార్చింది. ఇప్పుడు ప్రైమ్ వీడియోను ఒక ఖాతా నుండి రెండు టీవీలలో మాత్రమే ప్రసా రం చేయవచ్చు. దీని కంటే ఎక్కువ టీవీలో ప్రసారం చేయడానికి, అదనపు సబ్‌స్క్రిప్షన్ తీసుకోవలసి ఉంటుంది. మొదటి ఐదు డివైజ్‌ల వరకు ఎటువంటి పరిమితిలేదు. జీఎస్‌టి జనవరి 1, 2025 నుండిజీఎస్‌టి పోర్టల్‌లో మూడు ముఖ్యమైన మార్పులను ప్రకటిం చింది. వీటిలో రెండు మార్పులు ఇవే బిల్లు కాల పరిమితి, చెల్లుబాటుకు సంబంధించినవి. ఒక మార్పు జీఎస్టీ పోర్టల్‌కి సురక్షి త యాక్సెస్‌కి సంబంధించినది. ఈ నిబంధనలను సరిగ్గా అమలు చేయకపోతే కొను గోలుదారు,




విక్రేత, రవాణాదారు నష్టపోవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిక్స్‌డ్ డిపాజిట్లకు సంబంధిం చిన విధానాలను మార్చింది. వీటిలో ప్రజల నుండి డిపాజిట్లు తీసుకునే నియమాలకు సంబంధించిన మార్పులు, లిక్విడ్ ఆస్తులను ఉంచే శాతం, డిపాజిట్ల ను బీమా చేయడం వంటివి ఉన్నాయి. కొత్త సంవత్స రం రాగానే కార్ల ధరలు పెరగనున్నాయి. పలు ప్రధాన కార్ల కంపెనీలు ధరలను పెంచుతున్నట్లు ప్రకటించా యి. మారుతీ సుజుకి, హ్యుందాయ్, మహీంద్రా, మెర్సిడెస్ బెంజ్, బిఎమ్‌డబ్ల్యూ, ఆడి ఇందులో ఉన్నాయి. ఈ కంపెనీలు ధరను సుమారు 3 పెంచ నున్నాయి. చమురు కంపెనీలు ప్రతి నెలా మొదటి తేదీన ఎల్‌పిజిధరలను సమీక్షి స్తాయి. గత ఐదునెలల్లో 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర పెరిగింది.

# ఈ యేడాది స్మాల్ స్టాక్స్‌దే హవా..

**ముంబై, డిసెంబరు 29:** దలాల్ స్ట్రీట్ స్మాల్ స్టాక్స్ ఈ యేడాది మెరుగ్గా రాణించాయి. స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టిన మదుపర్లకు అద్భుతమైన రాబడులను అందించారు. ముఖ్యంగా స్టాక్ మార్కెట్ పట్ల ఆశావహ దృక్పథం, రిటైల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యం పెరగడం దీనికి కారణాలుగా నిలిచాయి. దేశీయంగా వినియోగం పెరగడం, మౌలిక వసతులకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుండడం వంటి కారణాలతో వచ్చే యేడాది కూడా ఇవి రాణిస్తాయని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. డిసెంబర్ 23 వరకు డేటాను పరిశీలిస్తే, ఈ యేడాది బీఎస్ఈ సెన్సెక్స్ 8.72 శాతం వృద్ధితో 6299.91 పాయింట్ల మేర లాభపడింది. మరో బెంచ్‌మార్క్ ఇండెక్స్ నిఫ్టీ సైతం 9శాతం మేర ప్రతిఫలాన్ని అందించింది. అదే సమయంలో బీఎస్ఈ స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఏకంగా 28.45శాతం వృద్ధి చెంది 12,144.15పాయింట్లు లాభపడగా, మిడిక్యాప్ సూచి 25.61శాతం లాభంతో 9,435.09 పాయింట్లు పెరిగాయి. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు ఉన్నా.. స్మాల్, మిడ్‌స్మాప్ షేర్లు రాణించాయని మాస్టర్ కేపిటల్ సర్వీసెస్ లిమిటెడ్ పాల్కా అరోరా చోప్రా పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేయడం, దేశీయ వినియోగం, ప్రభుత్వ ఆర్థిక సంస్కరణలు కారణమని చెప్పారు. విదేశీ ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణకు దిగగా, దేశీయ సంస్థాగత మదుపర్లు మార్కెట్‌కు నిలిచారని పేర్కొన్నారు.




# బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ రాబడి కంటే ఫండ్స్ రాబడే ఎక్కువ!

**ముంబై, డిసెంబరు 29:** బ్యాంకుల్లోని ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలను నుంచి వచ్చే వడ్డీతో పోల్చితే మ్యూచువల్ ఫండ్స్ నుంచి వచ్చే రాబడి అధికంగా ఉంటుంది. అలాగే వీటిలో పెట్టుబడులు పెట్టడం కూడా చాలా సులభమే. ఈ నేపథ్యంలో 2024లో వీటిలో పెరిగిన పెట్టుబడులు, ఇన్వెస్టర్లకు వచ్చినరాబడి వివరాలు ఇలా ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్స్‌ను వాడుక భాషలో ఎంఎఫ్‌లు అని పిలుస్తారు. ఇవి 2024లో ఇన్వెస్టర్లకు 35శాతం కంటే ఎక్కువ రాబడిని అందజేశాయి. ఈపరిశ్రమ ఈయేడాది బలమైన ప్రగతి సాధించింది. వీటిలో పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి. దానికి అనుగుణంగానే పెట్టుబడిదారులకు రాబడి బాగా వచ్చింది. మున్ముందు ఇవి మరింత పెరిగే అవకాశం ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. ఎంఎఫ్ పరిశ్రమ నిర్వహణలో ఆస్తులు (ఏయూఎం) ఈ ఏడాది బాగా పెరిగాయి. నవంబర్ నాటికి 68.08 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇవి 2023లో రూ.50.24 లక్షల కోట్లు మాత్రమే ఉండేవని లెక్కలు చెబుతున్నాయి. దీని ప్రకారం ఏడాదిలో దాదాపు 35.50 శాతం పెరుగుదలను నమోదైంది. వివిధ ఫండ్స్‌లో పెరి గిన పెట్టుబడులు ఈ కింద విధంగా ఉన్నాయి. ఓపెన్ ఎండ్ మ్యూచు వల్ ఫండ్స్ ఓపెన్ ఎండ్ ఎంఎఫ్ స్కీమ్‌లో ఏ సమయంలోనైనా కొనుగోలు, అమ్మకాలు జరుగుతాయి. వీటికి మెచ్యూరిటీ పిరియడ్ లేదు. వీలున్నంత కాలం పెట్టుబడి పెట్టవచ్చు. ఈ ఏడాది వీటిలో సుమారు 5.13 కోట్ల ఫోలియోలు వచ్చాయి. మొత్తం 22.02 కోట్లకు చేరుకున్నాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఏఎంఎఫ్ఐ) డేటా ప్రకారం 2024లో దీనిలో 174 ఓపెన్ ఎండ్ స్కీమ్‌లు చేరాయి. నవంబర్ నాటికి మొత్తం పథకాల సంఖ్య 1,552కి పెరిగింది. ఈక్విటీ ఫండ్స్ గణనీయమైన ప్రగతి సాధించాయి. మిడ్, స్మాల్ క్యాప్ లతో పాటు థిమాటిక్ ఫండ్‌లలో పెట్టుబడులు బాగున్నాయి. ఆయా రంగాలలో ప్రగతితో పాటు రిటైల్ ఇన్వెస్టర్ల ఆసక్తితోనే ఈ విజయం సాధ్యమైంది. ఈ ఏడాది జనవరిలో 11.64 కోట్లు ఉన్న పెట్టుబడులు నవంబర్‌కు రూ.15.41 కోట్లకు పెరిగాయి. ఏడాదిలో 54 కొత్త పథకాలు వచ్చి చేరాయి. దీంతో మొత్తం ఈక్విటీ పథకాల సంఖ్య 481కి చేరింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps